ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 332, పేజీలు : 10+4 వెల : 8.00



రాష్ట్ర సర్వీసు అధికారులకు ఐఎఎస్ హోదా 2లో


మాజీ పోప్ బెనెడిక్ట్ కన్నుమూత 5లో




## శుభాకాంక్షలు

2023 కొత్త సంవత్సరం సందర్భంగా మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్



### గమనిక

**నేటి సంచికతో ఆదివారం అనుబంధం బదులుగా 'వార్త' 2023 క్యాలెండర్ అందుకోండి.**

-సర్క్యులేషన్ మేనేజర్

### ఎన్నికల వాతావరణం మధ్య

# కొత్త వత్సరంలోకి..

## 2022లో ఆశ,నిరాశల మధ్య గమనం

## కొత్త ఆశలతో ప్రజలు ముున్ముందుకు..



సిడ్నీలో 31 అర్ధరాత్రి కొత్త సంవత్సర సంబరాల దృశ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్31:** 2023 సంవత్సరానికి స్వాగతం. సుస్వాగతం. ఈ కొత్త ఏడాది రాష్ట్ర ప్రజల్లో,నిరుద్యోగ యువతలో, రాజకీయ నేతల్లో మరింతగా భరోసా నిచ్చేదిగా మారుతుందని ఆశిద్దాం. ఎందుకంటే 2023 ఎన్నికల సంవత్సరం. రాజకీయ నేతలు బిజీగా ఉంటారు. కోటీ ఆశలను నమోదు చేసుకుంటారు. రాష్ట్రమంతటా ఎన్నికల వాతావరణం నెలకొని రాజకీయ మయం కాబోతోంది. కాగా, ఎప్పటిలానే 2022లో కూడా ఆశలు,నిరాశలు మిలితమై ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 2022 ఏడాది ఎన్నో కీలక పరిణామాలకు సాక్షిగా నిలిచింది. 2022 ఏడాది మొదట్లోనే కేంద్ర,రాష్ట్రం మధ్య వివిధ అంశాలపై మొదలైన పంచాయతీ చివరికి మరింత ముదిరింది. ఈ ఏడాది కేంద్ర,రాష్ట్రం మధ్య మరింత దూరాన్ని పెంచడమేగాక, రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ కేంద్రంలో ఉన్న బిజెపిపై యుద్ధాన్ని ప్రకటించి ఏకంగా భారత్ రాష్ట్ర సమితిగా పేరు మార్చుకుంది. జాతీయ స్థాయి రాజకీయాల్లోకి వెళ్లేందుకు అన్ని హంగులను సిద్ధం చేసుకుంది. ఇదే సమయంలో బిజెపి కూడా రాష్ట్రంలో సంపూర్ణంగా అడుగు పెట్టేందుకు అనేక సమావేశాలు నిర్వహిస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ ఈ ఏడాదిలో అనేక సార్లు రాష్ట్రాన్ని సందర్శించారు. మునుగోడు ఉప ఎన్నిక కారణంగా కమ్యూనిస్టులతో టిఆర్ఎస్ దోస్తీ చేసింది. బిజెపి వ్యతిరేకంగా రాష్ట్రంలోని వామపక్షాల భావం జాల ఉన్న వర్గాలన్నీ టిఆర్ఎస్ వైపు నిలవడం ప్రారంభించాయి. కానీ ఈ ఏడాది కాంగ్రెస్ ఏమాత్రం కలిసి రాలేదు. అన్ని ఉప ఎన్నికల్లో చతికిల పడిపోయింది. డిపాజిట్లకు కూడా నోచుకోవడం లేదు. వచ్చే 2023లో బిఆర్ఎస్ ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉంది. లేదా నిర్ధేశిత సమయానికి ఎన్నికలకు వెళ్లినా డిసెంబర్ 2023లో జరగాల్సి ఉంటుంది. మొత్తంగా 2023 సంవత్సరం ఎన్నికల ≫2



శనివారం ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్‌ను గౌరవపూర్వకంగా కలుసుకున్న కొత్త డిజిపి అంజనీ కుమార్

# ఇంఛార్జి డిజిపిగా అంజనీ కుమార్ బాధ్యతలు

## మహేందర్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు

**హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖకు నూతన బాస్ వచ్చారు. ఇప్పటి వరకు వున్న మహేందర్ రెడ్డి స్థానంలో కొత్త ఇంఛార్జి డిజిపిగా అంజనీకుమార్ శనివారం బాధ్యతలు చేబట్టారు. లక్‌డికాపూల్‌లోని డిజిపి కార్యాలయంలో మధ్యాహ్నం12.30 గంటలకు మహేందర్ రెడ్డి నుంచి అంజనీ కుమార్ పదవీ చేబట్టారు. వేద పండితుల మంత్రోఛ్చారణల మధ్య ≫2

# రైతు గోడు వినండి



## పత్తికి మద్దతు ధర ఇవ్వండి

### ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** పత్తికి మద్దతు ధర, రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు టిపిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాసారు. ఎండనక, వాననక, కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర దక్కకుండా దళారులు, చెప్పిందే రేటు అన్నట్లుగా పరిస్థితి తయారైందన్నారు. మద్దతు ధర అంటూ రైతులు రోడెక్కితే ప్రభుత్వ నుంచి కనీస స్పందన లేదన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల మద్య ఉన్న రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుంటే, రైతులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి అంటూ ప్రశ్నించారు. వానలు, చీడపీడల బెడదను తట్టుకుని పండించిన పత్తిని చూసి రైతన్న ఆనందం మార్కెట్లో ధర చూడడానే ఆవిరైపోయిందన్నారు. దళరుల రాజ్యాంలో గిట్టుబాటు ధర రాకపోవడంతో రోడెక్కి ఆందోళన చేయాల్సిన స్థితి దాపురించిందన్నారు. క్వింటాలుకు రూ.6-7 వేలు చెల్లింస్తుండటంతో రోడెక్కి ఆందోళనకు గురౌతున్నారన్నారు పెట్టిన పెట్టుబడిని పరిగణలోకి తీసుకుంటే కనీసం రూ.15వేలు రాకుంటే గిట్టుబాటు కానీ పరిస్థితి ఉందన్నారు. మరోవైపు రాష్ట్రంలో రైతులు సవాలక్ష సవాలక్ష సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. సరైన వ్యవసాయ విధానం లేకపోవడం, పంటల ప్రణాళిక లేకపోవడం, సరైన విత్తనాలు, పురుగు మందుల సరఫరా చేయలేకపోవడం, ప్రకృతి విపత్తుల సమయంలో భరోసా ఇవ్వలేకపోవడం, తెగుళ్లసోకి పంట నష్టం జరిగినప్పుడు పరిహారానికి భరోసా లేకపోవడం వంటి అనేక కారరణాలు వ్యవసాయాన్ని, రైతును సంక్షోభంలో పడేశారన్నారు. మీ విధానాల ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా సగటున రోజుకు ఇద్దరు అన్నదాతలు బలవన్మణానికి పాల్పడతున్నాయి. రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ నాలుగో స్థానంలో ఉందని జాతీయ క్రైం బ్యూరో లెక్కలు చెబుతున్నాయన్నారు ఈ నివేదిక ప్రకారం గత 2014 నుంచి 2021 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 6557 మంది రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారన్నారు. ఈ యేడాదిలో నవంబరు వరకు అంటే 11 నెలల్లో 512 మంది రైతులు ≫2

# కొలువులు పుష్కలం!

## మరో నాలుగు నోటిఫికేషన్లు విడుదల చేసిన టిఎస్‌పిఎస్‌సి

**లైబ్రేరియన్ పోస్టులు 71**
**రవాణా శాఖలో ఎంవిఐలు 113**
**మున్సిపల్ శాఖలో అకౌంటెంట్లు 78**
**కళాశాల విద్యలో లెక్చరర్లు 544**

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. మున్సిపల్ శాఖలో అకౌంటెంట్ ఉద్యోగాలకు.. ఇంటర్మీడియట్, సాంకేతిక విద్య శాఖలో లైబ్రేరియన్ల నియామకానికి.. అలాగే కళాశాల విద్యలో లెక్చరర్స్, లైబ్రేరియన్ల నియామకం, రవాణా శాఖలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) శనివారం మరో 4 నోటిఫికేషన్లను జారీ చేసింది. గురువారం 783 పోస్టులకు గ్రూప్-2 నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. శుక్రవారం 1365 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-3 నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

**ఇంటర్‌విద్య, సాంకేతిక విద్యలో..**

రాష్ట్రంలోని ఇంటర్ విద్య, సాంకేతిక విద్య శాఖలో 71 లైబ్రేరియన్ల నియామకాల కోసం టీఎస్‌పీఎస్సీ శనివారం నోటిఫికేషన్ నంబర్ 30-2022ను జారీ చేసింది. దరఖాస్తులను జనవరి 21 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఫిబ్రవరి 10 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు కమిషన్ ప్రకటనలో పేర్కొంది. వీరికి ప్రవేశ పరీక్షను మే లేదా జూన్ నెలలో నిర్వహించే అవకాశం ఉంటుందని కమిషన్ ప్రకటించింది. ఇంటర్ విద్యలో 40 లైబ్రేరియన్ పోస్టులను.. సాంకేతిక విద్యలో 31 లైబ్రేరియన్ పోస్టులను భర్తీ చేయనున్నారు.

**రవాణా శాఖలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ పోస్టులు**

రవాణా శాఖలో 113 అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ నంబర్ 31-2022ని జారీ చేసింది. దరఖాస్తులను జనవరి 12 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు కమిషన్ ప్రకటించింది. వీరికి రాత పరీక్షను ఏప్రిల్ 23న నిర్వహించనున్నట్లు కమిషన్ ప్రకటనలో స్పష్టం చేసింది. మొత్తం 113 అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ పోస్టుల్లో 54 మల్టీజోన్-1లో ఉండగా..59పోస్టులు మల్టీజోన్-2లో ఉన్నట్టుకమిషన్ ప్రకటించింది.

**మున్సిపల్ శాఖలో అకౌంటెంట్ ఆఫీసర్స్ నియామకానికి..**

మున్సిపల్ అడ్మినిస్ట్రేటీవ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలో 78 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ శనివారం నోటిఫికేషన్ నంబర్ 32-2022ను జారీ చేసింది. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో జనవరి 20 నుంచి ఫిబ్రవరి 11 వరకు స్వీకరించనున్నట్లు కమిషన్ ప్రకటనలో తెలిపింది. మున్సిపల్ శాఖలో అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అకౌంటెంట్స్ ఆఫీసర్, సీనియర్ అకౌంటెంట్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అకౌంట్స్ ఆఫీసర్- 01, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్-13, సీనియర్ అకౌంటెంట్-64 పోస్టులను భర్తీ చేయనున్నారు. అభ్యర్థులు జులై 1, 2022 నాటికి 18 నుంచి 44 సంవత్సరాల మధ్య వయస్సు వారు అర్హులుగా ప్రకటించింది.

**కళాశాల విద్యలో నియామకాలు..**

రాష్ట్రంలోని కళాశాల విద్యలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ (లెక్చరర్స్) ఫిజికల్ డైరక్టర్స్, లైబ్రేరియన్స్ నియామకాల కోసం టీఎస్‌పీఎస్సీ శనివారం నోటిఫికేషన్ నంబర్ 33-2022ను జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా కళాశాల విద్యలో వివిధ సబ్జెక్టుల్లో 491 అసిస్టెంట్ ప్రొఫెసర్స్(లెక్చరర్స్), 29 ఫిజికల్ డైరక్టర్స్, 24 లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసింది. అర్హులైన అభ్యర్థుల నుంచి జనవరి 31 నుంచి ఫిబ్రవరి 20 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు కమిషన్ ప్రకటించింది. సబ్జెక్టుల వారీగా ఇంగ్లీష్- 23, తెలుగు- 27, ఉర్దూ-2, సంస్కృతం- 5, స్టాటిస్టిక్స్- 23, మైక్రోబయాలజీ- 5, బయోటెక్నాలజీ- 9, అప్లయిడ్ న్యూట్రీ షన్- 5, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ - 311, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్- 39, కామర్స్- బిజినెస్ అనాలసిస్(స్పెషలైజేషన్)- 8, డైరీ సైన్సెస్- 8, క్రాప్ ప్రొడక్షన్- 4, డాటా సైన్సెస్- 12, ఫిషరీస్- 3, కామర్స్ ఫారెన్ ట్రేడ్(స్పెషలైజేషన్)-1, కామర్స్- టాక్సే షన్(స్పెషలైజేషన్)- 6, ఫిజికల్ డైరక్టర్స్- 29, లైబ్రేరియన్- 24.. మొత్తం 544 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ నంబర్ 33-2022ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసింది.



# గుజరాత్‌లో ఘోర ప్రమాదం

## 10 మంది దుర్మరణం

**గాంధీనగర్, డిసెంబరు 31:** గుజరాత్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురెదురుగా వస్తున్న కారు, బస్సు ఢీకొన్న ఘటనలో 10 మంది దుర్మరణం చెందారు. మరో 28 మంది గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నవ్‌సరి జిల్లాలో శనివారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. అంక్లేశ్వర్ ప్రాంతానికి చెందిన ఓ కుటుంబం వల్సాద్ నుంచి తమ సొంతూరుకి ఎస్‌యువిలో బయల్దేరింది. మార్గమధ్యంలో నవ్‌సరి జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా, ఎస్‌యువి డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో కారు డివైడర్‌ను దాటుకుని అవతలివైపు ఎదురుగా వస్తున్న లగ్జరీ బస్సును వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఎనిమిది మంది అక్కడికక్కడే మరణించారు. కారులో ఉన్న మరో వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా, చనిపోయాడు. ఈ ప్రమాదం చూసిన బస్సు డ్రైవర్‌కు గుండెపోటురావడంతో అతడుకూడా ఘటనాస్థలంలోనే ≫2

# ఆటోను ఢీకొన్న గ్రానైట్‌లారీ

## ఇద్దరుమృతి

### ఒకరిపరిస్థితి విషమం

**కొరివి డిసెంబరు31 ప్రభాతవార్త:** మహబూబాబాద్ నుండి మరిపెడవైపుగా వెళ్లుతున్న గ్రానైట్ లారీ కొరివైపుగా వస్తున్న ఆటోను సోమ్లాతండవద్ద గీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరిపిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ యంజియంకు మెరుగైన వైద్యం కోసం తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి ఇనుగుర్తి నుండి మహబూబాబాద్ మీదుగా మరిపెడవైపుగా శనివారం రాత్రి 8గంటల సమయంలో వెళ్లుతున్న గ్రానైట్‌లారీ చిన్న గూడూరుమండలం మంగోళిగూడెంకు చెందిన 8మంది అటోలో కురివైపుగా వస్తుండగా సోమ్లాతండవద్ద గ్రానైట్ లారీ అదుపుతప్పి అటోను ఢీకొట్టింది దీంతో లారీపై ఉన్న గ్రానైట్ బండలు ఒక్కసారీగా జారీ అటోపై పడటంతో ఇద్దరు మృతి చెందారు చనిపోయిన వారిలో యాకాలపు శ్రీకాంత్ (40) ఉండగా బానోత్ సుమన్ (28) ఏరియాహాస్పటల్‌కు తీసుకువచ్చిచికిత్స కొనసాగిస్తుండగానే మృతి ≫2

# రూ.10 కోట్ల ధాన్యం స్వాహా



## రైస్ మిల్లులో భారీ కుంభకోణం

### క్రిమినల్ కేసు నమోదు చేసిన పోలీసులు

### రెవెన్యూ రికవరీ యాక్టు కింద కేసు నమోదు

**ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోనే అతిపెద్ద భారీ కుంభకోణం జిల్లా కేంద్రంలోని జీవంతరావు పల్లె రోడ్డులో ఉన్న సాయి సహస్ర రైస్ మిల్లులో జరిగింది. ఏకంగా రూ. 10 కోట్ల విలువ చేసే ధాన్యం అక్రమంగా అమ్ముకొని మిల్లు యాజమాన్యం సొమ్ము చేసుకున్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న రైస్ మిల్లు లో ఇంత జరుగుతున్న పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మిల్లర్ ధాన్యం ఆడించి బియ్యం అమ్ముకొని అక్రమార్జనకు పాల్పడ్డాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంలా, చెరువులోని నీళ్లు చెరువు వెనుకాల పడ్డ చందంలా అధికారుల తీరు ఉంది. మిల్లును తనిఖీ చేయడం, అధికారులు నోటీసులు జారీ చేయడం, మిల్లు యాజమాన్యం స్పందించకపోవడంతో సివిల్ సప్లై కార్పోరేష్ న్ మిల్లుపై చర్యల నిమిత్తం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయింది. ఈ క్రమంలో హైదరాబాద్ నుండి టాస్క్ పోర్స్ అధికారులు ఆర్.ఆర్ యాక్టు నమోదు చేయడం జరిగింది. అధికారులు చేసిన ఈ చర్యల ఫలితం ఏ మేరకు ఉంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది. వివరాలలోకి వెళితే.., ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటైన సాయి సహస్ర రైస్ మిల్లులో మొదట ఐదుగురు పార్ట్‌నర్స్‌తో నిర్వహణ జరిగింది. మిల్లులో ఎన్నో అవకతవకలు, పార్ట్‌నర్స్ మధ్య గొడవల కారణంగా కొద్దికాలంలోనే పార్ట్‌నర్‌లు విడిపోయారు. ఆ తరువాత మిల్లును వేలం పాటలో ఓ వ్యాపారి దక్కించుకున్నారు. మిల్లు ఓనర్‌గా జంగం సీతారావు ఉండగా వర్కింగ్ పార్టనర్‌గా ఆయన కుమారుడు జంగం మహేందర్ రావు వ్యవహరిస్తున్నారు. సాయి సహస్ర మిల్లును దక్కించుకున్న సంవత్సరం నుండి సిఎంఆర్ వడ్లకు అనుమతి రావడంతో మిల్లును నిర్వహణ జరుపుతున్నారు. అయితే 2019-2020 సంవత్సరానికి గాను 13,067 మెట్రిక్ టన్నుల ధాన్యం అలాట్ కాగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి దిగుమతి చేసుకున్నారు. ఈ ధాన్యం ఆడిస్తే 8,872 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉండగా, అందులో మిల్లు యాజమాన్యం 6,010 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి అందజేశారు. అయితే మిగతా 2,861 మెట్రిక్ టన్నుల బియ్యం బాకీ ఉండగా సదరు మిల్లు యాజమాన్యం అట్టి బియ్యాన్ని కాజేశారు. ఇట్టి బియ్యం విలువ రూ. 8 కోట్ల 87 లక్షల రూపాయలు ఉంటుండగా అట్టి బియా య్యన్ని అక్రమంగా అమ్ముకొని మిల్లర్ చేతులెత్తేశాడు. దీనికి ఫెనాల్టీ 25 శాతం ఉండగా అట్టి డబ్బుల విలువ రూ. 2 కోట్ల 21 లక్షా 76 వేలు అదనంగా పడింది. ఈ మొత్తానికి 12 శాతం వడ్డీ చెల్లించాలి స ఉండగా అట్టి డబ్బులు మొత్తం రూ. 1 కోటి 22 లక్షల 19 వేలు ఉంది. మొత్తం ప్రభుత్వానికి సదరు మిల్లు యాజమాన్యం రూ. 12 కోట్ల 30 లక్ష 23 వేలు సివిల్ సప్లైకి బాకీగా ≫2

### వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన

# బైరి నరేష్, హన్మంతు అరెస్టు

## పరిగి జైలుకు తరలింపు

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్,డోలు హన్మంతులను 24 గంటలలో అరెస్టు చేసి పరిగి సబ్ జైల్‌కు పంపించామని పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన వివరాలను డిఎస్పి కరుణ సాగర్ రెడ్డి వెల్లడించారు... ఈ నెల 19వ తేదిన కొడంగల్ మండలరావులపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో అయ్యప్పస్వామి పుట్టుకపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్, డోలు హన్మంతులపై కొడంగల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు సబబు కాదని చట్ట వ్యతిరేకం ఎవరైనా ఇతరుల మనోభావాలకు,విశ్వాసాలకు ఇబ్బంది కలిగే విధంగా మాట్లాడినా,మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడినా లేదా ప్రవర్తించిన వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు ≫2

# రాష్ట్ర సర్వీసు అధికారులకు ఐఏఎస్ హోదా

## జనవరిలో ఇంటర్వ్యూలు

## కేంద్రానికి పంపిన జాబితా

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్ర సర్వీసు అధికారుల కేటగిరీలో పలువురుకు ఐఏఎస్ హోదా అభించనుంది. రెవెన్యూతో పాటు, ఇతర కేటగిల్లో దీనికి సంబంధించిన ప్రక్రియ జరుగుతోంది. రెవెన్యూ కేటగిరీలో సీనియార్టీ ప్రాతిపదికన ఖాళీల ఆధారంగా డిప్యూటీ కలెక్టర్లకు ఐఏఎస్ హోదా కల్పిస్తారు. ప్రస్తుతం ఈ కేటగిరీలో ఐదు ఖాళీలు ఉన్నట్లు ప్రభుత్వ అధికారవర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే దీనికోసం ఐదు గురు పేర్ల జాబితాను తెలంగాణ సర్కార్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కు పంపించింది. ఈ జాబితాలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఐదుగురు సీనియర్ డిప్యూటీ కలెక్టర్ల పేర్లు ఉన్నాయి. అదేవిధంగా రెవెన్యూ ఏతర కేటగిరీలో మరో 5 ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీలకు సంబంధించిన కసరత్తును ఇటీవలే ప్రారంభించారు. ఈ విషయంలో రాష్ట్రంలో అర్హులైన అధికారుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి దానిపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ఒక్కో పోస్టుకు 5 గురు పేర్ల చొప్పున 5 ఖాళీలకు 25 మంది పేర్లతో కూడిన జాబితాను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు సమర్పించింది. దీరికి జనవరి 15వ తేదీ లోగా ఇంటర్వ్యూలు నిర్వహించే వీలుందని అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా తెలంగాణ ప్రభుత్వం పంపించిన కన్ఫర్డ్ ఐఏఎస్, ఐపీఎస్‌ల జాబితాకు సంబంధించిన ఫైలును కేంద్రం ఇప్పటికే వెనక్కి పంపించింది. సమగ్రంగా సమాచారంతో జాబితాను సమర్పించాలని యూపీఎస్సీ ఆ ఫైలును రాష్ట్ర ప్రభుత్వానికి తిప్పి పంపించింది. కన్ఫర్డ్ ఐఏఎస్, ఐపీఎస్‌ల జాబితాలో వివరాలు సక్రమంగా లేవని స్పష్టం చేసింది. కన్ఫర్డ్ ఐపీఎస్‌లు, ఐఏఎస్‌ల జాబితాకు సంబంధించి ఎంపిక విషయంలో సరైన పద్ధతి పాటించ లేదని అభ్యంతరం వ్యక్తం చేసింది. జాబితాలోని అధికారుల సర్వీసు, సీనియార్టీ, వారిపై ఉన్నటువంటి రిమార్కులు తదితర వివరాలతో కూడిన పూర్తి సమాచారాన్ని సమర్పించాలని ఆదేశించింది. నప్రధానంగా కన్ఫర్డ్ ఐపీఎస్‌ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం పంపిన జాబితాలో కొన్ని కేసుల్లో ఉన్న వారి పేర్లను పంపించడంపై తప్పుపట్టినట్లు తెలియవచ్చింది. యూపీఎస్సీకి పంపిన జాబితాలో కన్ఫర్డ్ ఐఏఎస్, ఐపీఎస్‌ల అధికారులు ఏ సంవత్సరం నియామకం జరిగింది, ఏ ఏ హోదాల్లో ఎక్కడెక్కడ పనిచేశారు, వారి పదవీ బాధ్యతల్లో ఏ మేరకు సీనియార్టీ ఉంది, వారి సర్వీసు రికార్డుల్లో ఏమైనా ఆరోపణలు, కేసులు ఎదుర్కొన్నారా, విజిలెన్స్, ఏసీబీ, ఐటీ తదితర కేసులు ఎమైనా ఉన్నాయా వంటి వివరాల్లో కొన్ని అంశాలకు సంబంధించిన సమాచారాన్ని పంపకపోవడాన్ని యూపీఎస్సీ సీరియస్‌గా తీసుకున్నటుననసమాచారం. ఈ నేపథ్యంలో వీటిపై కూడా యూపీఎస్సీకీ పూర్తి వివరాలను రాష్ట్ర సర్కార్ పంపించే పనిలో ఉంది.

## కొత్త ఏడాది అందరి ఆశలు, ఆశయాలు నెరవేర్చాలి

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్ తమిళిసై

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్31:** దేశ ప్రజలందరికీ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.2023 సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాలు సుఖ సంతోషాలతో పరిఢవిల్లాలని ఆకాంక్షించారు. అందరి సముచిత ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే శుభ సంవత్సరంగా 2023 నిలుస్తుందని గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే సంవత్సరంలో సామాజిక రుగ్మతలపై పోరాడేందుకు ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం,సోదరభావం,శాంతిభావన, సుస్థిరతలతో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే కృతనిశ్చయంతో కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టాలని తమిళిసై ఆకాంక్షించారు.పట్టు విడవకుండా భారత్ చేసిన ప్రయత్నాల వల్లే కోవిడ్ 19పై విజయం సాధించగలిగామని గవర్నర్ గుర్తు చేశారు. జీ20 సభ్య దేశాలకు నేతృత్వం వహించే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. రానున్న సంవత్సరంలో మరెన్నో విజయాలను భారత్ మూట కట్టుకోవాలని తమిళిసై ఆకాంక్షించారు.

## దేశ ప్రజల జీవితాల్లో గుణాత్మక ప్రగతికి

# బాటలు వేయాలి

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్31:** గతాన్ని సమీక్షించుకుంటూ వర్తమానాన్ని విశ్లేషించుకుంటూ,భవిష్యత్తును అన్వయించుకుంటూ మన జీవితాలను మరింత గుణాత్మకంగా తీర్చిదిద్దుకోవడం ద్వారానే నూతనత్వం సంతరిస్తుందని బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. నూతన సంవత్సర(2023) సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర,దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నిర్దిష్ట లక్ష్యాలను రూపొందించుకుని యువత తమ ఆశయ సాధనకై ముందుకు సాగాలన్నారు. జీవితం పట్ల సరైన దృక్పథం,సంకల్ప బలం ఉంటేనే లక్ష్య సాధనలో సఫలీకృతులమవుతామని సిఎం పునరుద్ఘాటించారు. ఎన్నో అవాంతరాలు,సమస్యలు,వివక్షను ఎదుర్కుంటూ నేడు భారత దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానం అందరికీ ఆదర్శమని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. అనతికాలంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి,సంక్షేమంలో దేశానికి రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. 2023 నూతన సంవత్సరం తెలంగాణతో పాటు దేశ ప్రజల జీవితాల్లో అన్ని రంగాల్లో గుణాత్మక ప్రగతికి బాటలు వేయాలని, దేశంలో సరికొత్త ప్రజా రాజకీయాలకు,పాలనకు నాందిగా నూతన సంవత్సరం నిలవాలని సిఎం కోరుకున్నారు.

2023 సంవత్సరంలో సరికొత్త ఆశలు,లక్ష్యాలతో ప్రజలు మరింత సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సిఎం కెసిఆర్ సూచించార.

## ఆటోను డీకొన్న గ్రానైట్‌లారీ

>> చెందాడు.గ్రానైట్ బండలు మీదపడటంతో మిగతావారికి కూడా తీవ్రగాయలుఅయ్యాయి ఇందులోదనిక్యాల నవీన్ పరిస్థితి విషమంగా మారడంతో వెంటనే వరంగల్ యంజీయంకుతరలించారు మిగతవారికి లింగపల్లి రాంబాబు,బానోత్‌రాము,నునావత్‌వీరన్న,బొడ్డుశేఖర్‌తోపాటు మరొక్కరికి ఏరియాఅస్పత్రిలోనే చిత్స కొనసాగిస్తున్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:31/12/22

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 437572
2nd Prize Rs.7000/- 49503
3rd Prize Rs.3500/-
05445 10273 19263 23982 30213
37445 47853 48487 86814 99997
4th Prize Rs.200/-
0015 2050 2368 2716 3254 3557 7046
8354 8773 8802
5th Prize Rs.100/-
1818 4289 6059 7385 7505 7584 7622
7750 8037 8133
6th Prize Rs.50/-
0189 1780 3787 4745 5872 7241 9013
0377 1942 3839 4849 5901 7308 9084
0827 2021 3932 5153 5925 7394 9132
0900 2277 3967 5260 5963 7460 9223
0925 2645 3998 5270 6002 7495 9271
0936 2902 4037 5271 6063 7615 9400
0958 2940 4276 5317 6289 7633 9557
1068 2968 4339 5408 6294 7927 9606
1167 3039 4464 5444 6399 7977 9857
1173 3063 4518 5472 6440 8091 9965
1227 3070 4600 5555 6578 8326
1394 3206 4628 5664 6821 8596
1640 3256 4681 5731 6923 8615
1713 3271 4698 5772 6946 8616
1762 3524 4710 5857 6962 9002

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 641759
2nd Prize Rs.7000/- 97668
3rd Prize Rs.3500/-
15544 17767 44084 64315 71087
73001 74610 80203 91273 91282
4th Prize Rs.200/-
0041 3840 4574 5834 6250 6394 6588
7706 9408 9909
5th Prize Rs.100/-
0051 1384 1540 2312 5599 6289 6940
8113 8351 9617
6th Prize Rs.50/-
0184 1471 2800 3957 6022 7787 9184
0281 1564 2843 4026 6303 7828 9332
0295 1566 2999 4648 6346 7993 9370
0321 1604 3014 4748 6374 8033 9452
0386 1621 3335 4879 6915 8068 9471
0517 1672 3348 4903 6916 8189 9506
0614 1686 3404 4946 6994 8222 9637
0654 1840 3444 5007 7255 8452 9670
0807 1892 3508 5037 7352 8471 9708
0923 1905 3517 5180 7359 8521 9806
0974 2193 3576 5271 7460 8574
1106 2269 3581 5298 7489 8754
1129 2482 3782 5489 7636 8813
1319 2494 3788 5829 7652 8935
1327 2515 3827 5899 7731 9033

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:31/12/22

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 937624
2nd Prize Rs.7000/- 59128
3rd Prize Rs.3500/-
20494 21822 28277 37458 51847
57731 71242 71389 85851 97054
4th Prize Rs.200/-
1634 2699 3562 4113 4523 5561 5941
7232 8806 9366
5th Prize Rs.100/-
0639 0738 3001 3680 4437 7158 9101
9157 9274 9460
6th Prize Rs.50/-
0079 1258 2716 4218 5662 7901 8832
0084 1360 2797 4227 5815 7940 8886
0156 1412 2848 4304 5842 7970 8913
0366 1415 2911 4407 6147 8016 8944
0376 1434 3236 4506 6150 8126 8963
0389 1500 3241 4536 6203 8149 8975
0498 1722 3374 4568 6257 8160 9086
0629 1930 3825 4639 6322 8313 9349
0662 1984 3857 4716 6530 8406 9446
0715 2271 3967 4816 6974 8438 9579
1096 2420 3992 4829 7076 8462
1122 2503 4084 5089 7197 8570
1187 2529 4122 5111 7421 8594
1200 2530 4149 5187 7633 8612
1201 2644 4198 5575 7887 8826

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 289937
2nd Prize Rs.7000/- 04286
3rd Prize Rs.3500/-
06794 29845 30699 63119 69231
70907 81903 84100 84809 99121
4th Prize Rs.200/-
0623 0974 1126 1314 4157 5124 5222
6222 7568 9499
5th Prize Rs.100/-
0675 0710 1599 3639 4087 4339 6081
6512 6813 7772
6th Prize Rs.50/-
0124 1429 2667 4140 5755 7511 9029
0226 1551 2986 4411 5919 7624 9063
0340 1649 3031 4473 6263 7670 9150
0414 1733 3067 4485 6385 7681 9452
0655 1913 3213 4695 6449 8029 9454
0851 1922 3367 4918 6608 8050 9511
0854 1939 3429 4963 6705 8210 9601
0958 1941 3472 5399 6872 8467 9876
0959 2067 3508 5485 6980 8505 9891
0990 2254 3724 5520 7089 8583 9980
0999 2280 3791 5547 7222 8619
1034 2281 3801 5578 7300 8650
1106 2385 3855 5584 7329 8675
1372 2457 3888 5595 7368 8898
1403 2500 3995 5613 7383 9004

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:31/12/22

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 745263
2nd Prize Rs.7000/- 97301
3rd Prize Rs.3500/-
16895 26611 29856 33056 51478
51824 69645 73242 74218 77924
4th Prize Rs.200/-
1863 3853 5049 5846 6145 6339 7475
7667 7978 9617
5th Prize Rs.100/-
2549 3143 3374 4248 4445 4901 4978
6371 7019 7026
6th Prize Rs.50/-
0093 1362 2903 4069 5836 7345 9161
0145 1437 2974 4093 5843 7355 9271
0237 1500 3149 4157 5907 7589 9277
0438 1643 3161 4434 5945 7641 9350
0508 1667 3221 4510 6170 7722 9401
0533 1833 3304 4553 6307 7773 9604
0646 1893 3405 4573 6380 8154 9694
0650 1904 3454 4877 6404 8172 9697
0717 1908 3539 5164 6485 8194 9762
0724 2307 3550 5328 6506 8658 9933
0790 2387 3565 5367 6551 8739
0925 2456 3845 5467 6696 8774
1039 2479 3899 5520 6704 8874
1215 2550 3949 5582 7147 9028
1229 2889 4067 5725 7335 9146

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 657385
2nd Prize Rs.7000/- 12518
3rd Prize Rs.3500/-
13774 29511 42938 52525 56566
60248 62777 73406 79384 90993
4th Prize Rs.200/-
0906 1852 2013 3707 4434 5396 5586
5930 6825 8120
5th Prize Rs.100/-
0838 1569 2349 3338 3981 4730 4829
4933 7852 9231
6th Prize Rs.50/-
0011 1458 2621 4916 6367 7768 8898
0025 1500 2714 4963 6459 7839 9131
0141 1507 2728 5023 6495 7955 9179
0142 1573 2838 5036 6550 8017 9405
0161 1589 2958 5128 6571 8019 9442
0182 1622 3051 5214 6597 8039 9455
0559 1691 3159 5279 6767 8070 9478
0584 1758 3243 5640 6824 8076 9663
0737 1765 3257 5873 6896 8172 9775
0797 1795 3405 5908 7072 8207 9843
0827 1972 3420 6117 7292 8424
0930 2191 3810 6212 7347 8440
1167 2433 3935 6262 7407 8473
1275 2504 3985 6298 7462 8570
1279 2583 4765 6345 7627 8848

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:31/12/22

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 871334
2nd Prize Rs.7000/- 96872
3rd Prize Rs.3500/-
05550 07837 22307 47653 56771
62755 68431 70542 91175 96885
4th Prize Rs.200/-
1247 1831 2432 2613 4153 5257 5493
6311 8440 8906
5th Prize Rs.100/-
0047 0683 2640 4127 5725 6180 6774
6928 7528 9990
6th Prize Rs.50/-
0014 1438 2988 4699 6060 7842 9067
0102 1445 3039 4920 6152 8131 9321
0124 1455 3219 5193 6277 8133 9404
0169 1464 3298 5368 6375 8159 9477
0394 1503 3367 5456 6523 8190 9491
0401 1528 3629 5471 6561 8230 9519
0595 1623 3657 5661 6760 8407 9583
0786 1669 3789 5711 6837 8659 9588
0790 1897 4114 5737 7094 8661 9601
0874 1900 4151 5765 7124 8833 9923
1060 2078 4163 5804 7154 8846
1223 2465 4215 5814 7270 8852
1227 2514 4310 5818 7280 8893
1239 2603 4312 5840 7531 8960
1244 2888 4363 5954 7826 9042

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 591425
2nd Prize Rs.7000/- 14474
3rd Prize Rs.3500/-
11928 22286 23410 42328 45868
52312 58157 88700 97011 99107
4th Prize Rs.200/-
3711 4504 7018 7300 7454 7652 8721
8894 8986 9779
5th Prize Rs.100/-
1529 3488 3970 4225 4424 4711 4914
8211 8449 9623
6th Prize Rs.50/-
0065 1666 3176 5073 6149 7620 9460
0192 1773 3305 5095 6262 7976 9497
0255 2172 3343 5117 6338 7979 9518
0493 2237 3458 5130 6384 8092 9566
0521 2650 3467 5145 6397 8381 9679
0610 2692 3685 5154 6398 8388 9785
0806 2696 3692 5169 6403 8398 9818
0872 2815 4182 5259 6453 8436 9827
1009 2820 4250 5299 6489 8562 9868
1125 2929 4437 5471 6644 8718 9921
1256 2932 4503 5728 6976 8934
1306 2987 4520 5818 7020 8993
1531 3047 4616 5917 7043 9022
1598 3088 4719 6017 7184 9417
1607 3139 5019 6116 7312 9440

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:31/12/22

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 728519
2nd Prize Rs.7000/- 57842
3rd Prize Rs.3500/-
16713 28720 41384 52426 67868
73222 82730 84127 89120 95982
4th Prize Rs.200/-
0243 0593 2485 3540 4246 4494 6171
6710 9565 9919
5th Prize Rs.100/-
1126 1133 2086 3063 5435 6566 6928
7397 8175 8869
6th Prize Rs.50/-
0049 1489 2653 3918 5239 6978 8716
0229 1558 2655 4048 5288 7010 8955
0419 1591 2859 4081 5301 7145 8963
0646 1763 2916 4110 5357 7182 9010
0671 1765 2988 4344 5563 7187 9434
0741 1859 3045 4376 5598 7256 9443
0778 1902 3068 4430 5696 7680 9465
0907 1957 3173 4601 6208 7854 9607
1012 1964 3253 4736 6463 7931 9705
1019 2256 3365 4774 6482 7993 9998
1106 2276 3400 4787 6691 8216
1125 2419 3522 5027 6773 8289
1281 2463 3735 5070 6780 8338
1284 2489 3752 5188 6884 8604
1430 2583 3875 5225 6940 8654

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 432448
2nd Prize Rs.7000/- 56729
3rd Prize Rs.3500/-
08727 17297 24902 33494 36731
65059 79305 87302 90388 90931
4th Prize Rs.200/-
1358 1446 1942 2092 3452 4654 7096
7433 7818 7913
5th Prize Rs.100/-
0227 0306 0911 1517 1763 3385 3561
4053 5602 6171
6th Prize Rs.50/-
0255 1756 3196 4278 5494 6642 8552
0519 1768 3219 4362 5550 6684 8650
0538 1769 3299 4398 5643 6888 9042
0740 2082 3308 4473 5708 7237 9129
0781 2229 3339 4565 5809 7451 9248
0831 2335 3425 4646 5839 7469 9347
0847 2501 3543 4751 5930 7523 9448
0850 2547 3559 4754 5939 7530 9560
0863 2582 3584 4908 5994 7546 9723
1140 2744 3661 5012 6036 8204 9995
1347 2878 3680 5194 6124 8242
1373 2889 3808 5337 6182 8254
1529 2932 3954 5386 6391 8431
1551 3106 4232 5433 6501 8445
1567 3126 4239 5458 6540 8450

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:31/12/22

SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 262132
2nd Prize Rs.7000/- 73707
3rd Prize Rs.3500/-
16413 27336 38349 49116 49841
51664 62529 73223 84544 95416
4th Prize Rs.200/-
0991 1058 2276 2933 3441 3869 4363
5113 8387 8685
5th Prize Rs.100/-
1045 1079 1086 3122 4091 4413 4693
6130 6317 6483
6th Prize Rs.50/-
0067 0925 2184 3850 5706 7641 9056
0072 0970 2313 4010 5875 7789 9141
0106 1226 2507 4239 5916 7824 9578
0137 1355 2586 4268 5960 7843 9579
0221 1502 2696 4359 6142 8076 9593
0250 1656 2777 4406 6165 8126 9717
0321 1713 3239 4512 6409 8144 9729
0429 1736 3370 4689 6785 8169 9789
0511 1808 3375 4692 6987 8288 9827
0536 1818 3416 4726 7037 8589 9896
0585 1832 3449 4749 7345 8605
0701 1833 3663 4933 7397 8665
0704 1895 3687 4986 7449 8762
0765 1988 3759 5117 7470 8789
0889 2105 3813 5135 7494 8965

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 859814
2nd Prize Rs.7000/- 94953
3rd Prize Rs.3500/-
15564 26958 37797 48119 59320
59441 61605 72966 83614 94379
4th Prize Rs.200/-
0051 0519 0525 2463 3057 3343 7266
8072 8244 9182
5th Prize Rs.100/-
2374 2826 3465 3570 6895 7128 8475
8636 8791 9904
6th Prize Rs.50/-
0122 1945 2646 3741 6035 7461 8853
0341 1951 2745 3943 6053 7535 8987
0444 1968 2802 3991 6197 7582 9122
0507 1975 2885 4003 6219 7758 9240
0533 2024 2912 4317 6347 7778 9456
0686 2078 2993 4334 6414 7829 9611
0773 2079 3188 4834 6425 7860 9815
1130 2080 3231 4851 6689 8008 9845
1194 2119 3243 5304 6783 8145 9870
1299 2165 3248 5334 6845 8309 9909
1310 2316 3349 5520 7069 8511
1433 2380 3435 5645 7167 8536
1559 2397 3497 5658 7235 8567
1703 2496 3703 5935 7240 8605
1811 2537 3727 5939 7307 8767



ఆక్లాండ్‌లో 31 అర్థరాత్రి కొత్త సంవత్సర సంబరాల దృశ్యం

# కొత్త వత్సరంలోకి..

>> సంవత్సరమే. దీంతో బిఆర్ఎస్‌తో పాటు అన్ని రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టి వందల కిలోమీటర్ల పూర్త చేశారు. వైఎస్సార్టీ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల పాదయాత్ర వేల కిలోమీటర్లు పూర్తి చేశారు. జనవరిలో టిపిసిసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పాదయాత్ర ప్రారంభిస్తున్నారు.

కేంద్రం నుంచి రావాల్సిన నిధులు,గ్రాంట్లు తగ్గాయని,శాఖల వారీగా వచ్చే నిధుల జాడేలేకుండా పోయిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై విమర్శలు గుప్పించింది. తెలంగాణ చేపట్టిన పలు పథకాలకు నిధులివ్వాలని నీతి అయోగ్ సిఫార్సు చేసినా కేంద్రం మొండి చేయి చూపుతోందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు బహిరంగంగానే ఆరోపించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద నిబంధనలకు విరుద్ధంగా రైతు కల్లాలు నిర్మించారంటూ కేంద్రం పేర్కొనడం అందుకు సంబంధించిన రూ.150 కోట్లను తిరిగి ఇవ్వాలని పట్టుబట్టడం అగ్నికి ఆజ్యం పోసింది. కేంద్రం తీరు సరిగా లేదని, రాష్ట్రానికి రావాల్సిన రూ.1100 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలంటూ బిఆర్ఎస్ ధర్నాలు,నిరసనలు నిర్వహించింది. ఇక వృద్ధాప్య పింఛన్ల అర్హత వయసు 57 ఏళ్లకు తగ్గింపు ఈ ఏడాదే అమల్లోకి వచ్చింది. దయాలసిస్ బాధితులకు పింఛన్ల మంజూరు కూడా మొదలైంది. ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులో రాష్ట్రం సత్తా చాటింది. పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషను రావడంతో నిరుద్యోగుల్లో భరోసాను పెంచింది. ఉమ్మడి రాష్ట్రంలో కూడా లేనంత స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 80వేల ఉద్యోగాలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో భర్తీకి ప్రభుత్వం రంగంలోకి దిగింది. దీంతో 2023లో ఉద్యోగాల భర్తీ పూర్తి పూర్తయ్యే అవకాశం ఉంది. దీంతో కొత్త ఏడాది నిరుద్యోగ యువతకు భరోసాను ఇచ్చే ఏడాదిగా మారనుంది. వైద్యారోగ్య రంగంలో పలు మార్పులు సానుకూలతలు కనిపించగా. పోడు భూముల వివాదం, ఉపాధ్యాయుల సమస్యలు వంటివి నిరసనలు,ఆందోళనలకు తెరలేపాయి. ఒక్క ఏడాదిలోనే ఎనిమిది కొత్త మెడికల్ కాలేజీలు రావడం రాష్ట్ర విద్యార్థులకు ప్రయోజనకరంగా మారింది. తద్వారా 1,150 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి రావడం, తొమ్మిది జిల్లాలో గర్భిణులకు న్యూట్రీషన్ కిట్లు అందించే పథకాన్ని ప్రారంభించడం ప్రశంసలు పొందాయి.

రాష్ట్ర ప్రభుత్వం కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలను ఏర్పాటు చేసే అంశంలో ఈ ఏడాది ముందడుగు పడింది. రాష్ట్ర ఏర్పాటు నాటి నుంచి పెండింగ్‌లో ఉన్న గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు ఈ ఏడాది నుంచి అమల్లోకి వచ్చాయి. రాష్ట్రంలో పోడు భూముల సమస్య మరోసారి చర్చనీయాంశమైంది. గొత్తికోయల చేతుల్లో ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు హత్యకు గురికావడం కలకలం రేపింది.అటవీ శాఖ అధికారులు,సిబ్బందిలో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. పోడు సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కచ్చితమైన విధానాన్ని రూపొందించాలనే డిమాండ్లు వచ్చాయి.ఈ ఏడాది హరితహారం లక్ష్యం 19.54 కోట్లు మొక్కలు కాగా 20.25 కోట్ల మొక్కలు నాటారు. దివాలా అంచుకు చేరిన ఆర్టీసిని ఈ ఏడాది ఆదాయాన్ని పెంచుకుంది. సెస్‌ల రూపంలో టికెట్ చార్జీలను పెంచుకుని ప్రయాణీకుల నుంచి వ్యతిరేకత రాకుండా పలు చర్యలు తీసుకుంది. తెలంగాణ వచ్చిన తర్వాత తొలిసారిగా రాష్ట్ర రహదారులకు పూర్తి స్థాయి నిర్వహణ పనులకు ఈ ఏడాదే గ్రీన్‌సిగ్నల్ పడింది. ఈ మేరక ప్రభుత్వం రూ.2,500 కోట్లు మంజూరు చేసింది. రోడ్లు భవనాల శాఖలో ఈ ఏడాది భారీ మార్పులు జరిగాయి. కొత్తగా 472 అదనపు పోస్టులు మంజూరు అయ్యాయి. కార్పొరేట్‌కు దీటుగా సర్కారీ బడులను తీర్చిదిద్దుతామంటూ మన ఊరు-మన బడి పథకాన్ని ప్రారంభించినా ఆచరణలో నిరాశే ఎదురైంది. తొలి విడతగా 9వేలకు పైగా బడుల్లో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ 1200 స్కూళ్లలోనే పూర్తయ్యాయి. ప్రభుత్వ స్కూళల్లో బదిలీలు,ప్రమోషన్లు,317 జీవో వల్ల ఏర్పడ్డ సమస్యలపై ఉపాధ్యాయులు ఆందోళనలు చేశారు. టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా అడుగు ముందుకు పడలేదు. మరోవైపు ఇంజనీరింగ్,ఇతర కోర్సుల ఫీజుల పెంపు వంటివి విద్యార్థులపై భారం వేశాయి,



శనివారం బెంగళూరులో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## రూ.10 కోట్ల ధాన్యం స్వాహా

>> ఉన్నారు. మిల్లులోని ధాన్యం, బియ్యం అక్రమ అమ్మకాల విషయం తెలుసుకున్న అధికారులు మిల్లు యాజామాన్యం పై క్రిమినల్ కేసు, రెవెన్యూ రికవరీ యాక్ట్ కేసు కావడం తో సందరు మిల్లు యజమాని కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ములుగు తహసీల్దార్ కార్యాలయం నుండి తహసీల్దార్ సత్యనారాయణ స్వామి మిల్లుకు తాళం వేసేందుకు వెళ్లగా సదరు మిల్లు యజమాని కొంత సమయం అడిగినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో మిల్లు యజమానికి నోటీసులు ఇచ్చారు. ప్రభత్వం రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం అక్రమంగా అమ్ముకొని కోట్లాది రూపాయలు కాజేయడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. సొమ్మును కాజేసి ధాన్యాన్ని అక్రమంగా అమ్ముకున్న మిల్లర్ పై సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని లేనట్లయితే రానున్న రోజుల్లో మరికొంత మంది ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

# రైతు గోడు వినండి

>> ప్రాణాలు తీసుకున్నట్లు ఒక స్వచ్ఛంద సంస్త చేసిన అధ్యయనంలో తేలిందన్నారు. 2014 నుంచి గడిచిన తొమ్మిది సంవత్సరాలలో 7069 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. రైతు ఆత్మహత్యలలో ఎక్కువ కౌలు రైతులవేనని, రాష్ట్రంలో 16లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని, ఆత్మహత్యకు పాల్పడుతున్న రైతుల్లో 80శాతం మంది కౌలు రైతులే అన్నారు. ఆశించిన మేరకు పంటల దిగుబడి రాకపోవట, పెట్టుబడి పెరగటం, వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో రైతులు అప్పులు ఊబిలో కూరుకోపోయారన్నారు. ప్రభుత్వం హామి ఇచ్చినట్లుగా రైతులకు రుణమాఫీ అమలుకాకపోవడం రైతులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. పంటల భీమా పథకాలు అమలు చేయటం లేదన్నారు. ఫలితంగా రైతులకు నష్టపరిహారం కూడా అందడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనప్రభుత్వం తక్షణం రైతుల ఆత్మహత్యల సంక్షోభంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. తూతూ మంత్రులపు చర్యలు కాకుండా శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేశించాలన్నారు. ఇప్పటికే అత్మహత్యలు చేసుకున్న రైతులను ఆదుకోవాలన్నారు. క్వింటాలు పత్తికి రూ.15వేల రూపాయల ధర, రూ.లక్ష రూపాయల రుణమాఫి, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాల ప్రైవేటు అప్పులను వన్‌టైం సెటిల్‌మెంట్ కింద పరిష్కరించాలన్నారు. కౌలు రైతులుగా గుర్తించి రైతులకు వర్తించే అన్ని పథకాలను వారికి అమలు చేయాలని, పంటల భీమా పథకాన్ని అమలు చేసేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు.

# గుజరాత్‌లో ఘోర ప్రమాదం

>> మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జయింది. ఘటన కారణంగా బ్సులో 28 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. లగ్జరీ బస్సు సూరత్ నుంచి వల్సాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘనటపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద ఘటన తీవ్ర విచారకరమన్న ఆయన, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి స్థానిక యంత్రాంగం తక్షణ చికిత్స అందించిందని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

## వారం - వర్జ్యం

**1-1-2023 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ
దశమి రా.10-11; అశ్విని సా.04-26
వర్జ్యం మ.12-26 ల 12-01
తిరిగి వర్జ్యం రా.02-12 ల 03-49
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. స్త్రీలకు శుభ యోగం.

**మిథునం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. తీర్థ యాత్రలు చేస్తారు.

**కర్కాటకం:** చిరకాల కోరిక తీర్చుకుంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**కన్య:** ఆదాయానికి మించిన ఖర్చులు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**తుల:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. సమయస్ఫూర్తితో వ్యవహరిస్తారు.

**ధనుస్సు:** విద్యార్థులకు బాగుంటుంది. భోజన సౌఖ్యం. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

**మకరం:** ఊహించని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కుంభం:** ప్రారంభించిన పనులు పూర్తి చేస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మీనం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## బైరి నరేష్, హన్మంతు అరెస్టు


>> తీసుకొంటామని మత విద్వేషాలను ఉపేక్షించేది లేదని ఎందుకంటే మనది భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ప్రజాస్వామ్య లౌకిక దేశం అన్నారు.బైరి నరేశ్ ఇంతకుముందు కూడా ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ పోలీసు స్టేషన్‌లో పలు కేసులలో నిందితునిగా ఉన్నాడని జిల్లాలో ఎక్కడైనా సమావేశాలు నిర్వహించేటప్పుడు నిర్వాహకులు ఇలాంటివారిని ప్రోత్సహించకూడదని,శాంతికి విఘాతం కలిగించే ఇలాంటి వారిని నిర్వాహకులు ప్రోత్సహిస్తే వారిపైన కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# అంజనీ కుమార్ బాధ్యతలు

>> ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం డిజిపి కార్యాలయంలో డిజిపిగా పదవీ విరమణ చేసిన మహేందర్ రెడ్డికి ఘ నంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. అందంగా పూలతో అలంకరి ంచిన జీపులో మహేందర్ రెడ్డి నిలుచోగా సీనియర్ ఐపిఎస్ అధికారులతో పాటు ఇతర అధికారుల ంతా ప్రధాన గేటు వరకు తాడుతో లాగారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డిపై డిజిపి కార్యాలయ సిబ్బంది, అధికారులు పూల వర్షం కురిపించడంతో పాటు హిప్... హిప్... హుర్రే, హిప్...హిప్... హుర్రే... అంటూ నినాదాలు చేశారు. అంతకు ముందు ఇంఛార్జి డిజిపిగా నియమితులైన అంజనీ కుమార్ తొలిసారిగా డిజిపి కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది.

తుపాకులు చేతబట్టిన గార్డులు ఆయనకు శాల్యూట్ చేశారు. శాంతి భద్రతల అదనపు డిజి జితేందర్ స హా ఇతర అధికారులు అంజనీ కుమార్‌కు స్వాగతం పలికి నేరుగా డిజిపి ఛాంబర్‌కు తోడ్కొని వెళ్లారు. కొత్త ఇంఛార్జికి స్వాగతం పలికిన వారిలో, డిజిపిగా పదవీ విరమ ణ చేసిన మహేందర్ రెడ్డికి వీడ్కోలు పలికిన వారిలో సిటీ కొత్వాల్ ఆనంద్, పరిపాలన విభాగం అదనపు డిజి శివధర్ రెడ్డి, సైబరాబాద్, రాచకొండ కొత్వాళ్లు స్టీఫెన్ రవీంద్ర, మహేష్ భగవత్, ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్, పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజి విజయ్ కుమార్, ఎసిబి అదనపు డిజి శిఖా గోయల్, ఫైర్ సర్వీస్ డిజి సంజయ్ కుమార్ జైన్, మహిళా భద్రతా విభాగం డిఐజి సుమతి, వరంగల్ కొత్వాల్ రంగనాథ్‌తో పాటు పొరుగు జిల్లాలకు చెందిన ఎస్పిలు, కమిషనర్లు వున్నారు.

కాగా కొత్త ఇంఛార్జి డిజిపి బాధ్యతలు చేబట్టడం, పాత డిజిపి పదవీ విరమణ చేయడం పురస్కరించుకుని డిజిపి కార్యాలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొలాహలం నెలకొంది. పెద్ద సంఖ్యలో పోలీసు అధికారులు రావడంతో డిజిపి కార్యాలయం అంతా సందడిగా మారింది.



## ఆందోళన కలిగిస్తోన్న

# సూపర్ వేరియంట్ 'ఎక్స్‌బిబి 1.5'

### గుజరాత్‌లో తొలికేసు నమోదు, అప్రమత్తమైన మహారాష్ట్ర

### అమెరికాలో కేసుల పెరుగుదలకు కారణమైన సబ్ వేరియంట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** భారత్‌లో ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ఎక్స్‌బిబి 1.5 తొలి కేసు నమోదైంది. గుజరాత్‌లో ఇది వెలుగు చూసిందని ఇన్సాకాగ్ వెల్లడించింది. ప్రస్తుతం అమెరికాలో కరోనా కేసుల పెరుగుదలకు ఈ సబ్ వేరియంటే కారణమవుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎక్స్‌బిబి 1.5 వేరియంట్ వల్ల గత వారం వ్యవధిలోనే డిసెంబర్ 31 వరకు అమెరికాలో 41 శాతం కేసులు పెరిగాయని యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది. అంతకుముందు డిసెంబర్ 24 వరకు ఈ వేరియంట్ వల్ల 21.7 శాతం కేసులు పెరిగాయి. దాంతో, న్యూయార్క్‌లో ఆస్పత్రుల్లో చేరుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. ఒమిక్రాన్‌కు చెందిన బిఎ 2 రెండు వేరియంట్లకు చెందిన సబ్ వేరియంట్ల రూపాంతరమే ఎక్స్‌బిబి 1.5గా పేర్కొంటున్నారు. అదనపు మ్యుటేషన్ల వల్ల ఈ సబ్ వేరియంట్‌కు మానవ శరీర కణాలను అంటిపెట్టుకునే లక్షణం వచ్చిందని జాన్స్ హాప్కిన్స్ వైరాలజిస్ట్ ఆండ్రూ పెకోస్జ్ తెలిపారు. బిక్యూ, ఎక్స్‌బిబి సబ్ వేరియంట్లతో పోల్చితే ఈ వేరియంట్‌కు రోగనిరోధకతను ఏమార్చే గుణం ఎక్కువగా ఉన్నదని అంటు వ్యాధుల నిపుణుడు ఎరిక్ ఫీగల్ డింగ్ ట్వీట్ చేశారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) విభాగము

ఫారం-VI
(ప్రాథమిక నోటిఫికేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013, కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్ (1)ను అనుసరించి)

కలెక్టర్ ఫైల్ నం. జి1/5024/2022 తేది: 23.12.2022
ప్రత్యేక ఉప కలెక్టర్ గారి ఫైల్ నం. బి/114/2022 తేది: 19.12.2022
గెజిట్ నెంబరు. 172/2022 తేది: 23.12.2022

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, సిద్దిపేటగారి ఆదేశానుసారం ఈ దిగువ జాబితాలో పేర్కొనబడిన సిద్దిపేట జిల్లా, నంగునూర్ మండలములోని ఖానాపూర్ గ్రామములో విస్తీర్ణం ఎ.1.10 గుంటల భూమి ప్రజా ప్రయోజనము నిమిత్తము అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా రంగనాయకసాగర్ రిజర్వాయర్ RMC యొక్క LD10 డిస్ట్రిబ్యూటరీ రైట్ మెయిన్ కాలువ నిర్మాణం కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 35 తేది: 30.06.2017 ద్వారా నీటి పారుదల మరియు కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ శాఖ వారు 10-ఎ అనుసరించి సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ మరియు ఆహార భద్రతను మినహాయింపు ఇవ్వనైనది.

కావున సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలములోని ఖానాపూర్ గ్రామములో విస్తీర్ణం ఎ.1.10 గుంటలు గల భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన వారికి భూసేకరణ పనులు ప్రారంభ నిమిత్తం, ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది.

షెడ్యూల్

గ్రామము : ఖానాపూర్ మండలం : నంగునూర్ జిల్లా : సిద్దిపేట

| క్రమ సంఖ్య | నోటిఫికేషన్ క్రమ సంఖ్య | సర్వే నం. | టైటిల్ రకము | భూమి స్వభావం | భూసేకరణ చేయు విస్తీర్ణం | భూమి పట్టాదారు/ అనుభవదారు/ ఆసక్తిదారు పేరు మరియు చిరునామా | సరిహద్దులు: తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | నిర్మాణాలు (బిల్డింగ్లు, బోర్లు, బావులు కట్టడములు మరియు ఇతరములు) | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1 | 36/ఆ1 | ప్రభుత్వ భూమి | మెట్ట | 1.00 | పుట్ల రామవ్వ భర్త : కిష్టయ్య | 37 | 39 | 35 | 34 | - | - |
| 2 | 2 | 36/23 | ప్రభుత్వ భూమి | మెట్ట | 0.10 | నంగునూర్ కనకయ్య తండ్రి : రామయ్య | 37 | 39 | 35 | 34 | - | - |
| | మొత్తము విస్తీర్ణం | | | | 1.10 | | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులను భూ నష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ విభాగము-1 సిద్దిపేట వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములో కార్యాలయ పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ సిద్దిపేట గారు ప్రత్యేక ఉపకలెక్టర్, భూ సేకరణ విభాగము 3 సిద్దిపేటగారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్-12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూకమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వడానికి లేదా భూస్వరూపం తెలుపు బోర్ వేయడానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు/అమ్మకాలు/తాకట్లను సంబంధించిన చర్యలు చేపట్టరాదు.

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులను భూసేకరణ పై సెక్షన్ 15(1) ప్రకారం అభ్యంతరములు ఉన్నచో, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియపచ్చును.

సం/- తహశీల్దారు, నంగునూర్ మండలము | సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, (భూసేకరణ) కాళేశ్వరం ప్రాజెక్ట్, యూనిట్-1, సిద్దిపేట | సం/- అదనపు కలెక్టర్, సిద్దిపేట జిల్లా | సం/-జిల్లా కలెక్టర్, సిద్దిపేట

DIPR Ro.NO: 1058/LA/PP/Advt/Pub/2022-23



తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్, నాంపల్లి MAM ప్రభుత్వ మోడల్ బాలికల జూనియర్ కళాశాల యొక్క ఇంటర్మీడియెట్ విద్యా టెండర్ షెడ్యూల్ అవుట్ లే

2023 ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌కు 01.01.2023 నుండి 15.02.2023 వరకు పార్కింగ్ కొరకు అభ్యర్థులు/పార్టీల నుండి దిగువ సంతకందారు టెండర్లు కొరకు సంప్రదించవలసినదిగా కోరుతున్నారు. క్ర.సం.1. పని స్వభావం: (1 నుండి 5) టెండర్ల ఫారాల క్రయవిక్రయ ప్రారంభం. షెడ్యూల్ తేదీలు: 02.01.2023. 2) టెండర్ల ఫారాల విక్రయానికి చివరి తేదీ: 05.01.2023. 3) నింపిన టెండరు ఫారాల దాఖలుకు చివరి తేదీ: 05.01.2023 (ఉ.11 గం.లు). 4) సీల్డు టెండర్లు తెరచుట మరియు ఫైనల్ చేసే తేదీ: 06.01.2023 (మ.2.00గం) వాహనాల పార్కింగ్ కొరకు కనీస బిడ్ విలువ: రూ.6,00,000/-.

సం/-.ప్రిన్సిపాల్, MAM ప్రభుత్వ మోడల్ బాలికల జూనియర్ కాలేజీ, నాంపల్లి, హైదరాబాద్.

DIPR.No.2928-DP/CL/Advt/1/2022-23 తేది:31.12.2022



GOVERNMENT OF INDIA MINISTRY OF FINANCE
DEBTS RECOVERY TRIBUNAL-II HYDERABAD
1ST FLOOR,TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD.

O.A NO.922 OF 2022

SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB-RULE (2A) OF THE RULE 5 OF THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEEDINGS) RULE, 1993

BETWEEN:
Canara Bank, Kompally Branch,Represented by its authorized officer, N. Venkatasalapathi, Chief Manager,at Plot No. 9, Anuradha Complex, NH — 44,Medchal Road,Medchal-Malkajgiri Dist.-500100. ... Applicant

AND

P. Prabhakar, S/o Sri P C Krishna Murthy,Aged about 59 years, Occ: Employed R/o Flat No. 214, 2 nd floor, Carnation Block,ARK Homes, H. No. 3-4-30/C-214,Thurkapally Village, Alwal Mandal,Medchal-Malkajgiri Dist., Telangana 500078. .. Defendant

SUMMONS

Whereas O.A.No.922 of 2022 was listed before Hon'ble Presiding Officer/Registrar DRT-II Hyderabad on 23-12-2022

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.24,90,981.19/- Plus overdue

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are direction as under:-

(I) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.

(ii) to disclose particulars of the properties or assets other than properties and assets specific by the applicant under serial number 3A of the original application.

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, expect in the ordinary course of his business any of the assets over which security interests is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.

(v)You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Debts Recovery Tribunal on Date: 15-02-2023 at 1st floor, Triveni Complex, Abids, Hyderabad at 10:30 a.m. failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of the Tribunal on this 26 th day of December 2022.

REGISTRAR DRT -II, HYDERABAD


# రాష్ట్ర పోలీసు శాఖ దేశానికే తలమానికం

- మహేందర్‌రెడ్డికి టిఎస్‌పిఎలో ఘనంగా వీడ్కోలు
- సిఎం కెసిఆర్ ముందుచూపుతో పోలీసు శాఖ బలోపేతం: అంజనీకుమార్

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** డిజిపిగా పదవీవిరమణ చేసిన మహేందర్‌రెడ్డికి శనివారం హిమాయత్‌సాగర్‌లోని రాష్ట్ర పోలీసు అకాడమిలో ఘనంగా వీడ్కోలు లభించింది. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డితోపాటు ఇన్‌ఛార్జి డిజిపిగా నియమితులైన అంజనీకుమార్, సిటీకొత్వాల్ ఆనంద్, శాంతి భద్రతల చీఫ్ జితేందర్, పోలీసు అకాడమి డైరెక్టర్ శ్రీనివాసరావు సహా అనేకమంది సీనియర్ ఐపిఎస్‌లు వీడ్కోలు సభలో పాల్గొన్నారు. మొదట మహేందర్ రెడ్డికి అకాడమి తరపున అశ్వారోహులైన అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన గౌరవార్థం పెరేడ్ నిర్వహించి కవాతు చేశారు. డిజిపిగా పదవీవిరమణ చేసిన అధికారులకు ఇప్పటివరకు అంబర్‌పేట్‌లోని సిపిఎల్ గ్రౌండ్స్‌లో వీడ్కోలు కార్యక్రమం జరిగేది. అయితే మహేందర్‌రెడ్డికి మాత్రం అకాడమిలో వీడ్కోలు ఇచ్చారు.

ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి తనకు లభించిన వీడ్కోలు కార్యక్రమంలో కొంత ఉద్విగ్నానికి లోనయ్యారు. తాను 36 ఏళ్లుగా పోలీసు శాఖలో అనేక హోదాల్లో పనిచేశానని, తనకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగలేదని అన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం తెలంగాణ పోలీసు శాఖ దేశానికే రోల్‌మాడల్‌గా నిలిచిందని ఆయన అన్నారు. ఇది ఆషా మాషీగా వచ్చింది కాదని, ఎంతో కష్టపడితే వచ్చిన ఘనతగా ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సిఎం కెసిఆర్ ఎంతో ముందు చూపుతో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకుని పోలీసు శాఖకు పెద్దపీట వేయడం వల్ల ఇది సాధ్యమయ్యిందని ఆయన తెలిపారు. కెసిఆర్ చొరవవల్లే పోలీసు శాఖలో భారీగా స ంస్కరణలు చేబట్టామని, దీని వల్ల శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, ఇతర అంశాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. పోలీసు శాఖలో ప్రస్తుతం టెక్నాలజి వాడకం బాగా పెరిగిందని, ఇది నేరగాళ్లు, సంఘ విద్రోహకుల భరతం పట్టేందుకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. పోలీసు శాఖలో అంద రు ఒక నాయకులుగా పనిచేయాలని, ప్రజలకు చేరువ అయ్యేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. గడచిన ఎనిమిదేళ్ల కాలంలో తనకు పోలీసు శాఖలో కీలక పద వులు నిర్వహించేందుకు అవకాశం ఇచ్చిన కెసిఆర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొత్త డిజిపిగా నియమితులైన అంజనీ కుమార్‌కు మహేందర్ రెడ్డి అభినందనలు తెలిపారు.

**మహేందర్‌రెడ్డి నాకు ఆదర్శం: అంజనీకుమార్**

ఇదిలావుండగా ఇదే కార్యక్రమంలో పాల్గొన్న నూతన డిజిపి అంజనీకుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖలో మహేందర్‌రెడ్డి తనకు ఆదర్శమని తెలిపారు. మహేందర్‌రెడ్డితో తాను కొన్నేళ్లపాటు కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. మహేందర్ రెడ్డి లాంటి అధికారులు పోలీసు శాఖలో చాలా అరుదుగా వుంటారని ఆయన కితాబునిచ్చారు. తెలంగాణలో శాంతిభద్రతలు సవ్యంగా వుండడం వెనుక పోలీసు శాఖ అవిరళ కృషి వుంటే, దీనికి పోలీసు శాఖను బలోపేతం చేసిన కెసిఆర్ ముఖ్య కారణమని అంజనీకుమార్ కొని యాడారు. తనకు డిజిపిగా అవకాశం ఇచ్చిన సిఎం కెసిఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# ఎసిబి డిజిగా రవిగుప్తా, హోంశాఖ ముఖ్యకార్యదర్శిగా జితేందర్

- శాంతిభద్రతల అదనపుడిజిగా సంజయ్ జైన్
- రాచకొండ సిపిగా డిఎస్ చౌహాన్ బాధ్యతల స్వీకరణ



ఎసిబి డిజిగా బాధ్యతలు స్వీకరించిన రవి గుప్తా, హోం శాఖ ముఖ్యకార్యదర్శిగా బాధ్యతలు చేబట్టిన జితేందర్, శాంతి భద్రతల అదనపు డిజిగా బాధ్యతలు చేబట్టిన సంజయ్‌కుమార్ జైన్, రాచకొండ కొత్వాల్‌గా బాధ్యతలు చేబట్టిన డిఎస్ చౌహాన్.

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో శనివారం పలువురు సీని యర్ ఐపిఎస్ అధికారులు కొత్త పోస్టింగుల్లో చేరారు. ఇందులో మొదటగా ఎసిబి డిజిపిగా నియమితులైన రవిగుప్తా బాధ్యతలు చేబట్టారు. బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యా లయంలో ఎసిబి చీఫ్ నుంచి ఇంఛార్జి డిజిపిగా బదలీ అయిన అంజనీకుమార్ నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఆయన తరువాత హోంశాఖ ముఖ్యకార్యదర్శిగా జితేందర్ బాధ్య తలు చేబట్టారు. బిఆర్‌కె భవన్ లో సీనియర్ అధికారి రవి గుప్తా నుంచి ఆయన బాధ్య తలు తీసుకున్నారు. అనంతరం జితేందర్ చీఫ్ సెక్రటరీ సోమేశ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. దీని తరువాత పోలీసు శాఖలో అతిముఖ్యమైన శాంతిభద్రతల విభాగం అదనపు డిజిపిగా సంజయ్ కుమార్‌జైన్ బాధ్యతలు స్వీకరించారు. డిజిపి కార్యాలయంలో సీనియర్ ఐపిఎస్ అధికారి జితేందర్ నుంచి ఆయన పదవి స్వీకరించారు. ఇదే సమయంలో రాచకొండ కొత్వాల్‌గా నియమితులైన దేవేంద్రసింగ్‌చౌహాన్ కూడా బాధ్యతలు చేబట్టారు. నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కొత్వాల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహేష్‌భగవత్ నుంచి ఆయన బాధ్యతలు చేబట్టారు.

## అమెరికా జర్నలిస్ట్, మొదటి మహిళా యాంకర్

# బార్బరా వాల్టర్స్ కన్నుమూత



**న్యూయార్క్, డిసెంబరు 31:** అమెరికా సీనియర్ జర్నలిస్ట్, మొదటి మహిళా టివి యాంకర్ బార్బరా వాల్టర్స్(93) మరణిం చారు. ఆమె న్యూయార్క్‌లోని తన స్వగృహంలో శుక్రవారం కన్ను మూశారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీని ఇంటర్వ్యూ చేసిన జర్నలిస్ట్‌గా కూడా ఆమె భారత్‌తో సాన్నిహిత్యం కలిగి ఉన్నారు. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన అనంతరం 1977 లోక్‌సభ ఎన్నికల్లో ఇందిర నేతృత్వంలోని కాంగ్రెస్ ఓటమి పాలైన తర్వాత జరిగిన ఆ ఇంటర్వ్యూ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. బార్బరా 12 ఎమ్మీ అవార్డులు గెలుచు కున్నారు. అమెరికాలో బెస్ట్ టెలివిజన్ పర్సనాల్టీగా న్యూయార్క్ టైమ్స్ నుంచి ప్రశంసలు అందుకున్నారు. మహిళా జర్నలిస్టులకు మార్గదర్శిగా ఆ పత్రిక కొనియాడింది. క్యూబా విప్లవ నేత ఫిడేల్ క్యాస్ట్రో, బ్రిటన్ మాజీ ప్రధాని మార్గరెట్ థాచర్, ఇరాక్ మాజీ అధినేత సద్దాం హుస్సేన్, రష్యా మాజీ అధ్యక్షుడు బోరిస్ ఎల్సిన్‌లాంటి ప్రపంచ ప్రముఖుల్ని ఇంటర్వ్యూ చేసిన ఘనత బార్బరాకు దక్కుతుంది. అంతేగాక రిచర్డ్ నిక్సన్ నుంచి మొదలుకొని అమెరికా అధ్యక్షులందరినీ ఆమె ఇంటర్వ్యూ చేశారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-11

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 31:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 11 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,350పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5250మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,68,463 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,175మంది కోలుకోగా (99.50 శాతం)శనివారం 13 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 64కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 9మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## భారత్ తర్వాత

# కొత్త సంవత్సరంలోకి 43 దేశాలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** కొత్తసంవత్సర వేడుకలు భారత్‌లో శనివారం అర్థరాత్రి దాటినతర్వాతనుంచి ప్రారంభం అవుతుంటే ప్రపంచంలోని కొన్ని దేశాల్లో ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. వాస్తవానికి ప్రతి ఏటా సమోవా ద్వీపం అందరికంటే కొత్త ఏడాదిని ముందే ఆహ్వానించేది. కానీ ఈ ఏడాది టైమ్‌జోన్‌ను మార్చుకోవడంతో కొంత ఆలస్యంగా కొత్త ఏడాదిలోకి వచ్చారు. ఈ ఏడాది కొత్త సంవత్సరంలోకి మొదటగా కిరిబాటి ద్వీపదేశం ప్రవేశించింది. దేశంలో నూతన సంవత్సర వేడుకలు జోష్ నిండిపోయింది. పసిఫిక్ మహాసముద్రంలోని కిరిబాటి దీవులు ఇపుడు అంతర్జాతీయంగా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. న్యూజిలాండ్ వాసులు కూడా కొత్త ఏడాదిలోప్రవేశించారు. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 4.30



గంటలకు ఆదేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. కివీస్‌ప్రజలు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఆక్లాండ్ స్కైటవర్ వద్ద న్యూ ఇయర్ వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఆస్ట్రేలియాలో భారత్‌కంటే ఐదున్నరగంటలముందే నూతన సంవత్సరం మొదలయింది. సూర్యోగయ భూమిగా పేరున్న జపాన్‌లో కూడా మూడున్నరగంటలు ముందే 2023లోకి ప్రవేశించింది. ఇదే టైమ్‌కి దక్షిణకొరియా, ఉత్తరకొరియా దేశాలు కొత్తఏడాదిలోకి వచ్చాయి. భారత్‌కు పొరుగుదేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాలముందు కొత్త సంవత్సరంలోకి వస్తున్నాయి.

ఇక సమోవాలో నూతన వేడుకలు ప్రారంభం అయిన ఎనిమిదిన్నర గంటలకు మనం 2023లోకి ప్రవేశిస్తున్నాం. అదే సమయానికి భారత్‌తోపాటు శ్రీలంకలో కూడా జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నరగంటల తర్వాత అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలోజర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపాదేశాలు కాంగో, అంగోలా, కామెరూన్‌లాంటి ఆఫ్రికా దేశాలు కూడా ఉన్నాయి. ఇక భారత్ తర్వాత ఐదున్నరగంటలకు ఇంగ్లండ్‌లో కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది. జనవరి ఒకటి ఉదయం 10.30 గంటల సమయంలో అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది.

కొత్తసంవత్సరం చివరిగా వచ్చే ప్రాంతాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు. ఇక రష్యాలో అయితే కొత్త సంవత్సర వేడుకలు రెండుసార్లు నిర్వహిస్తారు. జనవరి ఒకటి కేలండర్‌ప్రకారం, జనవరి 14వ తేదీ పాత జూలియన్ క్యాలెండర్‌ప్రకారం జరుపకుంటారు. జనవరి ఒకటిన కొత్త సంవత్సపరం జరుపుకోనిదేశాల్లో చైనా, సౌదీ అరేబియా, ఇజ్రాయిల్, వియత్నాం దేశాలున్నాయి. ఆదేశాల కేలండర్లప్రకారమే ఇక్కడ కొత్త సంవత్సరాలుప్రారంభం అవుతాయి.




# ఉద్యోగాల నామ సంవత్సరం 2023..

నాగమణీంద్ర పల్లాపు

కొత్త సంవత్సరం 2023 కాస్త నిరుద్యోగుల పాలిట వరంగా మారనుంది. 2023 సంవత్సరం ఉద్యోగాల నామ సంవత్సరంగా కొనసాగనుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ఇప్పటికే పలు నోటిఫికేషన్లు వెలువడ్డాయి. ప్రభుత్వ ఉద్యోగాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లోని నిరుద్యోగులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఇక తెలంగాణలో అయితే ఏకంగా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 నోటిఫికేషన్లు వెలువడ్డాయి. ఇవి కాకుండా ఇతర ఉద్యోగాల భర్తీ కోసం కూడా నోటిఫికేషన్లు వెలువడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలో 80వేల ఉద్యోగాల భర్తీ చేపట్టనున్నట్టు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో అందులో భాగంగానే ఇప్పటికే 17,457 ఉద్యోగాల భర్తీ కోసం 22 నోటిఫికేషన్లను కేవలం టీఎస్‌పీఎస్‌సీ ద్వారానే వెలువడ్డాయి. అవికాకుండా పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నుంచి కూడా ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు వెలువడ్డాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఏ ఏడాదిలో కూడా ఇంత పెద్ద మొత్తంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టిన దాఖలాలు లేవు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిన తెలంగాణ ఉద్యమం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒకే ఏడాది ఇంత పెద్ద మొత్తంలో ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు వెలువడలేదు. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలను నిర్వహించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నప్పటికీ రాష్ట్రంలోని నిరుద్యోగులకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్లను జారీ చేసి 2023ను ఉద్యోగాల నామ సంవత్సరంగా మార్చేసింది. ఇటు తెలంగాణతోపాటు.. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రభుత్వ కొలువుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసి ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు. ఇందుకు సంబంధించి మెయిన్స్‌కు అర్హులైన వారి జాబితాను త్వరలోనే ప్రకటించనున్నారు. ఒక్క డిసెంబర్ నెలలోనే తెలంగాణలోను 17,457 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం 22 నోటిఫికేషన్లను తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) జారీ చేసింది. టీఎస్‌పీఎస్‌సీ ద్వారా కాకుండా పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 16వేలకుపైగా పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేశారు. అలాగే మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా సైతం వేలాది ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేశారు. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా



పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నోటిఫికేషన్‌ను జారీ చేశారు. జనవరి 22న ఇందుకు సంబంధించి ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించనున్నారు. సాధారణ ఎన్నికలకు ముందు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసి తద్వారా ఎన్నికల్లో లబ్ధిపొందడం కోసం రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 503 పోస్టుల భర్తీ కోసం ఇప్పటికే గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసి ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు. ఫలితాలను త్వరలోనే ప్రకటించనున్నారు. ఫలితాల అనంతరం మెయిన్స్ పరీక్షలను నిర్వహించనున్నారు. గ్రూప్-1లో ఇంటర్వ్యూలను తొలగించిన నేపథ్యంలో మెయిన్స్‌లో వచ్చిన ఫలితాల మెరిట్‌ను బట్టి ఉద్యోగాల భర్తీ చేపట్టనున్నారు. ఏప్రిల్‌లో16వేలకు పైగా పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు నోటిఫికేషన్లు వెలువడి ప్రిలిమ్స్ పరీక్షను సైతం నిర్వహించారు. ప్రస్తుతం ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు కొనసాగుతున్నాయి. అవి ముగియగానే మెయిన్స్ పరీక్షల్లను నిర్వహించనున్నారు. డిసెంబర్ 1న టీఎస్‌పీఎస్‌సీ ద్వారా 9168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం గ్రూప్-4 నోటిఫికేషన్ వెలువడింది. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. డిసెంబర్ 29న 783 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను జారీ చేసింది. డిసెంబర్ 30న 1365 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-3 నోటిఫికేషన్‌ను జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గ్రూప్-1, 2, 3 ద్వారా భర్తీ చేసే ఉద్యో గాలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ద్వారా భర్తీ అయ్యే పోస్టులకు ఇంటర్వ్యూలను తొలగిస్తూ నిర్ణయం తీసుకుని ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను సైతం రాష్ట్ర సర్కార్ జారీ చేసింది. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా మెరిట్ లిస్టును ప్రకటిస్తారు. ప్రతిభ ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను కొనసాగిస్తారు. ఇంటర్వ్యూలను తొలగించడంతో ఇంటర్వ్యూల సందర్భంగా జరిగే అక్రమాలు, అవకతవకలు ఉండవని ప్రభుత్వం ప్రకటించింది. వాటిని నివారించడం కోసమే ఇంటర్వ్యూలను రద్దు చేసినట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఏఈఈ పోస్టుల భర్తీ కోసం ఒకసారి 1540 పోస్టులకు, మరోసారి 837 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ డిసెంబర్ 8న 1392 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వివిధ సంక్షేమశాఖల్లో ఖాళీగా ఉన్న 581 హాస్టల్ వార్డెన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఫుడ్‌సేఫ్టీ అధికారులు-24, ఫారెస్ట్ యూనివర్సిటీ ప్రొఫెసర్స్- 27, మహిళా శిశుసంక్షేమ అధికారులు- 23, ఈవోలు(మహిళా సంక్షేమం) - 181, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్- 53, టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్- 175, గ్రౌండ్ వాటర్ గెజిటెడ్ పోస్టులు- 25, పాలిటెక్నిక్ లెక్చరర్లు- 247, డ్రగ్ ఇన్స్‌పెక్టర్లు -18, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్- 185, హార్టీకల్చర్ అధికారులు- 22, ఫిజికల్ డైరక్టర్లు- 128, అగ్రికల్చర్ ఆఫీసర్లు- 148 పోస్టుల భర్తీకి సైతం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్లను జారీ చేసింది.

**ఏపీలో ఉద్యోగాల నోటిపికేషన్లు..**

అటు ఆంధ్రప్రదేశ్‌లో 6511 పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. అలాగే వైద్య, ఆరోగ్య శాఖలో 1507 పోస్టుల భర్తీకి సైతం నోటిఫికేషన్ వెలువడింది. త్వరలో రెండు రాష్ట్రాల్లోనూ మరికొన్ని నోటిఫికేషన్లు వెలువడే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు.. గురుకులాల్లోని ఉపాధ్యాయుల పోస్టులకు నోటిఫికేషన్లు వెలువడాల్సి ఉంది. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు.. గురుకులాలు కలిపి సుమారు 20వేల నుంచి 25 వేల వరకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అవి కాకుండా వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 2100 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు సైతం నోటిఫికేషన్ రావల్సి ఉంది. ఇవి మినహా మిగిలిన అన్ని శాఖల్లోని పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడినట్టే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీకి ఏపీ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. 6100 కానిస్టేబుల్ (3580 సివిల్, 2520 ఏపీఎస్పీ) 411 ఎస్ఐ(315 సివిల్, 96 రిజర్వు) పోస్టుల భర్తీకి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు జనవరి 22న ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించనుండగా.. ఎస్ఐ పోస్టులకు ఫిబ్రవరి 19ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించనున్నారు. అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టు నిర్వహించి అనంతరం మెయిన్‌పరీక్షను నిర్వహించనున్నారు. త్వరలోనే ఏపీలో గ్రూప్-1తోపాటు మరికొన్ని ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. ●

తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖలో ఇప్పటికే జూన్‌లో 969 అసిస్టెంట్ సివిల్ సర్జన్‌న పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్‌ను తెలంగాణ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు జారీ చేసింది. రాత పరీక్ష లేకుండా.. మెరిట్ ప్రకారం వైద్యుల నియామకాన్ని చేపట్టింది. 969 పోస్టులకు గానూ 950 మంది మెరిట్ లిస్టును ప్రకటించగా ఇందులో శనివారం 929 మంది వైద్యులకు వైద్య,ఆరోగ్యశాఖలో సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగా వైద్య, ఆరోగ్య శాఖమంత్రి తన్నీరు హరీష్ రావు అపాయింట్‌మెంట్ ఆర్డర్లను సైతం అందజేశారు. ఇకా రాష్ట్ర వ్యాప్తంగా 5204 స్టాఫ్ నర్స్ పోస్టులభర్తీ కోసం కూడా మెడికల్ హెల్త్



సర్వీసెర్ రిక్రూట్‌మెంట్ బోర్డు శనివారం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. రాష్ట్రంలో వచ్చే ఏడాది కొత్తగా ఏర్పాటు చేయనున్న 9 మెడికల్ కాలేజీల్లో 3,897 పోస్టులను భర్తీ చేసుకోవడానికి అనుమతిస్తూ ఆర్థిక శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో మెడికల్ కాలేజీకి వివిధ కేటగిరీల్లో కలిపి 433 పోస్టులను మంజూరు చేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తరువాత ప్రారంభించిన 12 మెడికల్ కాలేజీలు సహా, కొత్తగా ఏర్పాటు చేయబోయే 9 మెడికల్ కాలేజీల కోసం ఇప్పటి వరకు డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో మొత్తం 15,476 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది.

# ‘హద్దు’ల రగడ..

మహారాష్ట్ర

ఎ.వి.వి ప్రసాద్

సరిహద్దు వివాదాలు ముదిరితే అశాంతిఊసరవెల్లులు పరుగులు పెడతాయనడానికి కర్ణాటక-మహారాష్ట్ర నడుమ తలెత్తిన తాజావివాదమే ఉదాహరణ. సరిహద్దుల్లో ఉన్న గ్రామాలు తమవంటే తమవని ఇన్నాళ్ల కిచులాడుకొంటున్నాయి. ఇప్పుడు ఓ అడుగు ముందుకు వేసి వాటిపై చట్టపరంగా తేల్చుకోవడానికి ఇరు రాష్ట్రాలు సిద్ధపడడంతో చిచ్చు మరింతగా రాజుకొంటోంది. రెండూ బిజెపిరాష్ట్రాలే కావడం గమనించవలసిన అంశం.గత మంగళవారం (20,డిసెంబరు) మహారాష్ట్ర అసెంబ్లీ ఓ కీలకతీర్మానానికి ఆమోదముద్ర వేసింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ఒక తీర్మానం ప్రవేశపెడుతూ బెల్గాం, బీదర్ సహా మరాఠీ మాట్లాడే 865గ్రామాల్లోని ప్రతి అంగుళం మహారాష్ట్రకే చెందుతుందన్నారు. ఆ వెంటనే షిండే ప్రకటన కర్ణాటకలో అగ్గిని రాజేసింది.సిఎం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కొద్ది చర్చ జరిగినతర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. బెల్గాం, కార్వార్, బీదర్, నిపానీ, ఖాల్కీ మరికొన్ని గ్రామాల్లోని ప్రతిఅంగుళం మహారాష్ట్రకే చెందుతుందన్నది ఆయన వాదం. అవసరమైతే సుప్రీంకోర్టులోనూ పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. వచ్చే సంవత్సరం కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలు జరుగనుండడంతో,ఈ వివాదంపై ఆ ప్రభుత్వం కూడా తీవ్రంగానే స్పందించింది.తమ భూభాగం నుంచి ఒక్కఅంగుళం కూడా తాము వదులుకొనబోమనీ, తాముకూడా అవసరమైతే సుప్రీంకోర్టుకు వెడతామనీ కర్ణాటక ముఖ్యమంత్రి బొమ్మయ్ సవాల్ విసరడంతో ఇప్పుడు ఈ వ్యవహారం బిజెపి అధిష్ఠానానికి పెద్ద సమస్యగా మారింది. సరిహద్దుల విషయంలో మహారాష్ట్ర అనవసర వివాదం సృష్టిస్తున్నదనే అభిప్రాయం కూడా వినబడుతోంది. మహారాష్ట్ర ప్రభుత్వం తీర్మానం ఆమోదించడానికి కొద్దిరోజుల ముందు కర్ణాటక ప్రభుత్వం కూడా ఒక తీర్మానం ఆమోదించింది. రెండురాష్ట్రాల మధ్యగల వివాదాలకు ఒకపరిష్కారం కనుగొనడంకోసం ఆమధ్య ఉభయ రాష్ట్రాల మంత్రుల బృందాన్నికూడా ఏర్పాటు చేశారు. అయితే ఆ బృందం నుంచి ఎటువంటి పరిష్కారం ఇంకా లభించకుండానే మహారాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఇలాంటి తీర్మానం ఆమోదించడమేమిటని అంతా విమర్శిస్తున్నారు.దీనికి పదిరోజుల ముందు బొమ్మయ్ నాయకత్వంలోని ప్రతినిధి బృందం,షిండే నాయకత్వంలోని ప్రతి నిధిబృందం ఢిల్లీవెళ్లి అమిత్‌షాతో చర్చలు జరిపారు.దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సరిహద్దు వివా దంపై సుప్రీంకోర్టు తుదిఅభిప్రాయం చెప్పేదాకా ఎటువంటి వివాదంరగల్చకూడదని ఆ సమావేశంలో ఇద్దరు ముఖ్యమంత్రులు ఏకాభిప్రాయానికి కూడా వచ్చారు.కానీ అంతలోనే మహారాష్ట్ర అసెంబ్లీ ఈ విధమైన తీర్మానం ఆమోదించడంపై కర్ణాటక రగిలిపోతోంది.నిజానికి కర్ణాటక,మహారాష్ట్రల నడుమ సరిహద్దు వివాదం కొత్తదేమీకాదు.1957 నుంచి రగులుతూనేఉంది. భాషా ప్రయుక్త రాష్ట్రాల విభజన సమయంలోనే ఈవివాదం కూడా మొదలయింది.ఇటువంటి వివాదం మరికొన్ని రాష్ట్రాల మధ్య కూడాఉంది. ఎన్నిదశాబ్దాలు గడచినా వివాదాలను పరిష్కరించకపోవడం కూడా మంచిది కాదు.రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సమయంలో బెల్లావి సహ మరాఠీ మాట్లాడేప్రాంతాలను పూర్వపు బొంబాయి ప్రెసిడెన్సీలో భాగమైన కర్ణాటకలో చేర్చడంపై మహారాష్ట్ర పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేస్తూనే ఉంది. ఇటువంటివివాదమే అసోం-మిజోరం రాష్ట్రాల మధ్యకూడా ఉంది. రెండు రాష్ట్రాల సాయుధబలగాలు కాల్పుల వరకువెళ్లడం, కొందరు పోలీసులు ప్రాణాలు అర్పించడం ఆమధ్య తీవ్రసంచలనం సృష్టించింది. అసోం- మేఘాలయ మధ్యకూడా అటువంటి పరిస్థితే నెలకొనిఉంది.ఈ రెండురాష్ట్రాల మధ్యదాదాపు డజను ప్రాంతాల్లో సరిహద్దు వివాదాలు నెలకొని ఉన్నాయి. తక్కువ వివాదం గల ఆరు సరిహద్దు ప్రాంతాలపై తొలుత ఒక పరిష్కారానికి రావాలని ఇద్దరు ముఖ్యమంత్రులు ఏకాభిప్రాయానికి వచ్చారుగాని, ఆచరణలో మాత్రం అడుగుముందుకు పడనిపరిస్థితే ఉంది. అటువంటివే అసోం-నాగాలాండ్, అసోం-అరుణాచల్‌ప్రదేశ్ వివాదాలు కూడా. ఈశాన్య రాష్ట్రాల పునర్విభజన జరిగిన సందర్భంలో తలెత్తిన ఈ సరిహద్దు వివాదాలను తమ రాజకీయ అవసరాలకోసం నేతలు పరిష్కరించకపోవడంతో ఆరాష్ట్రాల మధ్య చిచ్చురగులుతూనే ఉంది. లడక్, జమ్ముకాశ్మీర్ మధ్య కూడా ఇటువంటి వివాదమే ప్రస్తుతం నడుస్తోంది. ముస్లింలు అధికంగా ఉన్న కార్గిల్ జిల్లాను లడఖ్‌లో కలపడాన్ని వ్యతిరేకిస్తూ, తమ జిల్లాను జమ్ము-కాశ్మీర్‌లోనే ఉంచాలనే డిమాండ్‌తో స్థానికులు చాలాకాలం నుంచే ఆందోళన సాగిస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్-హర్యానా మధ్య రగులుతున్న వివాదం కూడా అటువంటిదే. ఒడిశా-జార్ఖండ్, ఒడిశా-పశ్చిమబెంగాల్ మధ్యకూడా చాలా కాలం నుంచి సరిహద్దు వివాదాలు రగులుతూనే ఉన్నాయి. ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలోగల మూడు గ్రామాలుతమవేనంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఎన్నికలు నిర్వహించడంకూడా ఈమధ్య తీవ్రవివాదాస్పదమైంది. ఇలా దాదాపు అన్నిరాష్ట్రాలు ఇటువంటి సరిహద్దు వివాదాలతోనే నలిగిపో తున్నాయి.ఇటువంటి సమయంలో మహారాష్ట్ర ప్రభుత్వం పాతవివాదాన్ని తిరగదోడుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడంతో ఉభయరాష్ట్రాలమధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. మహారాష్ట్రకు చెందిన ట్రక్కులపై కర్ణాటకలో దాడులు, కర్ణాటక ప్రభుత్వ బస్సులపై మహారాష్ట్రలో దాడులు జరుగుతుండడంతో సరిహద్దు సమస్య ఉభయరాష్ట్రాల మధ్య శాంతిభద్రతల సమ స్యగా కూడామారుతోంది. ఇది మరింత ప్రమాదకరం. ఉభయరాష్ట్రాల మంత్రుల బృందంగాని,కేంద్రంగాని తక్షణమే దీనికి సరైనపరిష్కారం కనుగొనవలసిఉంది.రెండు బిజెపి రాష్ట్రాల మధ్య ఇలాంటి ఉద్రిక్తతలు చెలరేగడం ఎంతైనా విచారకరం. కేంద్రం తొలుత దీనిపై దృష్టి సారించాలి. ●



ఏక్‌నాథ్‌షిండే

# జీవితకాలం జైలులోనే ‘సూకీ’!

మైన్మార్

గన్ని మోహన్

ఆగ్నేయాసియాలోని కీలకమైన దేశం ఇపుడు మిలిటరీ పాలనలో మగ్గిపోతోంది. సరిగ్గా ఏడాదిక్రితం చేపట్టిన ఈ మిలిటరీ ప్రభుత్వానికి మిన్ ఆంగ్ హ్లాంగ్ తానే సర్వసైన్యాధిపతిగాను, దేశాధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. ప్రజాస్వామ్య హక్కుల నేతలు, ప్రజాస్వామ్య ఉద్యమాలు నడిపిన నేతలు కార్యకర్తలను జైళ్లకు తరలించారు. కొందరి ఆచూకీ అయితే ఇప్పటికీ తెలియనిపరిస్థితి నెలకొంది. మూడుదశాబ్దాల క్రితం వరకూ బర్మా దేశంగా పిలువబడే ఈ దేశం ఇపుడు మైన్మార్‌గా మారినసంగతి తెలిసిందే. మైన్మార్‌లో సైనిక తిరుగుబాట్లు అనేవి నిత్యకృత్యంగా మారాయి. ప్రజలు ఈ వాతావరణానికి కూడా అలవాటుపడిపోయారు. తరచూ దాడులు, గత ప్రభుత్వంలోని మంత్రులు, ఉన్నతాధికారులు, సైనిక తిరుగుబాటును విమర్శించిన వారిని అణిచివేస్తూ తనదే నిజమైన పాలనగా చెప్పుకుంటున్న మిన్‌ఆంగ్ హ్లాంగ్ ప్రపంచ దేశాల హెచ్చరికలను సైతం బేఖాతరు చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి, ఆగ్నేయాసియా దేశాల కూటమి హెచ్చరికలు సైతం పెడచెవినపెట్టారు. ఇది మాదేశం అంతరంగిక వ్యవహారమని బయటి శక్తుల జోక్యం సహించబోమని చెపుతూ తన మిలిటరీ పాలనను మరింత కఠినంగా అమలు చేసుకుంటూ పోతున్నారు. అంతకఠినంగా వ్యవహరిస్తున్నా ఈ మిలిటరీ నేతకు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ నేత, సుదీర్ఘకాలంపాటు అహింసామార్గంలో ఉద్యమం నిర్వహించిన ఆంగ్‌సాంగ్ సూకీ అంటే ఇప్పటికీ భయమే. అందువల్లనే ఆమెను నిరంతరం జైలులోనే ఉంచేవిధంగా ఆమెపై కేసులు బనాయిస్తున్నారు. ఇప్పటికే జైలుశిక్షను అనుభవిస్తున్న సూకీని మరింత సుదీర్ఘకాలం జైలులోనే ఉంచేవిధంగా మరికొన్ని కేసుల్లో జైలుశిక్ష తీర్పులను తాజాగా ఈ మిలిటరీ ప్రభుత్వం వెలువరించింది. వాకీ టాకీలు సొంతానికి వాడుకున్నారని, కొవిడ్ నిబంధనలు ఉల్లంఘించారని, అన్నింటికంటే భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారని మిలిటరీ పాలకులు అమెపై అభియోగాలు నమోదు చేసారు. ఏకపక్ష విచారణలతో జనావాసాలకు దూరంగా ఉండే దుర్భేద్యమైన కారాగారాలకు తరలించారు. ఈవారంలోనే సూకీ అవినీతికి పాల్పడ్డారని విచారణచేసి ఆమెను ఏడేళ్లపాటు జైలుశిక్ష విధించారు. ఇప్పటివరకూ సూకీపై నమోదయిన కేసులు విచారణను పరిశీలిస్తే ఆమె మొత్తం 33 ఏళ్లపాటు జైలులోనే గడపాల్సి ఉంటుంది. ఇవన్నీ రాజకీయంగా ఆమెపై కుట్రపూరితంగానూ కక్షతోను నమోదుచేసినవేనని పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అవుతున్నా, ప్రపంచదేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నా మైన్మార్ జుంటా ఇవేమీ లక్ష్యపెట్టకుండా భవిష్యత్తు మిలిటరీ ప్రభుత్వానికి గండంలేకుండా హక్కులనేతలందరినీ జైళ్ల పాలుచేస్తున్నది. అక్రమంగా దిగుమతులు చేసుని వాకీటాకీలు తనవద్ద ఉంచుకున్నారని, కరోనా నిబంధనలు ఉల్లంఘించారని, అధికార రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించారని, దేశద్రోహానికి పాల్పడ్డారని, ఎన్నికల్లో మోసాలకు తెరలేపారని ఇలా ఒకటికాదు అందుబాటులో ఉన్న అన్ని చట్టాలప్రకారం అమెపై అభియోగాలు నమోదుచేసారు. అంతకుముందు ఆమెపై వేసిన జైలుశిక్షలు పరికిస్తే మొత్తం 26 ఏళ్లపాటు కఠిన కారాగారంలోనే ఆమె మగ్గిపోవాల్సి ఉంటుంది. వీటన్నింటినీ చూస్తుంటే రాజకీయాల నుంచే సూకీని తెరమరుగు చేయాలన్న ఏకైకలక్ష్యంతో మైన్మార్ జుంటా ఈ దుర్నీతికి పాల్పడుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అంతేకాకుండా తన ప్రభుత్వంలోని కేబినెట్ మంత్రి హెలికాప్టర్ నిర్వహణకు ప్రభుత్వ నిధులు వాడారన్న ఆరోపణలతో ఆమెపై అవినీతి అభియోగాలను కూడా మోపారు. రాజధాని నాయ్‌పైథాకు దూరంగా ఉన్న జైలులోనే విచారణ గదిని ఏర్పాటుచేసి అక్కడే విచారణలు కొనసాగిస్తున్నారు. ఆమెపై నమోదు చేసిన ప్రతి అభియోగానికి మూడేళ్ల చొప్పున జైలుశిక్షను విధించారు. హెలికాప్టర్ కొనుగోలు కేసులో ఆమె మాజీ కేబినెట్ సభ్యుడు మ్యింట్‌కు సైతం ఇదే శిక్షను విధించారు. ప్రభుత్వ హెలికాప్టరు కొనుగోలులో ఖజానాకు 11 మిలియన్ డాలర్ల నష్టం కలిగించారని ఇందుకు కేబినెట్ మంత్రి కూడా బాధ్యుడేనని మిలిటరీ కోర్టు నిర్ణయించింది. హెలికాప్టర్ అద్దెరూపంలో భారీ మొత్తం చెల్లించి దేశ ఖజానాకు 3.5 మిలియన్ డాలర్లు నష్టం తెచ్చారని మరోనేరం ఆమెపై నమోదు చేసి ఇద్దరికీ జైలుశిక్షలు అమలు చేసారు. 1989 నుంచి 2010 వరకూ సుమారు 15ఏళ్లపాటు ఆంగ్‌సాన్ జైలుశిక్షను అనుభవించారు. మైన్మార్ మిలిటరీ అణిచివేత పాలనను వ్యతిరేకిస్తూ నిర్వహించిన అహింసా ఉద్యమంలో ఆమె కీలకంగా నిలిచారు. అందువల్లనే ఆమెను నోబెల్ శాంతి పురస్కారం కూడా వరించింది. ఇదిలా ఉంటే మిలిటరీ పాలన మొదలయిన ఏడాదిలోనే 2685 మంది పౌరులు హత్యకు గురికాగా మరో 16,651 మందిని సైనిక అధికారులు అరెస్టులు చేసారు. ఐక్యరాజ్య సమితి ప్రత్యేక తీర్మానంచేసి మైన్మార్‌ప్రభుత్వం తీరు మార్చుకోవాలని హెచ్చరికలు జారీచేసినా జుంటా అధ్యక్షుడు మిన్‌ఆంగ్ హ్లాయిన్ తీరుమాత్రం మారటం లేదు. ఓవైపునుంచి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, యూరోపియన్ కూటమి దేశాలు మైన్మార్‌లో సైనిక ప్రభుత్వ చర్యలను నిలిపివేయాలని హెచ్చరిస్తున్నా కూడా హ్లాయిన్ ధోరణిలో మార్పులేదు. భవిష్యత్తులో తనకు ముప్పులేకుండా,తన పదవీకాంక్షకు తిరుగులేకుండా మార్చుకునేందుకు సూకీ వంటి నేతలను మరింతకాలం జైళ్లకే పరిమితంచేసినా ఆశ్చర్యపోనవసరంలేదు. మైన్మార్‌లో నెలకొన్న పరిస్థితులు రాను రాను మరింత జటిలం కాకముందే అంతర్జాతీయ సంస్థలు మేల్కొనకపోతే ఇరుగుపొరుగుదేశాలకుసైతం ఈ జాఢ్యం వ్యాపించే ప్రమాదం లేకపోలేదు. ●



ఆంగ్‌సాన్‌సూకీ

# జ్ఞాపకంగా మారుతున్న గతం-వర్తమానానికి పాఠం



సుంకవల్లి సత్తిరాజు

ఏడాది పొడవునా ఎన్నో ఒడిదుడుకులను అనుభవించిన జనవాహిని ఆశల పల్లకీని మోసుకొస్తున్న నూతన సంవత్సరం కోసం ఎదురుచూస్తూ, నూతన సంవత్సరంలో ఏదో మంచి జరగాలని, తమ జీవితాల్లో అద్భుతాలు చోటు చేసుకోవాలని కోటి ఆశల మధ్య ఊహల ఉయ్యాలలో ఊరేగుతూ కొత్త సంవత్సరానికి ఎదురేగి, స్వాగతించే తరుణం రానేవచ్చింది. కాలచక్రంలో మరోఏడాది కరిగిపోయింది.కొత్త చిగురు తొడుక్కుని, క్రొంగొత్తగా మన ముందుకు అడుగిడిన నూతన సంవత్సరం మన ఊహలను, ఆశలను వాస్తవం చేయాలని ఆశించడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదు. ఎన్నో అనుభవాలను మనకు మిగిల్చి, ఎన్నో జ్ఞాపకాలను మన కందించి, మధురమైన అనుభూతులతోపాటు, చేదు అనుభవాలను సైతం చవిచూపించిన పాత సంవత్సరం పాతబడిపోయింది. కాలం క్రొంగొత్త రూపంలో నూతన సంవత్సరాన్ని మన దరికి చేర్చి,పాత సంవత్సరాన్ని ఒక జ్ఞాపక శకలంగా మిగిల్చి, దర్జాగా కదలిపోతున్నది. కాలచక్రం ఎవరికోసమో క్షణమాత్రం కూడా ఆగదు.కలిమి లేములు, సుఖదుఃఖాలు, ఉత్థాన పతనాలు, జనన మరణాలు ఈ జగతిలో నిరంతరప్రక్రియలు. ఉచ్ఛ్వాసనిశ్వాసాలు గతులుతప్పినా, జనన మరణాల కాలాల్లో జాగు జరిగినా జరగవచ్చు. మానవ స్థితులు గతులు తప్పవచ్చు. బండ్లు ఓడలు కావచ్చు. సుఖదుఃఖాల సరళి మారవచ్చు. ఆర్థిక స్థితిగతులు తలకిందులు కావచ్చు. ధనికుడు బికారి కావచ్చు. భిక్షగాడు కోటీశ్వరుడు కావచ్చు. సిరుల వాన కురిసి నడమంత్రపు సిరి నట్టింట నడయాడవచ్చు. ఒంటిచేత్తో భూమండలాన్ని శాసించేవారు చివరికి సర్వం కోల్పోయి, చిత్తుకాగితంలా ఆవలకు నెట్టివేయబడవచ్చు. సూర్యోదయాన్ని కరిమబ్బులు కమ్మేసి, కానరాకుండా చేయవచ్చు. గ్రహణకాలం సూర్యకాంతిని కప్పేయవచ్చు.చంద్రోదయాన్ని కానరానీయకుండా చేయవచ్చు. కుడి ఎడమైనా, పరిస్థితులు తలకిందులైనా న్యాయం అన్యాయమైనా, సత్యాసత్యాలు దారితప్పినా, లిప్తపాటు విరామమెరుగక తనధర్మం తాను నిర్వర్తిస్తున్న కాలధర్మ చక్రం నిష్పక్షపాతమైనది.కాలానికి కళ్లెం వేయాలని ప్రయత్నించి చివరికి కాలగర్భంలో కలిసిపోతున్న మానవుడు తన ఆధిక్యతా భావాన్ని మాత్రం విడనాడడం లేదు.కలకాలం బతకాలనే కోరికతో కఠిన మనస్కులై, స్వార్థంతో చెలరేగి, సాటి మనుష లను కనీసం మనుషులుగా గుర్తించలేని అమానుషత్వం ప్రబలిన నేపథ్యంలో నూతన సంవత్సరం ఎన్నో ఆశలతో, ఆశయాలతో మన కర్తవ్యాన్ని గుర్తుచేస్తున్నది. ఆధునిక సాంకేతిక ప్రభావంవలన దేశాల మధ్య ఎల్లలు చెరిగిపోయాయి. ప్రపంచం మన అరచేతిలో ఇమిడిపోయేటంత చిన్నగా తయారైనది. ఆధునిక ప్రయాణ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఇదే సందర్భంలో మానవజాతి తన లక్షణాలను నెమ్మదిగా వదిలేస్తున్న ప్రమాద ఘంటికలు మారుమ్రోగుతున్నాయి.యాంత్రిక యుగంలో మానవ సంబంధాలకు విలువ లేకుండాపోయింది. మానవ సం బంధాలు చరవాణికే అంకితమైపోయాయి. సాంకేతిక విప్లవం ఫలితంగా మనుషుల మనసుల మధ్య దూరం పెరిగిపోయింది. సమాజంలో స్వార్థపూరితమైన వాతావరణం నెలకొన్నది. సంపా దనకే గాని సంబంధాలకు విలువలేని పెడధోరణులు పెరిగిపో యాయి.నైతిక పతనం అత్యంత వేగవంతమై, మానవ సంస్కృతి నశించి, దానవ ప్రవృత్తి ప్రబలమైపోతున్నది.నరత్వం మృగత్వంగా పరివర్తన చెందుతున్నది. రక్తసంబంధాల మధ్యరక్తపాతం జరుగుతున్నది. మానవత్వం కేవలం మాటలకే పరిమితమైన క్రమంలో మనుషుల మాటలకు, చేష్టలకు పొంతన లేకుండాపోయింది. మంచితనం అసమర్థతగా మారిపోయింది. సంపాదనకు ప్రాముఖ్యత పెరిగింది.నోట్ల కట్టలకున్న విలువ నోటి మాటకు లేకుండాపోయింది.స్వార్థం పరాకాష్ఠకు చేరింది. అవినీతి ప్రపంచమంతా ఒక వటవిషవృక్షంలా విస్తరించింది. కుట్రలు, కుయుక్తులతో మనిషిని మనిషే చంపుకుతినే నాగరికతకు బీజం పడింది. అరాచకాలకు హద్దులేకుండాపోతున్నది. కాఠిన్యభావాలు కారుణ్య



దహనానికి నిచ్చెనలు వేస్తున్నాయి.చిరుమొగ్గలను సైతం చిదిమేసే మృగత్వం మనిషిలో వికృతరూపం ధరించింది.నరరూప మృగాల కామాగ్నిలో దహనమయ్యే అతివల ఆర్తనాదాలు శూన్యాకాశంలో నిశ్శబ్ద తరంగాలై అదృశ్యమవుతున్నాయి. మనిషికి మనిషే శత్రువుగా పరిణమించిన దుస్థితి దాపురించిన తరుణంలో మానవ సంబంధాల పునరుద్ధరణకై నడుం బిగించవలసిన తరుణం తరుముకొస్తున్నది. అంతరిస్తున్న మానవ సమాజంలో ఆడపాదడపా అంకురించే మానవత్వాన్ని సైతం అణగద్రొక్కే, దుష్టశక్తులను దునుమాడే సాహసికుల కోసం సమాజం ఎదురుచూస్తున్నది. దైవంపై మమకారం పెరిగినా, మానవ నైజం మాత్రం వికృతంగానే తయారవుతున్నది. దుష్ట ప్రవృత్తి వేయితలల రూపం ధరిస్తున్నది.మంచి చెడుల విచక్షణ నశించింది. మానవత్వం అల్లంత దూరంలో నిలబడి,సాగర కెరటంలా హఠాత్తుగా మన పాదాలను తాకి ముద్దాడితే, ముద్దాడిన కెరటాన్ని వద్దని వదిలేసి రాకాసి కెరటాన్ని రారమ్మని స్వాగతించి మృత్యు సుడిగుండంలోకి ఇరుక్కుపోయి మింగేసే మృత్యువు నీడలో సేదతీరాలనుకోవడం మన పొరపాటు. గ్రహపాటు. సకల అవలక్షణాలతో, అష్టవంకరలతో నైతిక పతనంవైపు పరుగులు పెడుతున్న మానవ జాతికి పట్టిన గ్రహణం వీడేదెప్పుడు? మనిషి మనిషిగా జీవించే అలనాటి రోజులు ఇలలో పునరావృతం కాగలవా? ప్రపంచంలో ఎన్నో సంఘటనలు పాత సంవత్సరంలో చోటుచేసుకున్నాయి. ప్రపం చంలో పలుదేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. పేద దేశాలు మరింత పేదరికంలోకి నెట్టబడ్డాయి. రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం పలుదేశాల ఆర్థికవ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తున్నది. చమురు ధరలు ఆకాశాన్నంటుతు న్నాయి. చాలాదేశాలు ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. శ్రీలంక వంటి దేశాలు ఆర్థికంగా చితికిపోయాయి. యు.కెలో ఆర్థికపతనం వలన పాలకుల కంటికి కునుకు రావడం లేదు. ప్రధానులు మారినా బ్రిటన్ ప్రజల ఆగ్రహావేశాలు చల్లారడం లేదు. ఉక్రెయిన్ సుదీర్ఘ యుద్ధపటిమ రష్యాను తికమక పెడుతున్నా, ఈ యుద్ధంలో విపరీతంగా నష్టపోతున్నది ఉక్రెయిన్ ప్రజలు అన్న సంగతి మరవరాదు. ఉక్రెయిన్ మిత్ర రాజ్యాలు ఆ దేశానికి ఆయుధాలను సరఫరా చేస్తూ మరికొంత కాలం యుద్ధాన్ని కొనసాగించవచ్చునేమో కాని, యుద్ధ ప్రభావం వలన కలిగిన నష్టాన్ని భర్తీ చేయలేవు. ఇక భారత్ విషయాని కొస్తే చైనా, భారత్‌ల మధ్య అప్పుడప్పుడూ యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి.యుద్ధాల వలన కలిగే నష్టాలను చైనా ఇంకా గ్రహించకపోవడం దురదృష్టకరం. ఒకవైపు ఆర్థిక సంక్షోభం, మరోవైపు రష్యా, ఉక్రెయిన్ల మధ్య కొనసాగుతున్న యుద్ధం వలన ఏర్పడిన ఆర్థికసంక్షోభం. మరోవైపు కొవిడ్ కొత్త వేరియంట్‌తో ప్రపంచం అతలాకుతలమవుతుంటే, ఇంకా ఇతర దేశాలపై కయ్యానికి కాలుదువ్వే సాహసానికి ఒడిగట్టే దేశాలు ప్రపంచం హర్షించని దుర్నీతికి ఇకనైనా స్వస్తి చెప్పాలి. ఇక ఆర్థికపరమైన అంశాల విషయంలో భారతదేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఐదవస్థానం ఆక్రమించినట్టు కొన్ని వార్తలు వెలువడ్డాయి. ఇది హర్షదాయకమైన విషయం. ఏదిఏమైనప్పటికీ ప్రపంచ ప్రజలంతా గత కొద్ది సంవత్సరాలుగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారు. నూతన సంవత్సరంలోనైనా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి.యుద్ధాలు, ఉగ్రవాదం ప్రపంచ శాంతికి విఘాతం. పెరుగుతున్న జనాభాకు విద్య, వైద్యం, ఆరోగ్యం, పరిశుభ్రమైన తాగునీరు, గృహవసతులు, ఉపాధి అవకాశాలు, శాంతి సుస్థిరతలను కల్పించడమే అన్నిదేశాల లక్ష్యం కావాలి. నూతన సంవత్సరంలో ఈ లక్ష్యాల సాధనలో ముందడుగు పడాలి. కొత్తనీరొచ్చి పాత నీటిని పారద్రోలిన చందంగా పాత సంవత్సరం కాలగర్భంలో ఒదిగిపోయి, నూతన సంవత్సరానికి దారి చూపిస్తున్నది. ప్రపంచంలో ఎవరూ ఆకలితో అలమటించరాదు. కొవిడ్ లాంటి మహమ్మారులతో అంతరించకూడదు. తూరుపు రేఖలు విచ్చుకుని, భూమాతకు శుభోదయం పలికే నూతనసంవత్సరం సకల జగతికి శుభారంభం కావాలి. సకల రంగాలు అభివృద్ధి సాధించాలి. ఆర్థిక అంతరాలు మానవ అంతరంగాన్ని శాసించకూడదు. అందరూ సమాజహితం ఆకాంక్షించాలి. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం మూర్ఖత్వం, పైశాచికత్వం వంటి భావజాలం విడిచిపెట్టి, స్వార్థచింతన తగ్గించుకుని అవినీతి రహితమైన ప్రపంచంకోసం పాటుపడదాం.నూతన సంవత్సరం నూతన శకానికి నాందీ ప్రస్తావన కావాలని ఆశిద్దాం. ●



## ఢిల్లీలో మరోసారి వర్క్ ఫ్రమ్ హోం!

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** దేశ రాజధాని ఢిల్లీ ప్రజలను వాయు కాలుష్యం బెంబేలెత్తిస్తోంది. గాలి నాణ్యత భారీగా క్షీణించింది. వాయు కాలుష్యం తీవ్రతతో దగ్గు,జలుబు, అనారోగ్య సమస్యలతో ప్రజలు బాధపడు తున్నారు. ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 399కి చేరింది. పరిస్థితి ఇలానే కొనసాగితే ఏక్యూఐ తీవ్రమైన కాలుష్య కేటగిరిలోకి పోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ సబ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించింది. ఇందులోకీలక నిర్ణయాలు తీసుకుంది. వాయు కాలుష్యం మరింత పెరిగే అవకాశం ఉన్న కారణంగా భవన నిర్మాణం, కూల్చివేత, పారిశ్రామిక పనులు నిలిపివేస్తూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే ప్రజలు వర్క్ ఫ్రమ్ హోం చేయాలని లేదా కార్ పూల్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని ఢిల్లీ అధికారులు సూచించారు.



## సిబిఎస్ఇ 12 పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 31:** సిబిఎస్ఇ 12వ తరగతి పరీక్షల విషయంలో స్వల్ప మార్పు చేసినట్లు బోర్డు వెల్లడించింది. ఏప్రిల్ 4న జరగాల్సిన పరీక్షలను మార్చి 27న నిర్వహిస్తామని తెలిపింది. ఈమేరకు సవరించిన షెడ్యూల్‌ను తాజాగా విడుదల చేసింది. కేవలం ఒకరోజు జరిగే పరీక్షల తేదీలో మాత్రమే మార్పు జరిగిందని బోర్డు పేర్కొంది. 12వ తరగతి మిగతా పరీక్షలు, 10వ తరగతి పరీక్షలు ఈ నెల 29న ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని స్పష్టం చేసింది. సిబిఎస్ఇ పదో తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15న మొదలై మార్చి 21 వరకు కొనసాగనుండగా, 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15న మొదలై ఏప్రిల్ 5న ముగియనున్నాయి. ఈ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 10..30 సమయానికి మొదలవుతాయని బోర్డు తెలిపింది.

## అమిత్‌షాతో హార్దిక్ పాండ్యా భేటీ

### తోడుగా వెళ్లిన సోదరుడు కృనాల్ పాండ్యా



**న్యూఢిల్లీ, డిసెంబర్ 31:** భారత క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, ఆయన సోదరుడు క్రునాల్ పాండ్యాలు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో నూతన సంవత్సరం సందర్భంగా శనివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. భేటీ అనంతరం షాతో ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అమిత్‌షా తమను ఇంటికి ఆహ్వానించినందుకు పాండ్యా సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీలంకతో జరిగే టి 20 సిరీస్‌కు హార్దిక్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వీరు భేటీ కావడం గమనార్హం. 'మీతో విలువైన సమయాన్ని గడిపేందుకు ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు. మిమ్మల్ని కలవడం గౌరవంగా భావిస్తున్నాం' అంటూ సోషల్ మీడియాలో హార్దిక్ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్‌గా మారాయి. పాండ్యాల స్వస్థలం గుజరాత్ కావడంతోనే అమిత్‌షా వారితో ప్రత్యేకంగా భేటీ అయ్యారంటూ పలువురు కామెంట్స్ పోస్ట్ చేశారు. ప్రస్తుతం హార్దిక్, క్రునాల్ పాండ్యాలు విశ్రాంతి తీసుకుంటున్నారు. డిసెంబర్‌లో బంగ్లాదేశ్ టూర్‌కు హార్దిక్ వెళ్లకుండా విశ్రాంతి తీసుకున్నారు. క్రునాల్ చివరిసారిగా నవంబర్‌లో విజయ్ హజారే ట్రోఫీలో బరోడా తరఫున ఆడారు. ఇటీవల భారత టి 20 జట్టుకు హార్దిక్ కెప్టెన్‌గా ఎన్నికయ్యారు. నూతన సంవత్సరం శ్రీలంకతో జరగనున్న 3 మ్యాచ్‌ల టి 20 సిరీస్‌తో హార్దిక్ ఆట మొదలవుతుంది. జనవరి 3న ఈ సిరీస్ ప్రారంభమవుతుంది. ఇందులో విరాట్ కోహ్లీ, రోహిత్‌శర్మ, కెఎల్ రాహుల్, భువనేశ్వర్ కుమార్ లేకపోవడం గమనార్హం. అయితే,శ్రీలంకతో జరిగే వన్డేసిరీస్‌కు రోహిత్ కెప్టెన్‌గా, హార్దిక్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు.

## మాజీ పోప్ బెనెడిక్ట్ కన్నుమూత

**వాటికన్‌సిటీ, డిసెంబరు 31:** రోమన్ క్యాథలిక్కుల మతగురువు మాజీ పోప్ బెనెడిక్ట్ కన్నుమూసారు. ఆయన మృతిచెందినట్లు వాటికన్‌సిటీ ప్రకటన జారీచేసింది. బెనెడిక్ట్ వయసు 95 సంవత్సరాలు, కొన్నిరోజులుగా బెనెడిక్ట్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు.



హృద్రోగ సమస్యతోపాటు ఇతర వ్యాధులకు కూడా చికిత్స తీసుకుంటున్నారు. తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలోచేరారు. అయితే ఆయన ఆరోగ్యం క్షీణిం చడంతో ఈ ఉదయం 9.30 గంటలకు ప్రాణాలు వదిలినట్టు వాటికన్ సిటీ ప్రతినిధులు వెల్లడించారు. జనవరి రెండునుంచి సెయింట్ పీటర్స్ బాసలికా వద్ద పోప్ భౌతికకాయాన్ని ఉంచుతామని తెలిపారు. పోప్ బెనెడిక్ట్ అంత్యక్రియలకు సంబంధించిన వివరాలను మరికొన్ని గంటల్లో ప్రకటిస్తామని చెప్పారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 223, మృతి-0

### దేశంలో మొత్తం బాధితులు 4,46,78,384

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్31:** భారత్‌లో కరోనా వైరస్‌వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 223 కేసులు నమోదయ్యాయి. మృతిలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,78,384కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,41,44,029మంది కోలుకోగా 3653మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,702కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు)98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,633కి చేరగా,79,88,044 మంది వరకు కోలుకున్నారు.1,48,417మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటీవ్ కేసులసంఖ్య 68,28,385కి చేరింది.అందులో 67,55,401మంది కోలుకున్నారు.71,555 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 40,71,994 చేరింది.అందులో 40,30,363మంది కోలుకున్నారు.40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,415కి చేరింది.అందులో 35,56,292 మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

# బిజెపి వ్యతిరేకతను విపక్షాలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** దేశవ్యాప్తంగా బిజెపికి భారీ ఎత్తున వ్యతిరేకత ఉన్నదని, దాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రతిపక్షాలన్నీ ఏకం కావాల్సిన అవసరం ఎంతో ఉందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ శనివారం అన్నారు. ప్రజల దృష్టి కోణం నుంచి ఆలోచించేలా, భారత్ జోడో యాత్ర మనకు కొత్త విధివిధానాలను అందించిందన్నారు. దేశంలో రాజకీయాన్ని ఏకఛత్రాధిపత్యంతో ఏలుతున్న బిజెపికి ప్రస్తుతం కాంగ్రెస్ నుంచి ఎదురుదెబ్బలు తగులుతున్నాయని రాహుల్‌గాంధీ అన్నారు. ఎవరికి వారుగా ఉన్న ప్రతిపక్ష నాయకుల మధ్య పరస్పరం గౌరవం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. దేశంలోని ప్రతిపక్షాలన్నీ పటిష్టంగా ఏకతాటిపై నిలిస్తే వచ్చే ఎన్నికల్లో బిజెపిని కట్టడి చేయవచ్చని ఆయన అన్నారు. అయితే విపక్షాలన్నీ సమన్వయంతో పనిచేస్తూ ప్రజల చెంతకు ఓ ప్రత్యామ్నాయ విధానంతో వెళ్లాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం బిజెపికి దేశవ్యాప్తంగా తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉన్నదని కాంగ్రెస్ పార్టీ మాజీ చీఫ్ రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో వ్యూహాత్మక రాజకీయాలు ఎల్లకాలం చెల్లుబాటు కావు, అటువంటి కాలానికి తెరపడినట్టే. బిజెపి మెడలు వంచడానికి, దానికి ఓటమి రుచి చూపడానికి ఓ రాజకీయ శక్తి వచ్చింది. దేశ సంస్థాగత విధివిధానమంతా పిడివాద భావజాల



నియంత్రణలో ఉన్నదని, ప్రస్తుతం దేశ రాజకీయాలను వారే శాసిస్తున్నారని ఆయన అన్నారు. అటువంటి వారిని మట్టికరిపించడానికి మనకో నిర్దిష్టమైన సిద్ధాంతం ఉండాలి. ప్రతిపక్ష పార్టీలన్నా, ఆ పార్టీల నాయకులన్నా తనకు ఎంతో గౌరవం ఉందని ఆయన తెలిపారు. తాను వారికి ఒకటే చెప్పదలుచుకున్నాను. తమ పార్టీ కేంద్ర స్థాయిలో ఓ సైద్ధాంతిక విధానాన్ని కల్పించగలదని రాహుల్‌గాంధీ ఈ సందర్భంగా అన్నారు. ప్రతిపక్ష నాయకులు తమతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ కీలక భూమిక పోషించగలదని, వారికి తగిన గౌరవం ఉంటుందన్నారు. అయితే గౌరవ మర్యాదలనేవి పరస్పరం ఇచ్చిపుచ్చుకునేవన్నారు. ఈ విషయంలో తాము ముందుంటామని ఆయన అన్నారు. భారత్ ఉత్పాదక శక్తిగా అవతరించాల్సి ఉందని, అందుకోసం ఓ సరికొత్త విద్యావిధానం అవసరమని, తద్వారా విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో నిర్విఘ్నంగా ముందుకుసాగేందుకు, వారి ఊహలకు రెక్కలు తొడిగేలా ఉండాలన్నారు. అలాగే విదేశీ విధానం కూడా అయోమయంగా కాకుండా విస్పష్టంగా ఉండాలని, ఆర్థిక విధానంలో సమానత్వం అవసరమని రాహుల్ గాంధీ అన్నారు.


## భారత్ జోడో యాత్ర బుల్లెట్ ప్రూఫ్ కారులో చేసేది కాదు: రాహుల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఢిల్లీలో భారత్‌జోడో యాత్ర నిర్వహించినప్పుడు భద్రతా వైఫల్యాలపై ఆ పార్టీ ఆందోళన వ్యక్తం చేసిన విషయం విదితమే. దీనిపై స్పందించిన సిఆర్‌పిఎఫ్ రాహులే నిబంధనలు ఉల్లంఘించారని బదులిచ్చింది. తాజాగా రాహుల్ గాంధీ ఈ విషయంపై స్పందించారు. తాను బుల్లెట్ ప్రూఫ్ కారులో తిరుగుతూ భారత్ జోడో యాత్రలో పాల్గొనలా? అని ప్రశ్నించారు. అది ఎలా సాధ్యమని వ్యాఖ్యానించారు. బిజెపి నేతలు బుల్లెట్ ప్రూఫ్ కార్లను విస్మరించి నిబంధనలను తుంగలో తొక్కినప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. వ్యక్తులను, పార్టీలను బట్టి ప్రోటోకాల్స్ మారుతాయా అని నిలదీశారు. ఢిల్లీలోని పార్టీ ప్రధన కార్యాలయంలో నిర్వహించినమీడియా సమావేశంలో ఈ మేరకు మాట్లాడారు. భారత్ జోడోయాత్ర దేశ భావోద్వేగాలకు సంబంధించిందని,తనకు చాలావిషయాలు నేర్పిందని రాహుల్ అన్నారు.తాను ఊహించిన దాని కంటే ఎక్కువే నేర్చుకున్నట్లు పేర్కొన్నారు.అలాగే 2024లో ప్రతిపక్షాలు అన్నీ ఏకమైతే బిజెపి గెలవడం కష్టం అన్నారు రాహుల్. ప్రతిపక్షాలు ప్రత్యామ్నాయ విజన్‌తో ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. అయితే కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థి ఎవరు? అని మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం దాటవేశారు. తన దృష్టంతా విద్వేషం, ఆగ్రహావేశాలపై పోరాడటమేనని పేర్కొన్నారు.


# చైనాతో సైనిక సహకారం మరింత పటిష్టం

### రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

**మాస్కో, డిసెంబర్ 31:** చైనాతో తమ సైనిక సహకారాన్ని మరింత దృఢపరచుకుంటామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. 21వ శతాబ్దంలో రెండు శక్తివంతమైన దేశాల మధ్య సహకారానికి నమూనాగా తమ రెండు దేశాలూ నిలుస్తాయని పుతిన్ అన్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన పుతిన్ ఈ అంశాన్ని బహిరంగంగానే వెల్లడించారు.



గత పది నెలలుగా ఉక్రెయిన్‌పై దాడులు జరుపుతున్న రష్యా..అమెరికా దాని మిత్ర దేశాల నుంచి తీవ్ర ఆంక్షల్ని ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శత్రువుకు శత్రువు తనకు మిత్రుడు అన్న పద్ధతిన చైనాతో స్నేహానికి రష్యా ప్రాధాన్యత ఇస్తోంది. తాజాగా మరోసారి ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ఉధృతమయ్యాయి. 24 గంటల్లో రష్యా తమపై 85 క్షిపణులను ప్రయోగిం చిందని, 35సార్లు విమానాలతో దాడులు జరిపిందని, 63 రాకెట్లను ప్రయో గించిందని ఉక్రెయిన్ సైన్యం తెలిపింది. గురువారం రాత్రి, శుక్రవారం తెల్లవారుజామున కూడా పలు ఇరానియన్ డ్రోన్లను ఉక్రెయిన్‌పై రష్యా ప్రయోగించింది. ఈ యుద్ధం చివరికి ఎటు దారితీస్తుందో అన్నఆందోళన సర్వత్రా నెలకొంది. అంతర్జాతీయంగా అటు అమెరికా, చైనాల మధ్య..ఇటు అమెరికా, నాటో దేశాలకూ రష్యాకు మధ్య సంబంధాలు నివురుకప్పిన నిప్పులా తయారయ్యాయి. ఈ నేపథ్యంలో రష్యా, చైనాపరస్పర సైనిక సహకారం దిశగా యోచిస్తున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.చైనాతో సైనిక సహకారాన్ని బలోపేతం చేసుకుంటామని పుతిన్ బహిరంగంగానే వెల్లడించారు. వచ్చేవసంత కాలంలో జిన్‌పింగ్‌ను రష్యాకు రావాల్సిందిగా ఆహ్వానించారు. రష్యాతో వ్యూ హాత్మకంగా పటిష్టబంధాన్ని కోరుకుంటున్నామని జిన్‌పింగ్ కూడా ప్రకటించారు.



## దాతృత్వంలో బిల్‌గేట్స్ నెంబర్ వన్

**వాషింగ్టన్, డిసెంబర్ 31:** సామాజిక సేవా కార్యక్రమాలకు 2022లో అత్యధిక మొత్తంలో విరాళాలు అందించిన మొదటి 10మంది వ్యక్తులు లేదా సంస్థల జాబితాలో బిల్‌గేట్స్ మొదటిస్థానంలో నిలిచారు. దక్రానికల్ ఆఫ్ ఫి లాంత్రపీ విడుదల చేసిన జాబితా ప్రకారం ఈ 10మంది ఇచ్చిన విరాళాల మొత్తం 9.3 బిలియన్ డాలర్లు. ఇందులో బిల్‌గేట్స్ ఒక్కరే 5 బిలియన్ డాలర్లను బిల్ అండ్ మిలిందా గేట్స్‌కు విరాళంగా ఇచ్చారు. ఆయన ప్రధా నంగా ప్రపంచ ఆరోగ్యం, అమెరికా విద్యాభివృద్ధిలాంటి వాటికి సహాయ మందిస్తున్నారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ తల్లి, అతడి సవతి తండ్రి అయిన జాకీ బెజోస్, మైక్ బెజోస్‌లు ఫ్రెడ్ హచిన్సన్ క్యాన్సర్ సెంటర్‌కు 710.5 మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చి మూడో స్థానంలో నిలిచారు. ఈ మొత్తాన్ని వారు పదేళ్లపాటు క్యాన్సర్ ఔషధాల పరిశోధన, క్లినికల్ ట్రయల్స్ కోసం కేటాయించారు. 474.3 మిలియన్ డాలర్లు దానం చేసిన వారెన్ బఫెట్ ఆ తర్వాతి స్థానంలో నిలిచారు.

# యేడాదిలో 73 ఉగ్రవాదకేసులు నమోదు

### 59 చార్జిషీట్లు, 368 మంది అరెస్టు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** పేరుమోసిన ఉగ్రవాదులు, ఉగ్రనెట్‌వర్క్‌ను ఆసాంతం ఈ ఏడాది విచ్ఛిన్నంచేసినట్లు ఎన్ఐఎ ప్రకటించింది. భారత్‌కు హాని తలపెడుతున్న ఉగ్ర నెట్‌వర్క్‌ను మొత్తం ఛేదించినట్లు అధికారులు తెలిపారు. మొత్తం ఇప్పటివరకూ 73 ఉగ్రవాద కేసులునమోదుచేసింది. అలాగే గోల్డీబ్రార్ పేరుమోసిన హంతక కుట్రదారుడిని అమెరికానుంచి భారత్‌కు రప్పించేందుకుసైతం కృషిచేసింది. పంజాబ్‌లోని గాయకుడు సిద్దూ మూసేవాలా హత్యలో కీలక సూత్రధారిని రాబట్టింది. అమెరికాలో ఆతడిని అదుపులోనికి తీసుకున్నట్లు తేలింది. అయితే ఇంటర్‌పోల్ అరెస్టు వారంట్ ఇప్పటికీ ఆతడిపై ఉంది. కెనడాలోని ఆతడి వీసా ఇప్పటికే ముగిగిపోయింది. భారత్‌కు రప్పించేందుకు సత్వర ఏర్పాట్లు ఎన్ఐఎ చేస్తోంది. ఏడాది ముగుస్తున్న సందర్భంగా సంవత్సరకాలంలో చేపట్టిన కేసులు ప్రగతిని వివరించింది. జీహాదీ ఉగ్రవాదం, గ్యాంగ్‌స్టర్, ఉగ్రవాద డ్రగ్ స్మగ్లర్లకు ప్రమేయం, ఉగ్రనిధుల సమీకరణ, వంటి కేసుల్లో ఎఫ్ఐఆర్‌లనుంచి వాటిని ఛేదించిన వివరాలను అందించింది. అలాగే నిషేధిత పాపులర్‌ఫ్రంట్ ఆఫ్ ఇండియా కార్యకలాపాలను కట్టడిచేసిన తీరు కూడా వివరించింది. ఎన్ఐఎ 2022లో మొత్తం 73 కేసులునమోదుచేసింది. గత ఏడాది 61 కేసులునమోదుకాగా ఈ ఏడాది 19.67శాతం పెరిగినట్లు తేలింది. 2019,2020లలో సగటున 60 కేసుల చొప్పున నమోదుచేసినట్లు వెల్లడించారు. జమ్ముకాశ్మీర్‌లోని జీహాది ఉగ్రవాదానికి సంబంధించి 35 కేసులునమోదయ్యాయి. అస్సాం, బీహార్, ఢిల్లీ, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమి ళనాడు, తెలంగాణ,




పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఈకేసులు న్నాయి. అలాగే వామపక్ష ఉగ్రవాదానికి సంబంధించి పదికేసులు నమోదయ్యాయి. ఐదు కేసులు కల్లోలిత ప్రాంతంలో అరాచకానికి సంబం ధించి ఈశాన్యరాష్ట్రాల్లో నమోదయి నట్లు తేలింది. అలాగే పిఎఫ్ఐ కేసులు ఏడు నమోద య్యాయి. వీటిలో గ్యాంగ్‌స్టర్ ఉగ్రవాదం, డ్రగ్స్ స్మగ్లర్ల లింకులకు సంబంధించిన కేసులున్నాయి. రెండు కేసులు నకిలీ కరెన్సీ కేసులు కూడా ఉన్నట్లు ఎన్ఐఎ ప్రతినిధి తెలిపారు. మొత్తం 59 ఛార్జిషీట్లు దాఖలుచేసి 368 మందిని అరెస్టుచేసామని తెలిపింది. 38 కేసుల్లో తీర్పులు కూడా వెలువడ్డాయి. 109 మంది వ్యక్తులకు శిక్షలు పడ్డాయి. వీటితోపాటు జరిమానా, ఆరు కేసుల్లో జీవిత ఖైదు కూడా విధించినట్లు తెలిపారు. ఎన్ఐఎకేసుల్లో శిక్షలు సుమారుగా 94.39శాతం కేసుల్లో తీర్పులు శిక్షలు విధించినట్లు తెలిపారు.

విదేశాల్లోకూడామూలాలున్న కేసులను టేకప్‌చేసేందుకు ముందుగా హోంమంత్రిత్వశాఖ అనుమతులు తీసుకుని దర్యాప్తులుచేస్తున్నారు. 19 మంది పరారీలో ఉన్న నిందితులతోపాటు మొత్తం 456 మందిని ఎన్ఐఎ అరెస్టుచేసింది. వీరిలో ఇద్దరిని నేరస్తుల అప్పగింతకింద రాబట్టింది. ఒకరు తర్వాత అరెస్టు అయ్యారు. 2022లో ఎనిమిది మంది వ్యక్తులు ఉగ్రవాదులుగా జాబితాలోకి ఎక్కారు. చట్టవ్యతిరేకకార్యకలాపాలనిరోధక చట్టం కింద వీరిని ప్రకటించినట్లు ఎన్ఐఎ వెల్లడించింది.

## ఓటమితో బ్రెజిల్ వీడి ఫ్లోరిడాకు బోల్సోనారో పయనం



**బ్రాసిలియా,డిసెంబరు 31:** ఎన్నికల్లో ఓటమిని చవిచూసిన బ్రెజిల్ అధ్య క్షుడు జైర్ బోల్సోనారో దేశం వీడి అమెరికాలోని ఫ్లోరిడాకు పయనం కట్టారు. ఎన్నికల్లో తన ప్రత్యర్థి వామపక్ష ప్రతినిధి లూయిజ్ ఇనాసియో లులా డిసిల్వా ప్రమాణస్వీకారానికి 48 గంటల ముందే ఆయన దేశం వీడి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల్లో పరాజయం తర్వాత బోల్సో నారో అత్యంత అరుదుగా మాత్రమే వార్తల్లోకి వస్తున్నారు. ఆయన ఎక్కడకు వెళుతున్నదీ కూడా చెప్పలేదు. అయితే ఆయన అమెరికాలోని ఫ్లోరిడాకు వెళుతున్నట్లు మాత్రం ఆయన వర్గీయులు నిర్ధారించారు. ఇప్పటికే ఆయన సెక్యూరిటీ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. ఆదివారం నాటి ప్రమాణం సందర్భంగా తనకు ఎంతమాత్రం లులా డిసిల్వాకు అధికారం అప్పగించడం ఇష్టంలేదని, అందువల్లనే తాను బ్రెజిల్ వీడి వెళుతున్నట్లు తెలిపారు. బ్రెజిల్‌లోనే ఉంటే ఆయనకు న్యాయపరమైన సమస్యలు కూడా ఎదురవు తాయి. లులా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇప్పటివరకూ బోల్సోనారోకు ఉన్న అధ్యక్ష అధికారాలు అన్నీ డిసిల్వాకు బదలీ అవుతాయి. ప్రస్తుతం ఉపాధ్యక్షుడు హామిల్టిన్ మౌరావ్ తాత్కాలికఅ ధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. నేనిప్పుడు విమానంలో ఉన్నా. సత్వరమే మళ్లీ వెనక్కి వస్తానని బోల్సోనారో చెప్పినట్లు సిఎన్ఎన్ బ్రస్సిల్ వెల్లడించింది. అక్కడి కాలమానం ప్రకారం బోల్సోనారో విమానం బ్రాసిలియానుంచిబయలుదేరింది. ఫ్లోరిడాలోని ఒర్లాండోలో దిగుతుందని అధ్యక్షభవనం ప్రకటించింది.అక్టోబరులో జరిగిన ఎన్నికలు అక్రమం అని చట్టబద్ధంగా జరగలేదని చెపుతూ వచ్చిన బోల్సోనారో ఇంతటితో తన పోరాటం ఆగిపోదని కొనసాగిస్తానని సత్వరమే బ్రెజిల్‌కు తిరిగి వస్తానన్నారు.

## గోవాలో ఆర్ఎస్ఎస్ జాతీయ సమన్వయకమిటీ సమావేశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** బిజెపి సైద్ధాంతిక గురువు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జాతీయ సమన్వయకమిటీ సమావేశాన్ని జనవరి రెండునుంచి ఏడో తేదీవరకూ తీరప్రాంత రాష్ట్రం గోవాలో నిర్వహిస్తోంది. సంఘ్‌కు చెందిన సీనియర్‌ప్రతినిధులు చీఫ్ మోహన్‌భగవత్; ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే వంటివారు ఈ సదస్సులో పాల్గొంటారు. వారితోపాటే బిజెపి జాతీయ కార్యదర్శి బిఎల్‌సంతోష్ కూడా సంస్థాపరమైన సమీక్ష నివేదికను అందచేస్తారు. ఈ ఏడాది సెప్టెంబరులో ఛత్తీస్‌ఘర్ రాజధాని రాయ్‌పూర్‌లోజరిగిన జాతీయ కార్యవర్గ సమావేశం వివరాలను కూడా ఆర్ఎస్ఎస్ సమన్వయకమిటీలోప్రస్తావిస్తారు. ఆర్ఎస్ఎస్ పబ్లిసిటీ ఇన్‌ఛార్జి సునీల్ అంబేకర్ మాట్లాడుతూ గోవాలోని పోండా సమీపంలోని నగేషిలో జరుగుతుందని, అఖిలభారత కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొంటారన్నారు. భారతీయ కిసాన్‌సంఘ్, విశ్వహిందూపరిషత్, అఖిల్‌భారతీయ విద్యార్థి పరిషద్‌కు చెందిన సభ్యులు కూడా హాజరవుతారన్నారు. గోవాలో ఈఆరురోజుల మకాంలో చీఫ్ మోహన్ భగవత్‌కూడా ప్రముఖ వ్యాపారులు, కళాకారులు, రచయితలు, సామాజిక కార్యకర్తలను కలిసి చర్చలుజరుపుతారు. ఆర్ఎస్ఎస్ ఫరిచయ్ కార్యక్రమం కింద వీరిని కలుస్తారని సునీల్ అంబేకర్ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ స్థానిక వలంటీర్లను జనవరి ఏడోతేదీ గోవాలోనే కలుసుకుంటారు.రాయ్‌పూర్ జాతీయ కార్యవర్గసమావేశంలోనే ఆర్ఎస్ఎస్ ప్రముఖంగా మతమార్పిడిలు, జనాభా నియంత్రణ, పర్యావరణ సంరక్షణ వంటి వాటిపైనే కీలకంగా చర్చించిందని తెలిపారు.

## లక్షద్వీప్‌లోని 17ద్వీపాల్లోకి ప్రవేశంపై ఆంక్షలు

**కవరట్టి(లక్షద్వీప్), డిసెంబరు 31:** కేంద్రపాలితప్రాంతం లక్షద్వీప్ పాలనా యంత్రాంగం తమ పరిధిలోని 17 ద్వీపాల్లోకి ఎవ్వరినీఅనుమతించడంలేదు. జాతీయ భద్రత, ప్రజలభద్రత దృష్ట్యా మొత్తం 36 దీవుల్లో 17 దీవుల్లోకి ఎవ్వరినీ ప్రవేశించనీయకుండా ఆంక్షలు విధించింది. వీటిలోకి వెళ్లాలంటే ముందుగా సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించి సిఆర్‌పిసిలోని సెక్షన్ 144 ప్రకారం లక్షద్వీప్ జిల్లామేజిస్ట్రేట్ ఆదేశాలు జారీచేసారు. ఉగ్రవాదులు, స్మగ్లింగ్‌కార్యకలాపాలను నిరాఘాటంగా అడ్డుకునేందుకు వీలుగా ఈచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉగ్రవాదులు, స్మగ్లర్లు ఈ చిన్నదీవులను అడ్డాగాచేసుకుని తాత్కాలిక కట్టడాలు, నిర్మిస్తున్నారని, అలాగే కొబ్బరిసాగుచేసుకుంటున్న కార్మికుల ఇళ్లను కేంద్రంగాచేసుకుని స్మగ్లింగ్‌చేస్తున్నట్లు గుర్తించారు. ఇలా కొందరు వ్యక్తులు అక్రమ, చట్టవ్యతిరేక, దేశవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. కొన్ని చిన్నచిన్న ద్వీపాల్లో కొబ్బరి



సాగుకోసం కొన్ని గుడిసెలను కార్మికులు నిర్మించుకున్నారు. ఇపుడు వీటిని కేంద్రంగాచేసుకుని డ్రగ్ స్మగ్లర్లు స్మగ్లింగ్ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని జిల్లామేజిస్ట్రేట్ వివరించారు. అలాగే ఉగ్రవాదులు, ఉగ్రసంస్థలు కూడా దేశంలోని రద్దీకలిగిన ప్రాంతాలు, కీలకమైన ప్రభుత్వ సంస్థలను ధ్వంసంచేసే కుట్రలుచేస్తున్నట్లు సమాచారం వచ్చిందని అందువల్లనే ముందస్తు జాగ్రత్తలుగా ఈ దీవుల్లోకి ప్రవేశాన్ని నిషేధించామని, ఎవరు వెళ్లాలన్నా ముందు ఎస్‌డిఎం అనుమతులు తప్పనిసరి అన్నారు. ఎవరు ఉల్లంఘించినా ఐపిసిలోని 188 సెక్షన్‌ప్రకారం శిక్షార్హులేనని, ఆరునెలలపాటు జైలు లేదా జరిమానా లేదా రెండూ విధించడం జరుగుతుందని ఉత్తర్వుల్లో వివరించారు.

## ఆరునెలలముందే ఎంపిలో ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపిక

**భోపాల్, డిసెంబరు 31:** మధ్యప్రదేశ్‌లో జరిగే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఆరునెలలముందే అభ్యర్థులను ఖరారుచేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తులు చేస్తోంది. వచ్చే 11నెలల్లోనే మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. గడచిన మూడు దశాబ్దాలుగా అధికారంలోకి రాలేని పార్టీ అధికారం చేజిక్కించుకున్నా అంతర్గత కుమ్ములాటలతో మరోసారి బిజెపికి ఛాన్స్ ఇచ్చింది. పార్టీలోని కీలక సమాచారం ప్రకారం మధ్యభారత్‌లోని రాష్ట్రంలో పార్టీ ఇప్పటికే అభ్యర్థులకు తగినంత సమయం ఇవ్వాలనినిర్ణయించింది. దీనితో వారు నియోజకవర్గాల్లో తమ బేస్‌ను మరింత పటిష్టం చేసుకోగలుగుతారని అంచనా. దీర్ఘ



కాలంగా పార్టీలో క్షేత్రస్థాయి కేడర్ కొంతమేర స్తబ్దుగా ఉన్న మాట వాస్తవమే. ఆరునెలలకు ముందుగానే మూడు కేటగిరీల్లో అభ్యర్థులను ఎంపిక చేస్తారు. దీర్ఘకాలంగా పార్టీ గెలుస్తున్న స్థానాలు మొదటి కేటగిరీలోను, పార్టీకి ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలు రెండో కేటగిరీలోను, ప్రభుత్వ వ్యతిరేకత ఎదుర్కొంటున్న నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక మూడో కేటగిరీలోను నిర్వహిస్తారు. అయితే మొత్తం అభ్యర్థులందరినీ ఆరునెలలముందే ఎంపికచేసి జాబితా రూపొందిస్తారు. అయితే అభ్యర్థులను ఇప్పటికిప్పుడు అధికారికంగా ప్రకటించరని పార్టీ నాయకులు చెపుతున్నారు.

## 50 మంది ఎమ్మెల్యేలను తీసుకెళ్లాం..మర్చిపోయారా: ఫడ్నవీస్

**నాగ్‌పూర్, డిసెంబరు 31:** మీ ఇద్దరిని చూసి,బిజెపి భయపడదని శివసేన నేత ఆదిత్య ఠాక్రే, ఆయన తండ్రి ఉద్ధవ్ ఠాక్రేపై మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ విరుచుకుపడ్డారు. 32 యేళ్ల వ్యక్తికి ఈ ప్రభుత్వం భయప డుతోందంటూ ఆదిత్య ఠాక్రే చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. నిన్ను చూసే కాదు, నీ తండ్రిని చూసి కూడా ఇక్కడె వరూ భయపడడంలేదు. మీ కళ్లముందు




నుంచే 50 మంది ఎమ్మెల్యేలను తీసుకెళ్లి మేం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. అప్పుడు ముంబై కాలిపోతుం దన్నారు. కానీ అగ్గిపుల్ల కూడా మండలేదు' అని ఫడ్నవీస్ తీవ్రస్థాయిలో మాట్లా డారు. అలాగే సిద్ధి వినాయక ఆలయ ట్రస్టులో జరిగిన అక్రమాలపై నెలరోజుల్లో విచారణ పూర్తిచేస్తామని వెల్లడించారు. ఏక్‌నాథ్ శిండే తిరుగుబాటుతో కొద్ది నెలల క్రితం మహారాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ రేపిన విషయం విదితమే. 40 మందికిపైగా ఎమ్యెల్యేలతో శిండే తిరుగుబాటు చేయడంతో ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం కుప్పకూలింది. అనంతరం బిజెపి మద్దతుతో శిండే సిఎం అయ్యారు.

# 67 లక్షలకు చేరుకుంటున్న కరోనా మరణాలు

### 66.47 కోట్లకు చేరిన వైరస్ కేసులు

**జెనీవా, డిసెంబరు 31:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు భారీ ఎత్తున పెరుగుతున్నాయి. ప్రపంచ దేశాల్లో మొత్తం 66.47 కోట్లకుపైగా పెరిగినకేసుల్లో ఇప్పటివరకూ 66.96 లక్షలమందిచనిపోయారు. మరో 40,718 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.66 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.13 కోట్లకుపైగా ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.29 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.81 లక్షలమంది చనిపోయారు. మరో 7564 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.72కోట్లకుపైగా నమోదయ్యాయి. వీరుకాక మరో 38.30 లక్షలమంది వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.13 కోట్లమందికికరోనాసోకి 15.78 లక్షలమందిచనిపోయారు. మరో 9678 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.96 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.12 లక్షలమందిచనిపోయారు. మరో 12,123 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.20 కోట్లమంది ఇప్పటికీమృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.68 కోట్లమందికిపైగా కరోనాసోకి వారిలో 13.41 లక్షలమందిచనిపోయారు. మరో 10,336 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 12.05 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27కోట్లకుపైగా కరోనాకేసులునమోదుకాగా మరో 2,58,344 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,44,484 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.36 కోట్లమందికికరోనాసోకి వారిలో 23,386 మందిచనిపోయారు. రికవరీలు 1.33కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2,63,800 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేసూనే ఉన్నారు. వీరంతా ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థకు నివేదికలువెళ్లాయి.





కేన్సర్ ఆస్పత్రిలో ఎమర్జెన్సీ వార్డును ప్రారంభిస్తున్న ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ

## బసవతారం కేన్సర్ ఆస్పత్రిలో 14 పడకలతో ఎమర్జెన్సీ వార్డు

### ప్రారంభించిన నందమూరి బాలకృష్ణ

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** కేన్సర్ రోగులకు భరోసా ఇవ్వడంతోపాటు ..వారిలో మానసిక స్థైర్యం నింపుతున్నట్లు నటుడు, బసవ తారకం కేన్సర్ ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ తెలిపారు. తమ తల్లి దండ్రులు ఏ లక్ష్యంతో ఆస్పత్రి స్థాపించారో అందుకు అనుగుణంగా అంకిత భావంతో పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు శనివారం బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్‌లో అత్యాధునిక సదుపాయాలతో కూడిన 14 పడకల ఎమర్జెన్సీ వార్డును బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ గతంతో 7 పడకలతో ఎమర్జెన్సీ వార్డు ఉండేదని ఇప్పుడు అత్యాధునిక సదుపాయాలతో 14 పడకలను ఏర్పాటు చేసినట్లు తెలి పారు. అంతేకాకుండా త్వరలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రేడియేషన్ యంత్రంతో పాటు రెండు పెట్‌సిటీ స్కానింగ్ యంత్రాన్ని కూడా పేషెంట్లకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు కేన్సర్‌పై అవగాహన కలిగించడానికి ప్రత్యేకమైన అవగా హన కార్యక్రమాలు, స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరల వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేసి సిబ్బంది నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు గడ్డం దశరథరామిరెడ్డి, డా.ఆర్‌వి. ప్రభాకర్‌రావు, మెడికల్ డైరెక్టర్ టిఎస్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ ఫణి కోటేశ్వర్‌రావు, డా,కల్పన వైద్యులు, వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి రూ.150 కోట్లు ఖర్చు చేస్తున్న సర్కారు

### ఎమ్మెల్యే ముఠా గోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 31, ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల రాష్ట్ర స్థాయి ముగింపు సభ చిక్కడపల్లిలో ఎన్‌పిఆర్‌డి జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్ అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ముఠా గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 5లక్షల మంది వికలాంగులకు రూ.3వేల చొప్పున ఒక నెలకే రూ.150కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి అవసరం ఉన్నా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ బి.శైలజ, బిఆర్‌ఎస్ యువనేత ముఠాజైసింహ, నేతలు ముచ్చకుర్తి ప్రభాకర్, ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్, డాక్టర్ చిక్క హరీష్‌రావు, వీర రాఘవేంద్ర, సీడీఈ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జె పైడికుమార్, నాయకులఉు లాసాని నర్సింగరావు, బెస్త యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త యేడాది వ్యవసాయ వృద్ధి సానుకూలం

### కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో వ్యవసాయ రంగ వృద్ధి సానుకూలంగా ఉంటుందని కేంద్రం అంచనా వేసింది. ముఖ్యంగా కనీస మద్దతు ధర పెంపుతో రైతులను ప్రోత్సహించడం వలన ప్రస్తుత రబీ సీజనులో కంటే వచ్చే ఖరీఫ్ సీజన్‌లో పంట విస్తీర్ణం మరింత మెరుగ్గా ఉంటుందని భావిస్తోంది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం 2020-21 వ్యవసాయ సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 310.74 మిలియన్ టన్నులుగా ఉంది. ప్రస్తుత 2021-22 జూలై నుండి ప్రారంభమై జూన్‌తో ముగిసే వ్యవసాయ సంవత్సరంల దీన్ని అధిగమించి రికార్డు స్థాఇలో 315.72 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది. ప్రధానంగా గోధుమ ఉత్పత్తి గత ఏడాదిలో 109.59 మిలియన్ టన్నుల నుండి 2022కు 106.84 మిలియన్ టన్నులకు తగ్గింది. అలాగే 2022 ఏప్రిల్ నుండి అక్టోబరు కాలంలో బియ్యం ఎగుమతులు 7 శాతం పెరిగి 126.97 లక్షల టన్నులకు చేరుకున్నాయి. ప్రస్తుతం కొన్ని ఆహార పదార్థాల ధరలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వాటి ధరల నియంత్రణకు చర్యలు తీసుకునే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోపక్క ఇటీవల ప్రభుత్వం కనీస మద్దతు ధర విషయంలో సంబంధిత యంత్రాంగాన్ని బలోపేతం చేసే మార్గాలను రిశీలించేందుకు ఒక కమిటీని కూడా కేంద్రం ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## రైతులకు రూ.575 కోట్లు పంపిణీ

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రైతు బంధు పథకం కింద 575.09 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో నాల్గవ రోజున 4,57,697 మంది రైతులకు సంబంధించి 11,50,191.09 ఎకరాలకు గాను ఈ మొత్తాన్ని పంపిణీ చేశామన్నారు. తెలంగాణలో రైతు బంధు లబ్దిదారులు పెరుగుతుంటే దేశంలో పిఎం కిసాన్ సమ్మాన్ పథకం లబ్దిదారులు తగ్గుతున్నారని చెప్పారు. 11 కోట్లు ఉన్న లబ్దిదారులు 3 కోట్లకు పడిపోయారని, మూడేళ్లలో 8 కోట్ల మంది లబ్దిదారులను ఎగరగొట్టారన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో 50 లక్షల ఉన్న రైతు బందు లబ్దిదారులు 70 లక్షలకు పెరిగారని చెప్పారు.

### బంగారు భారత్ అంటూ

## దేశాన్ని దోచుకోవడానికి వెళ్తోన్న సిఎం కెసిఆర్

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని వదిలి బంగారు భారత్ చేస్తానంటూ దేశాన్ని దోచుకోవడానికి పోతున్నాడని వైఎస్సాఆర్ తెలగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండి పడ్డారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. దగపైన పటారం, లోన లోటారం ఊపర్ షెర్వానీ, అందర్ పరేషాని అన్నట్లుగా రాష్ట్ర పరిస్థితి ఉందన్నారు. దొర చేసిన అప్పులకు రాష్ట్ర ఆదాయం కిస్తీలకకే మిగలడం లేదన్నారు. రాష్ట్రం సిద్ధించిన నాటికి సంపద 16వేల కోట్లు అన్నారు. ఇప్పుడు అప్పు రూ.4.50లక్షల కోట్లు ఉందన్నారు. దొర చేసిన అప్పులకు ఎనిమిదిన్నర సంవత్సరాలుగా కట్టిన వడ్డీ లక్షకోట్లు అన్నారు. ఇంత అప్పు చేసినా జనానికి ఒరిగింది మాత్రం సున్నా అన్నారు. ఆరోగ్యశ్రీకి డబ్బులు లేవు, ఫీజు రీయంబర్స్‌మెంట్‌కు పైసలు లేవన్నారు. ఏ పథకానికి నిధులేవు, ఆఖరికి ఉద్యోగుల జీతాలకు కూడా అతీగతీ లేదన్నారు. తిన్నది కల్వకుంట్ల కుటుంబం, కట్టేది జనం అన్నారు. మీ పార్టీ అకౌంట్‌లో రూ.860కోట్లుకు వడ్డీలు మీరు తినాలేఅన్నారు. రాష్ట్ర అప్పులకు వడ్డీలు జనాలుకట్టాల్నా అంటూ ప్రశ్నించారు. ధనిక రాష్ట్రం అంటూనే జనాలను జలగల్లా పీల్చుకు తింటున్నారన్నారు. చక్రవడ్డీలతో చక్రం తిప్పి, ఒక్కో నెత్తిన లక్షన్నర అప్పుపెట్టాడన్నారు.

## పేదల పక్షపాతిగా వైద్యులు పేరు తెచ్చుకోవాలి

- ప్రాణాలు కాపాడే శక్తి కేవలం వారికే ఉంది
- సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేసిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యులుగా ఎంపికైన వారు నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ.. పేదల పక్షపాతిగా పేరు తెచ్చుకోవాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. ప్రాణాలను కాపాడే శక్తి కేవలం డాక్టర్స్‌కి మాత్రమే ఉంటుందన్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగా ఎంపికైన వైద్యులకు శనివారం మంత్రి హరీశ్‌రావు అపాయింట్ లెటర్స్‌ను అందజేశారు.

హైదరాబాద్‌లోని శిల్పాకళావేదికలో 929 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు అపాయింట్‌మెంట్ లెటర్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌లు, మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు కార్యదర్శి గోపీకాంత్‌రెడ్డి, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ కేవలం 6 నెలల్లోనే సివిల్ అసిస్టెంట్ సర్జన్ల నియామక ప్రక్రియను పూర్తి చేసినట్టు తెలిపారు. నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిం చామన్నారు. డబ్బుపెట్టి ఏదైనా కొనవచ్చు గానీ.. ప్రాణాలను కొనలేమన్నారు. అలాంటి ప్రాణాలను కాపాడే శక్తిన కేవలం వైద్యులకే ఉందన్నారు.

## సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పోరాటం

- ఎఐసిసి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుం టున్నారని, కొందరు బిచ్చం ఎత్తుకునే పరిస్థితి ఉందని ఎఐసిసి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం ఇందిరాపార్కు వద్ద జనవరి 2న కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తా మన్నారు. సర్పంచ్‌ల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కాంగ్రెస్ వారి పక్షాన పోరాడుతుందన్నారు. 2022 సంవత్సరంలో కెసిఆర్ సర్కార్ రైతుల ఉసురు పోసుకుందన్నారు. కెసిఆర్ సర్కార్ రైతుల కష్టాలను పట్టించుకోలేదన్నారు. కరోనా సమయంలో కూడా రైతులు నిరంతరం పనిచేయశారని అన్నారు.



గాంధీభవన్‌లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎఐసిసి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోదండరెడ్డి

రైతులకు కరోనా కష్టాలు వచ్చినా పట్టిం చుకోలేదన్నారు. ఈ సంవత్సరం ప్రభు త్వం వద్దు కొనక రైతులు వడ్ల మీదనే ప్రాణాలు వదిలారన్నారు. కెసిఆర్ ఇచ్చిన రుణమాఫీ ఇప్పటికీ అమలు కాలేదన్నారు. 7095 మంది రైతులు రాష్ట్రంలో ఆత్మ హత్యలు చేసుకున్నారన్నారు. ధరణి పోర్టల్‌తో భూస్వాములకు న్యాయం జరిగిందన్నారు. చిన్న, సన్నకారు రైతు లకు న్యాయం జరుగుతుందన్నారు. వ్యవసాయం చేయని భూములకు కూడా రైతు బంధు సాయం అందుతుందన్నారు. రైతులకు బేడీలు వేసిన చరిత్ర కెసిఆర్‌ది అన్నారు. పోడు భూముల సమస్యల ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. సీనియర్ రాచమల్ల సిద్దేశ్వర్ మాట్లాడుతూ కెసిఆర్ సర్కార్ సర్పంచుల ఉసురు తీస్తుందన్నారు. గ్రామాల్లో సర్పంచ్‌లు తలెత్తుకులేని పరిస్థితులు కల్పించాలన్నారు. కేంద్ర నుంచి ఫండ్స్ వచ్చినా రాష్ట్రం వాడుకుంటుందన్నారు.

## ఖజానాకు గుదిబండగా కార్పొరేషన్లు

**ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న అప్పులు రుణాలకు అవకాశం లేకపోవడంతో విలవిల్లాడుతున్న సంస్థలు**

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణలో కార్పొరేషన్లు రాష్ట్ర ఖజానాకు గుదిబండగా తయారయ్యాయి. రాష్ట్ర అవసరాల కోసం కార్పొరేషన్ల ద్వారా తీసుకొచ్చిన అప్పులు ఖజానాకు రోజు రోజుకూ భారమవుతూన్నాయి. బహిరంగ మార్కెట్‌లో బాండ్ల వేలం ద్వారా అప్పులు చేసేందుకు కేంద్రం నుండి ఇంకా అనుమతి రాని నేపధ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశించినంత మేర లేకపోవడంతోపాటు, వివిధ పథకాల అమలు నిమిత్తం నిధులు ఖర్చు చేయడంతో ఖజానా ఖాళీ అవుతోంది. ఎఫ్‌ఆర్‌బిఎం ప్రకారం అదనంగా అప్పులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరించడంతో రైతు బంధు, సాగు నీటి ప్రాజెక్టులతోపాటు, ఇతర అవసరాలకు అప్పులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది.

ఇందులో భాగంగా ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్‌మెంట్, హౌసింగ్ కార్పొరేషన్, తెలంగాణ వాటర్ గ్రిడ్ కార్పొరేషన్, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కార్పొరేషన్, కాళేశ్వరం కార్పొరేషన్ తదితర కార్పొరేషన్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత ఆర్థిక సంవత్సరం నాటికి రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్ల ద్వారా 94 వేల కోట్ల రూపాయల మేర అప్పులు సేకరించారు. ఈ కార్పొరేషన్ల ద్వారా చేసిన రాష్ట్ర ప్రభుత్వమే గ్యారంటీ ఉంటూ అప్పులు తీసుకుంది. వాటిలో కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా 24 వేల కోట్ల రూపాయలు, మిషన్ భగీరథ, వాటర్ గ్రిడ్ కార్పొరేషన్ కోసం 20 వేల కోట్ల రూపాయలు, దేవాదుల కార్పొరేషన్ నుండి 20 వేల కోట్ల రూపాయలు, హౌసింగ్ కార్పొరేషన్‌కు 10 వేల కోట్ల రూపాయలు, పాలమూరు, రంగారెడ్డి కార్పొరేషన్ ద్వారా 10 వేల కోట్ల రూపాయల మేర అప్పులు చేశారు. ఇప్పుడా అప్పులన్నీ దాదాపు లక్షన్నర కోట్ల రూపాయలకు పైగా చేరినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పుడా కార్పొరేషన్ల ద్వారా చేసిన అప్పులు ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నట్లు తెలియవచ్చింది.

## ప్రత్యేక రాష్ట్ర సాధనకు పోరాడిన వారిలో ముందువరుసలో ఉద్యోగులు

- ఎక్సైజ్, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 31, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వారిలో ఉద్యోగులు ముందు వరుసలో ఉన్నారని రాష్ట్ర ఎక్సైజ్, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. నేడు ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని, తెలంగాణలో ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే వచ్చేలా జోనల్ విధానం రాష్ట్రపతి ఆమోదంతో తెచ్చుకున్నామనని, గతంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో అధికారులు ఆంధ్రవారు ఎక్కువగా, చిన్న ఉద్యోగులు తెలంగాణ వారు ఉండేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో తెలంగాణ ఉపాధి, శిక్షణ శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం(టిఈటీజీ) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ సభ తెలంగాణ ఉపాధి, శిక్షణ శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం(టిఈటీజీ) అధ్యక్షుడు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ టిఈటీజీ సంఘం డైరీని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి శిక్షణశాఖ విశ్రాంత సంచాలకులు కెవై.నాయక్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షురాలు మమత, ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, తెలంగాణ ఉపాధి, శిక్షణ శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం(టిఈటీజీ) అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి బి.సీతారాములు, కోశాధికారి పి.వెంకటేశ్వరరావు, సహ అధ్యక్షుడు కె.వి.చంద్రశేఖర్, ప్రాంతీయ ఉప సంచాలకులు పి.నర్సయ్య, సురేందర్, హనుమాన్ నాయక్, బుసిరెడ్డి వెంకటరెడ్డి, రవీందర్, భాస్కర్ రావు, హమీద్ ఖాన్, కరుణాకర్‌రెడ్డి, వెంకటశివరావు, నరసింహాచారి, హరికృష్ణ, మల్లయ్య, శ్రీనివాస్, జి.శ్రీనివాసులు, వెంకన్న, కార్తీక్‌కుమార్, శేఖర్, ఆసిఫ్, విశ్వపాలకరెడ్డి, రామానంద్, సాయిబాబా సంఘం స్పోర్ట్ అండ్ కల్చరల్ విభాగం కార్యదర్శి, ప్రముఖ గాయకుడు జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సాంకేతిక శిక్షణ కేంద్రాల్లో పనిచేసి పదవివిరమణ పొందిదిన ఉద్యోగులు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి యువతకు పలు విభాగాల్లో శిక్షణ ఇవ్వాలని సూచించారు. మమత మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మంచి జీతాలు వస్తున్నాయని, లక్ష ఉద్యోగాలకు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షురాలు మమత, టిఇటిజి అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు

ప్రకటన విడుదల అయిందని, పదోన్నతి సులువుగా పొందే అవకాశం వచ్చిందన్నారు. చిన్నచిన్న సమస్యలు పరిష్కరించుకోవచ్చని, డిఎ సంక్రాంతిలోగా ఇచ్చేందుకు సిఎంను కలుస్తామని అన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగలముఠా అరెస్టు

- రూ. 24 లక్షల బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), డిసెంబరు 31, ప్రభాతవార్త:** తాళం వేసిఉన్న ఇళ్లను ఎంచుకుని దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు దొంగలముఠాను బాలానగర్ సిటీక్రైమ్ పోలీసులు ఛేదించి సుమారు రూ.లు.2లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదును స్వాదీనంచేసుకున్నారు. బాలానగర్ పోలీసు డిప్యూటీ కమిషనర్ తెలిపిన ప్రకారం నలుగురు యువకులు ఓ ముఠాగా ఏర్పడి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రవేశ్‌లలో దొంగలనాలకు పాల్పడుతున్నారు. గతకొంతకాలంగా వీరినేరాలు రోజురోజుకు పెరిగిపోతుండటంతో ఈకేసును బాలానగర్ సిసిఎస్ విభాగానికి అప్పగించారు. సిసిఎస్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ బాలరాజు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి విచారణ ప్రారంభజంచారు. వీరికి మేడ్చెల్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న కాలె రాజు(39)ను విచారించారు.

కర్ణాటక రాష్ట్రంలోని అలంద మండలంలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన లారీడ్రైవర్. ఇతరు మరో ముగ్గురిని కలుపుకుని తాళాలు వేసి ఉన్నఇళ్లలో దొంగతనాలకు పాల్పడేవాడు. కూకట్‌పల్లి గోకుల్‌ఫ్లాట్స్ వాసుదేవ రెసిడెన్సికి చెందిన బాదం బాలకృష్ణ(32), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం జిల్లా మరదందాటి మండలం మర్రివలస గ్రామానికి చెందిన నొట్టిగణపతిరావు(28)ఆదే గ్రామానికి చెందిన తలాబ్‌సోమేశ్‌లు కలిసి దొంగతనాలకు పాల్పడేవారు.

వీరందరు కలిసి మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధితో పాటు కర్ణాటకరాష్ట్రంలోని గుల్బర్గలో ఆరు కేసులలోనూ, కోదాడా, మునగాల, తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలలోని తాళాలు వేసిఉన్నఇళ్లను ఎంచుకుని దొంగతనాలకు పాల్పడేవారు. వీరిపై పోలీ సులు గట్టినిఘా ఏర్పాటుచేసి మేచ్చల్‌లో కాలె రాజును అదుపుతోకి తీసుకుని విచారించగా ఈ నలుగురు దొంగలముఠా కలిసి సుమారు రూ.లు.24లక్షల విలువైన బంగారు ఇభరణాలు, మూడు లక్షల 14వేల రూపాయల నగదును స్వాదీనంచేసుకున్నారు. సమావేశంలో బాలానగర్ సిసిఎస్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ బాలరాజు,ఎస్‌ఐ కె.బానుప్రసాద్, జి.పోచయ్య, కె.మల్సూర్, ఆర్.నరిసింహ్మా, జి.అమరేందర్, బి.మహిపాల్, జి.వెంకటనాగరాజు, పి.ఎలిజర్, ఎం.కె.ప్రవీన్‌లు పాల్గొన్నారు. దొంగతనాలకు పాల్పడిన నలుగురు నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు అధికారులు వివరించారు.



ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు జ్ఞాపికను అందిస్తున్న బాల లత

## బ్యూరోక్రాట్లు సమాజాభ్యుదయమే ధ్యేయంగా పనిచేయాలి: మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 31, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలకు చెందిన బ్యూరోక్రాట్లు ఏ స్థానంలో ఉన్నా సమాజాభ్యుదయమే ధ్యేయంగా పనిచేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఏ వర్గానికి చెందిన వారైనా తమ వద్దకు వస్తే వారి సమస్య చిన్నదైనా, పెద్దదైనా సున్నితత్వంతో స్వీకరించి వాటి పరిష్కారానికి తమ వంతు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సివిల్స్ సర్వీసెస్ పరీక్షల్లో ఇంటర్వ్యూలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం శనివారం సాయంత్రం అశోక్‌నగర్‌లోని సిఎస్‌బి అకాడమి ఆవరణలో జరిగింది. అకాడమి అధినేత్రి బాల లత అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, ప్రాధాన్యతలు, సంక్షేమ పథకాల్లో నిధుల కేటాయింపులు, బడ్జెట్ ప్రాధాన్యతలు, కేంద్రంతో సత్సంబంధాలను ఏర్పాటు చేసుకుని ఏ విధంగా ముందుకు వెళ్తున్న తీరు తదితర అంశాల గురించి వారికి వివరించారు. సివిల్స్‌లో వివిధ హోదాలకు ఎంపికైన వారు ప్రజలకు మేలు చేసేవిధంగా తమ మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానాలిచ్చారు.

## ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను జారీ చేయాలి

### సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి శనివారం లేఖ రాశారు. ప్రభుత్వ, మండల, జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపడ్తామని శాసనసభ లో ప్రకటించారని.. కానీ నేటి వరకు బదలీలు మరియు పదోన్నతుల కొరకు షెడ్యూల్ ప్రకటించ లేదని లేఖలో పేర్కొన్నారు. తెలుగు భాషలో మంచి ప్రావీణ్యం ఉన్న తమకు ఆలస్యం- అమృతం- విషం అనే నానుడి తెలియంది కాదని.. ఇప్పుడు సమయం ఆసన్నమైందని లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించునట్టు విద్యా శాఖను మరియు గిరిజన సంక్షేమ శాఖను ఆదేశించాలని సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు.



## ఎస్‌ఎస్‌సి పరీక్షల విధానంపై ఉపాధ్యాయ సంఘాల అభ్యంతరం

### ఫిజికల్ సైన్స్, బయాలజీ పరీక్షలను వేర్వేరుగా నిర్వహించాలి ప్రభుత్వానికి ఉపాధ్యాయ సంఘాలు, హెడ్మాస్టర్ల అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ యేడాది నుంచి నిర్వహించనున్న 10వ తరగతి వార్షిక పరీక్షల విధానంలో చేపట్టిన మార్పులపై ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఉపాధ్యాయ సంఘాలతోపాటు గెజిటెడ్ హెడ్మాష్టర్స్ అసోసియేషన్ కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 10వ తరగతి వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాల కూర్పును మార్చాలని పీఆర్‌టీయూ టీఎస్ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీరెల్లి కమలాకర్‌రావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి మంత్రికి విజ్ఞప్తి చేశారు. భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం పేర్లను ఒకే రోజు కాకుండా.. వేర్వేరు రోజుల్లో నిర్వహించాలని కోరారు. అలాగే గతంలో రెండు పేపర్లుగా ఉన్న సబ్జెక్టును ఒకే పేపర్‌గా మార్చుతూ 2, 3 మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ లేకుండా చేయడం ఇబ్బందికరం.. కావు 30 శాతం ఛాయిస్ ఇవ్వాలని కోరారు. వ్యాసరూప ప్రశ్నల సంఖ్య ఎక్కువగా ఉన్నందున సమయం రీత్యా ప్రశ్నల సంఖ్యను 4కి తగ్గించాలని కోరారు. 2, 3 మార్కుల ప్రశ్నలకు ఛాయిస్‌లను ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ విద్యా శాఖ కార్యదర్శికి విజ్ఞప్తి చేసింది. వ్యాసరూప ప్రశ్నలను కూడా తగ్గించాలని కోరింది. ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ పరీక్షలను ఒకే రోజు కాకుండా.. వేర్వేరు రోజుల్లో నిర్వహించాలని.. అలాగే సగటు విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని పరీక్షలను ప్రతి రోజూ కాకుండా రోజు విడిచి రోజు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం ఆశిస్తున్న జాయ్‌ఫుల్ లెర్నింగ్ విధానానికి విరుద్ధంగా ఎస్‌ఎస్‌సీ పరీక్షల షెడ్యూల్ తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాష్టర్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. ఆర్‌టీఈ యాక్ట్ నిబంధనలను అతిక్రమించి తయారు చేయబడిన షెడ్యూల్‌అని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్రప్రకాష్ విమర్శించారు.




బాలానగర్ డిసిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న అడిషనల్ డిసిపి నర్సింహారెడ్డి, ఇతర పోలీసులు అధికారులు



కీసరగుట్టను సందర్శించి శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని పూజలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ దంపతులను సత్కరించిన ఆలయ వేదపండితులు

## కీసరగుట్ట రామలింగేశ్వరుడిని దర్శించిన గవర్నర్ తమిళిసై

**కీసర, డిసెంబరు 31, ప్రభాతవార్త:** కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వంస్వామిని గవర్నర్ తమిళిసైసౌందరరాజన్ దర్శించుకున్నారు. శనివారంరాత్రి మేడ్చల్ జిల్లా కీసర మండలం లోని కీసరగుట్టను ఆమె సందర్శించారు. శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని ఆలయంలో దర్శించుకుని పూజాకార్య క్రమంలో గవర్నర్ దంపతులు పాల్గొన్నారు. గవర్నర్ తమిళిసైసౌందరరాజన్ దంపతులను ఆలయ వేదపండితులు సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు. 2022 డిసెంబరు 31ను పురస్కరించుకుని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ విచ్చేసినట్లు సమాచారం. కీసరగుట్టకు గవర్నర్ రాకను పురస్కరించుకుని పలువురు ఆలయ ట్రస్ట్ వారు, ప్రజాప్రతినిధులు కీసరగుట్టకు చేరుకున్నారు. గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా ఆలయ పూజారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఉమాపతిశర్మ, ఆలయ ఇఒ సుధాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచు మాధురి, పలువురు ట్రస్ట్ బోర్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 'వైకుంఠ' దర్శనాలకు తిరుమల సిద్ధం

రేపు తెల్లవారుజాము నుండి అనుమతి

అందరికి మహాలఘునే..

నేడు భారీగా రానున్న ప్రముఖులు



**తిరుమల, డిసెంబరు 31, ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవాలయాలలో పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠద్వార ప్రవేశానికి తిరుమలేశుని ఆలయంలో తిరుమల తిరుపతిదేవస్థానం సకల ఏర్పాట్లు చేపట్టింది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత సోమవారం వేకువజామున 1.30గంటల తరువాత వైకుంఠద్వారాలు తెరచి 2గంటలకు రాజ్యాంగ హోదాలోని ప్రముఖులుకు, ప్రజాప్రతినిధులకు దర్శనం చేయిస్తారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే టిటిడి అధికారులకు ప్రముఖుల రాక జాబితా అందింది. ప్రముఖులకు ఒక్కొక్కరికి రెండు గదులు కేటాయించేలా కార్యాచరణ సిద్ధం చేశారు.

టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ వీరబ్రహ్మం స్వయంగా ఈ ఏర్పాట్లనుపర్యవేక్షిస్తున్నారు. అందరికీ సంతృప్తికరంగా వసతి, వైకుంఠ ద్వార దర్శనం చేయించేందుకు అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. సామాన్యభక్తులు కూడా భారీగానే రోజుకు 50వేల టోకెన్లు పొంది తిరుమలకు చేరుకోనుండటంతో అసౌకర్యాలు లేకుండా చూస్తున్నారు. అదనపు క్యూలైన్లలో, వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు. కాఫీ, పాలు, టీ, అల్పాహారం అందిం చేలా శ్రీవారి సేవకులను నియమించారు.

జనవరి 2వతేదీ నుంచి 11వరకు అందరికీ మహాలఘులోనే వైకుంఠ ద్వార దర్శనాలు చేయిస్తారు. రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించాలని నిర్ణయించారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు వచ్చే భక్తులు తప్పనిసరిగా మాస్క్ ధరించి, కోవిడ్ నెగిటివ్, వ్యాక్సినేషన్ సర్టిఫికెట్‌తో రావాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఇదిలా ఉండగా నేటి అర్ధరాత్రి తరువాత 2023 నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 1కి స్వాగతం పలుకుతూ అంతా మంచి జరగాలని ఆకాంక్షిస్తూ తిరుమలకు చేరుకున్న ప్రముఖులు కూడా వెంకన్నను దర్శించుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన హైకోర్టు న్యాయమూర్తులు, ఆయా రాష్ట్రాల మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతి నిధులు తిరుమలలో ఉన్నారు. యధావిధిగా ఆదివారం ఉదయం అందరికీ విఐపి బ్రేక్‌లో వెంకన్న దర్శనం చేయించి ఆ తరువాత సర్వదర్శనం అనుమతిస్తారు.



హాస్యబ్రహ్మ శంకరనారాయణను సత్కరిస్తున్న ప్రముఖులు

## శంకరనారాయణకు 'హాస్య కిరీటి' బిరుదు ప్రదానం

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 31, ప్రభాతవార్త:** మండపల్లి ఆర్ట్స్ అసోసియేషన్ 22వ వార్షికోత్సవం రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శనివారం రాత్రి రవీంద్రభారతిలో హాస్యబ్రహ్మ శంకరనారా యణకు హాస్యావధాన రజతోత్సవం సందర్భంగా 96వ పురస్కారం 'హాస్య కిరీటి' బిరుదు ప్రదానోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా పాల్గొన్న జంధ్యాల చంద్రభాస్కర శాస్త్రి, డిఎస్ఎన్ మూర్తి, కృష్ణకుమార్, ఫణి ప్రకాష్, చోప్పన నరసింహా రావు తదితరులు శంకరనారాయ ణకు బిరుదును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు పత్రికలలో పనిచేసి ప్రజల కోసం విశేషంగా కృషి చేసిన హాస్యబ్రహ్మ శంకరనారాయణకు హాస్య కిరిటి బిరుదు ప్రదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. తన హాస్యంతో అందరిని నవ్విస్తున్న శంకరనారాయణ జీవితంలో మరిన్ని బిరుదులు, అవార్డులు పొందాలని వారు అకాంక్షించారు. శంకరనారాయణ రచించిన వెంకటేశ్వర శతకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 'ప్రేమకు-పరాకాష్ట' అనే సందేశాత్మక నాటిక ప్రదర్శన జరిగింది.

## పోలీస్ రిక్రూట్‌మెంట్‌పై సమస్యలు పరిష్కరించే దాకా

# నిరసనలు కొనసాగిస్తాం: జానారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 31:** పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించాలని కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి డిమాండ్ చేశారు. నిబంధనలు సవరించాలన్న నిరుద్యోగుల అభ్యర్థనను పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

వారికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ఆందోళన చేసిన విషయాన్ని జానారెడ్డి గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నిరసనలు చేస్తున్న వారిని అరెస్ట్ చేయడానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చారో... సమస్య పరిష్కారం విషయంలోనూ అంతే చిత్తశుద్ధితో వ్యవహరించాలని జానారెడ్డి సూచించారు. అరెస్ట్ చేసిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను విడిచి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆందోళన చేస్తున్న వారిని ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి... సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని జానారెడ్డి కోరారు.



## సర్పంచ్‌లు బిజెపి ట్రాప్‌లో పడి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 31:** కేంద్రం కావాలనే రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఆపుతోందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. దీని వల్ల కొంత ఆర్థిక ఇబ్బంది ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి సుమారు రూ.1,100 కోట్ల నిధులు రావాల్సి ఉండగా... రైతు కల్లాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.151 కోట్లు ఖర్చు చేయడాన్ని తప్పుగా భావించి నిధులు ఆపుతుందని విమర్శించారు. రాష్ట్రంలోని పంచాయతీ రోడ్ల మరమ్మత్తులపై సమీక్షించేందుకు శనివారం రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో అన్ని జిల్లాల సూపరింటెండెంట్ ఇంజనీర్లతో సమావేశ మయ్యారు. తర్వాత పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కొంత మంది సర్పంచులు బిజెపి ట్రాప్‌లో పడి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిధుల విషయంపై సర్పంచులకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతి పంచాయతీలో రోడ్లు అద్దంలా ఉండాలని, రోడ్లపై గుంతలు కనిపించకుండా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి ఇంజనీర్లను ఆదేశించారు. ఇటీవలే మంజూరు చేసిన 3,686 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం వేగవంతం చేయాలని... ప్రతి గ్రామంలోనూ వైకుంఠ దామాలు, ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు పూర్తి స్థాయిలో వినియోగంలోకి రావాలని ఆయన సూచించారు.

### పంచాయతీ రోడ్ల మరమ్మతుపై ఇంజినీర్లతో ఎర్రబెల్లి విడియో కాన్ఫరెన్స్

ప్రతి నియోజకవర్గానికి రూ.5 కోట్లతో రోడ్ల ప్రతిపాదనల కోసం జాబితా తయారు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో పింఛన్లు, రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్ వంటి పథకాలు లబ్దిదారులు, ప్రతి నెల వచ్చే మొత్తం, తెలంగాణ వచ్చాక ఆ గ్రామానికి అందిన మొత్తం వివరాలతో ప్రతి గ్రామ పంచాయతీలో బోర్డులు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

## సిఎం కెసిఆర్, సిఎస్ సోమేశ్‌కుమార్‌లతో ఇన్‌ఛార్జి డిజిపి అంజనీకుమార్ భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** పోలీసు శాఖ ఇన్‌ఛార్జి డిజిపిగా బాధ్యతలు చేబట్టిన అంజనీ కుమార్ శనివారం మధ్యాహ్నం ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు ఇంఛార్జి డిజిపిగా అవకాశం ఇచ్చిన సిఎం కెసిఆర్‌కు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో అంజ నీ కుమార్‌కు సిఎం శుభాకాంక్షలు తెలిపారు. కాగా సిఎం కెసిఆర్‌ను కలిసిన తరువాత అంజనా కుమార్ నేరుగా బిఆర్‌కు భవన్‌లో చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌ను కూ డా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంజనీ కుమార్‌ను సోమేష్ కుమార్ అభినందించారు.



శ్రీకాళహస్తీశ్వరుని సేవలో తెలంగాణ కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క

## శివయ్య సేవలో భట్టి విక్రమార్క

**శ్రీకాళహస్తి, డిసెంబరు 31, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని సేవలో తెలంగాణ కాంగ్రెస్ నేత మల్లు భట్టి విక్రమార్క కుటుంసభ్యులతో కలసి శనివారం పాల్గొన్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన స్వయంభువు శ్రీకాళహస్తీశ్వరుని దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని దర్శించుకున్న ఆయనకు ఆలయ మర్యాదలతో గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. అలాగే ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను తీర్థ ప్రసాదాలను అందించారు.

**ముక్కంటీశుని దర్శించుకున్న శ్రీలంక మంత్రి**

దేవతలకు నిలయమైన రాహుకేతు దోష నివారణ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వ రాలయానికి దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా విశేష సంఖ్యలు అతిధులు వస్తున్నారు. రాహుకేతు, కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకుంటున్నారు.

## 7న పోలింగ్ బూత్‌ల అధ్యక్షులతో నడ్డా వర్చువల్ మీటింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 31:** రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బిజెపి వ్యూహాలను పదను పెడుతోంది. ఇందులో భాగంగా క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే కొత్తగా బాధ్యతలు చేపట్టిన అసెంబ్లీ నియోజకవర్గాల బిజెపి పాలక్‌లు జనవరి 5,6,7 తేదీల్లో తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో మకాం వేయనున్నారు.

జనవరి 7న బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాష్ట్రంలోని అన్ని పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జీలతో వర్చువల్‌గా సమావేశం కానున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ రాష్ట్ర నాయకత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.

జేపీ నడ్డా వర్చువల్ కాన్ఫరెన్స్ కోసం అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో డిజిటల్ స్క్రీన్‌లు ఏర్పాటు చేయించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కనీసం 300 నుంచి 400 మంది బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు ఈ సమావేశాల్లో పాల్గొననున్నారు.

# సిరియాలో ఐఎస్ ఉగ్రదాడి

## 12మంది చమురు పరిశ్రమ ఉద్యోగుల మృతి



**జెడ్డా, డిసెంబరు 31:** సిరియాలో చమురు పరిశ్రమ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఇస్లామిక్ స్టేట్(ఐఎస్) ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో 12మంది మరణించారు. నూతన సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని ఐఎస్ ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడ్డట్లు భావిస్తున్నారు. ఉద్యోగులను తరలిస్తున్న మూడు బస్సులపై ఐఎస్ ఉగ్రవాదులు దాడులు జరిపారు. మరోవైపు ఐఎస్ గ్రూప్‌నకు చెందిన 52మంది మిలిటెంట్లను అరెస్ట్ చేసినట్లు సిరియన్, కుర్దిష్ సంస్థ ఎస్‌డిఎఫ్ తెలిపింది.

ఐఎస్ స్లీపర్ సెల్స్ లక్ష్యంగా ఆపరేషన్ అల్ జజీరా థండర్‌బోల్ట్‌లో భాగంగా ఉగ్రవాదుల ఏరివేత చేపట్టామని ఎస్‌డిఎఫ్ పేర్కొంది. గత కొన్నేళ్లుగా సిరియాలో ఆధిపత్యం కోసం పలు సాయుధ గ్రూపుల మధ్య పోరు జరుగుతోంది. సిరియాలోని చాలా ప్రాంతాలను ఇప్పటికే అధ్యక్షుడు అస్సద్ నేతృత్వంలోని బలగాలు ఆధీనంలోకి తెచ్చుకున్నాయి. అస్సద్‌కు రష్యా మద్దతు ఉంది. ఐఎస్‌పై పోరుకు ఎస్‌డిఎఫ్‌నకు అమెరికా అండగా నిలుస్తోంది. సిరియా ఉత్తర భాగంలోని కొన్ని ప్రాంతాలు తిరుగుబాటుదారులు, ఎస్‌డిఎఫ్ ఆధీనంలో ఉన్నాయి.

## మహాన్యాసపూర్వక ఏకాదశ అభిషేకాల్లో జమ్ముకాశ్మీర్ గవర్నర్

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయం భువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాల యం దక్షిణ భారత దేశంలోని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి. ఇక్కడ నిర్వహించే పూజలు, అభిషేకాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ నేప ధ్యంలో రాజకీయ నాయకులు, అధికారులు అధిక సంఖ్యలో హాజరౌతున్నారు. ఈ నేపధ్యంలో శనివా రం జమ్మూ-కాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా కుటుంబ సభ్యులతో వచ్చారు. వారికి ప్రోటో కాల్ మేరకు దక్షిణ గోపురం వద్ద ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ వికె సాగర్‌బాబు, ఆర్డీవో రామారావులు వేదపండితులతో స్వాగతం పలికారు. ఆయన ఆలయంలో నిర్వహించే మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిపించుకోవాలని కోరారు. సాయంత్రం ఆల యంలో ఈ అభిషేక సేవల్లో గవర్నర్‌పాల్గొన్నారు.

అభిషేకాల తరువాత ఆయనకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆయనకు ప్రత్యేకాశీర్వ చనాలు, స్వామి అమ్మ వార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. ప్రోటో కాల్ మేరకు ఏర్పాట్లను శ్రీకాళ హస్తి ఆర్‌డిఓ రామా రావు పర్యవేక్షించారు. ఎపి ఆర్‌ఓ శ్రీనాద్, శ్రీని వాసరాజు, డివైయస్‌పి విశ్వనాధం, ఎస్ఐ తిమ్మ య్య బందోబస్తును నిర్వహించారు.



జమ్ము కాశ్మీర్ గవర్నర్‌కు స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందిస్తున్న ఇఓ వికె.సాగర్‌బాబు

# ఒడిశాలో మరో రష్యన్ మిస్సింగ్

## పుతిన్ వ్యతిరేకి కావడంతో అనుమానాలు?

**భువనేశ్వర్, డిసెంబరు 31:** రష్యాకు చెందిన ఇద్దరు పౌరులు ఒడిషాలోని ఒకే హోటల్‌లో అనుమానాస్పద స్థితిలో మరణించిన ఘటన మరువకముందే మరో రష్యన్ పౌరుడు కనిపించకుండా పోయారు. తాజాగా అదృశ్యమైన వ్యక్తి కూడా పుతిన్ వ్యతిరేకి కావడంతో కలకలం రేపుతోంది. కొంతకాలంగా పూరీ నగరంలో ఉంటున్న రష్యన్ ఒకరు కొన్నిరోజులుగా కనిపించడంలేదని అధికారులు తెలిపారు. నెల రోజుల క్రితం ఆ వ్యక్తి భువనేశ్వర్‌లోని రైల్వే స్టేషన్‌లో ప్లకార్డుతో కన్పించారు. నేను రష్యన్ శరణార్థిని. ఉక్రెయిన్‌పై యుద్ధానికి వ్యతిరేకం. పుతిన్‌కు కూడా వ్యతిరేకిని. సాయం చేయండ్జి అంటూ ప్లకార్డు పట్టుకొని వేడుకున్నారు. కొందరు అతని ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వ్యక్తిపై రైల్వే పోలీసులు విచారణ జరపగా.. అతడు రష్యన్ పౌరుడే అని తేలింది. ఇటీవల రాయగడలోని హోటల్‌లో రష్యా ఎంపి పావెల్ ఆంటోవ్, ఆయన స్నేహితుడు వ్లాదిమిర్ బైదెనోవ్ అనుమానాస్పద స్థితిలో మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటన వెలుగు చూసిన తర్వాత..పూరీలోని రష్యా వ్యక్తి కనిపించకపోవడం గమనార్హం. కొద్దిరోజులుగా అతడు కనిపించడంలేదని స్థానిక పోలీసులు తెలిపారు. అయితే, అతడి అదృశ్యం వెనుక అనుమానించదగ్గ కోణం ఏమీ లేదని, దర్యాప్తు జరుపుతున్నామని వారు తెలిపారు. కాగా, పుతిన్‌ను విమర్శించేవారిని మూడోకంటికి తెలియకుండా హతమారుస్తారనే ఆరోపణలున్నాయి. దాంతో, రష్యన్ల మరణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.





తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూ సేకరణ) శాఖ

**ఫారం -VI**

కలెక్టర్, జనగాం గారి ప్రాథమిక ప్రకటన

(చట్టం-30/2013లోని సెక్షన్ 11(1) సబ్ రూల్-1 రూల్ 19 ప్రకారం)

యస్.డి.సి.ఫైల్ నెం.బి/56/2022 తేది: 21.11.2022
కలెక్టర్, ఫైల్ నెం. బి2/ /2022 తేది: .11.2022
గెజిట్ నెం.

ఈ దిగువ నిర్దిష్ట పరచిన జనగాం జిల్లా పాలకుర్తి మండలము వావిలాల గ్రామములో ఉన్న భూమి మొత్తం విస్తీర్ణం 4.17¾ గుంటలు దేవాదుల ప్రాజెక్టులో (జె.సి.ఆర్.జి.ఎల్.ఐ.పి) భాగంగా 14 ఎల్ ఆఫ్ 7 ఎల్ డిస్ట్రిబ్యూటరి ఆఫ్ నష్కల్ మెయిన్ కెనాల్ నిర్మాణ నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 30/2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం (నం.30/2013)లోని సెక్షన్ 6(2) మరియు 10(4) ననుసరించి మినహాయించదగిన పరిధిలో ఉన్నందున చాప్టర్ 2లోని సామాజిక ప్రభావము అధ్యయన నివేదిక మరియు చాప్టర్ 3లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు వర్తించవు.

నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునరుపాధి అంశములకు అదనపు కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ జనగాంగారిని ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమించబడినారు. జనగాం జిల్లా పాలకుర్తి మండలము వావిలాల గ్రామములో ఉన్న భూమి మొత్తం విస్తీర్ణం 4.17¾ గుంటలు ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

**అనుబంధము**

14 ఎల్ ఆఫ్ 7 ఎల్ డిస్ట్రిబ్యూటరీ ఆఫ్ నష్కల్ మెయిన్ కెనాల్

గ్రామము : వావిలాల మండలం : పాలకుర్తి జిల్లా : జనగాం

| క్రమ సం. | సర్వే నెంబర్ | టైటిల్ రకం | భూమి రకం మెట్ట/తరి | భూసేకరణ చేయు విస్తీర్ణము | పట్టాదారు / అనుభవదారు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 210 | పట్టా | ఖుష్కి | 0.19 | దొంగరి మల్లయ్య తండ్రి : మాణిక్యయ్య దొంగరి కిష్టయ్య తండ్రి : మాణిక్యయ్య | |
| 2 | 211 | పట్టా | ఖుష్కి | 0.10 ¼ | మునుగు నారాయణ తండ్రి : సత్తయ్య | |
| 3 | 211 | పట్టా | ఖుష్కి | 1.00 | భుక్య హచ్య తండ్రి : కిష్ట | |
| | | | మొత్తం | 1.10¼ | | |
| 4 | 199 | పట్టా | ఖుష్కి | 0.05 ¼ | భుక్య లచ్చియా తండ్రి : కిష్ట | |
| 5 | 199 | పట్టా | ఖుష్కి | 0.08 ¼ | భుక్య లచ్చియా తండ్రి : కిష్ట | |
| 6 | 199 | పట్టా | ఖుష్కి | 0.08 ¾ | మహంకాళి శ్రీను తండ్రి : సోమయ్య | |
| 7 | 199 | పట్టా | ఖుష్కి | 0.20 ¼ | మహంకాళి సురేష్ తండ్రి : సోమయ్య | |
| 8 | 199 | పట్టా | ఖుష్కి | 0.03 ½ | యాట వెంకన్న తండ్రి : సోమయ్య | |
| | | | మొత్తం | 1.06 | | |
| 9 | 200 | పట్టా | ఖుష్కి | 0.15 | యాట వెంకన్న తండ్రి : సోమయ్య | |
| 10 | 200 | పట్టా | ఖుష్కి | 0.07 ½ | మహంకాళి శ్రీను తండ్రి : సోమయ్య | |
| 11 | 200 | పట్టా | ఖుష్కి | 0.20 | మహంకాళి శ్రీను తండ్రి : సోమయ్య | |
| | | | మొత్తం | 1.02½ | | |
| 12 | 201 | పట్టా | ఖుష్కి | 0.01¾ | బాట | |
| 13 | 201 | పట్టా | ఖుష్కి | 0.18 ¼ | భుక్య హరిసింగ్ తండ్రి : సుక్యా | |
| | | | మొత్తం | 0.20 | | |
| | | | పూర్తి మొత్తం | 4.17¾ | | |

వృక్షములు / నిర్మాణములు

గ్రామము : వావిలాల మండలం : పాలకుర్తి జిల్లా : జనగాం

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | భూసేకరణ చేయు విస్తీర్ణము | పట్టాదారు /అనుభవదారు | వృక్షములు | నిర్మాణములు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 211 | 0.10 ¼ | మునుగు నారాయణ తండ్రి : సత్తయ్య | తుమ్మ-1, తాటి-4 వేప-3 | పైపు లైన్-6 | |
| 2 | 2 | 1.00 | భుక్య హచ్య తండ్రి : కిష్ట | 108-టేకుచెట్లు 12-మామిడి | పైపు లైన్-12 | |
| 3 | 199 | 0.05 ¼ | భుక్య లచ్చయ్య తండ్రి : కిష్ట | తాటి-8 నమిలినార-1 | - | |
| 4 | 200 | 0.15 | యాట వెంకన్న తండ్రి : సోమయ్య | చింత-1 | బావి-1 | |

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితులు పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం. 30/2013)లోని నియమములోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, జనగాం మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, యల్.ఎ.ఆర్ & ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయము వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, జనగాంగారు, ప్రత్యేక ఉప కలెక్టర్ యల్.ఎ.ఆర్ & ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన తెలిపిన భూములలోని ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, జనగాం గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు. భూసేకరణ విషయములో సంబంధింత భూయజమానులకు ఏమైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్/ భూసేకరణ అధికారి యల్.ఎ.ఆర్ & ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గార్లకు ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినముల లోపల వారి అభ్యంతరములు లిఖితపూర్వకంగా తెలియజేయవలసియుండి.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ, యల్.ఎ.ఆర్ & ఆర్, యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం.
సం/-అదనపు కలెక్టర్ జనగాం
సం/-జిల్లా కలెక్టర్ జనగాం

DIPR.RO.NO: 1066/LA/PP/Advt/Pub/2022-23






'వాల్తేరు వీరయ్య' మూవీలో చిరంజీవి, రవితేజ

# ఎన్‌బికె 108 తొలి షెడ్యూల్ కంప్లీట్

నందమూరి బాలకృష్ణ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి క్రేజీ ప్రాజెక్టు ఎన్‌బికె 108 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ప్రొడక్షన్ డిజైనర్ రాజీవన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో వేసిన భారీ జైలు సెట్‌లో మాసివ్ యాక్షన్ సీక్వెన్సులతో తాజాగా టీం మొదటి షెడ్యూల్ పూర్తిచేసుకుంది.. ఈ యాక్షన్ సీక్వెన్స్‌కి వెంకట్ మాస్టర్ యాక్షన్ కొరియోగ్రఫీ చేశారు.. ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణ శరత్‌కుమార్‌తోపాటు మరికొందరు ఆర్టిస్టులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.. ఈ సెట్‌లోనే ఎన్‌బికె 108 యూనిట్ నూతన సంవత్సర వేడకలను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు.. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై గారపాటి,హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. బాలకృష్ణ మునుపెన్నడూ లేని విధంగా కన్పించబోతున్నారు. సినిమాలో ఆయన మార్క్ మాస్ అండ్ యాక్షన్ , అనిల్ రావిపూడి మార్క్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయి.. బాలకృష్ణ స్టార్‌డమ్‌ను దృష్టిలోపెట్టుకుని అనిల్ రావిపూడి ఓ పవర్‌ఫుల్ కథను రాశారు. ఈచిత్రంలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల కీలకపాత్రలో నటిస్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు..

# నాచురల్‌స్టార్ నాని 30 చిత్రం



ఫ్యామిలీ ఆడియెన్స్‌తోపాటు మాస్‌లోనూ ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్న అరుదైన నటుడు నాచురల్‌స్టార్ నాని, ప్రస్తుతం నాని నటిస్తున్న చిత్రం 'దసరా'.. ఈచిత్రం మునుపెన్నడూ చూడని మాస్ క్యారెక్టర్‌లో ఆయన కన్పించనున్నారు. విలక్షణమైన కథలకు ప్రయత్నించే నాని తన మైల్‌స్టోన్ 30వ ప్రాజెక్టును ప్రకటించారు. నాని 30 వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1గా రూపొందనుంది.. మోహన్ చెరుకూరి తన స్నేహితురాలు డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, మూర్తి కెఎస్, మంచి కంటెంట్ సినిమాలు తీయటానికి బిగ్‌స్క్రీన్‌పై వారి కథ, కథనంతో వైవిధ్యం చూపాలనే దృక్పథంతో ఈ బ్యానర్‌ను ప్రారంభించారు. ఈ ముగ్గురూవివిధ సొంత వెంబచర్లు కలిగి ఉన్నారు.. చిననాటి నుంచి వీరికి సినిమాలపై ప్రధాన ఆసక్తి.. వారి నిర్మాణంలో మల్టీపుల్ ప్రాజెక్టును సెట్ చేశారు.. తొలి చిత్రంగా నాని 30వ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తమకు అవకాశం ఇచ్చిన నానికి కృతజ్ఞతలు తెలిపారు. నాని హీరోగా నటించబోతున్న ఈచిత్రం కచ్చితంగా విలక్షణమైన చిత్రం అవుతంఉది.. మేకర్స్ జనవరి 1న సాయంత్రం 4.05 గంటలకు నాని 30 ప్రాజెక్టును ఆవిష్కరిస్తారు. ఈచిత్రానికి దర్శకుడు, ఇతర ముఖ్యమైన వివరాలను ఆదివారం తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.






# మెరుమిట్లు గొలిపే అందం

జాన్వీ కపూర్ నెట్టింట ఎంత సంచలనాలు చేస్తుందో తెలియంది కాదు.. అందులోనూ మిరుమిట్లు గొలిపే చీరందంలో కుర్రకారు కంటికి కునుకులేకుండా చేస్తుంది.. అమె అందానికి ఎన్ని హృదయాలు గాయపడతాయో తెలియటం లేదని అంటున్నారు. కాగా తాజాగా మరోసారి అమ్మడు అలాంటిదే చేసింది గులాబీ వర్ణం చీరలో పరువాలను అవిష్కరించేలా అన్పించింది. షోల్డర్ నెక్ జాకెట్‌తో ఆకట్టుకుంది.. ప్రస్తుతం ఈ ఫొటో అంతర్జాలంలో వైరల్‌గా మారింది. అంతకు మించి కుర్రాళ్ల గుండెల్లో మంటలు రాజేసింది. కెరీర్ సంగతి చూస్తే 2022లో రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# రాజయోగం సక్సెస్‌మీట్

సాయిరోనక్, అంకిత సాహా, బిస్మినాస్ హీరోహీరోయిన్లుగా నటించి ఇటీవలే ప్రేక్షకుల ముందు కొచ్చిన సినిమా రాజయోగం.. ఈచిత్రానికి శ్రీ నవబాలా క్రియేషన్స్ , వైష్ణవి నటరాజ్ ప్రొడక్షన్స్ పతకాలపై మణి లక్ష్మణ్‌రావు నిర్మించారు. దర్శకుడు రామ్ గణపతి తెరకెక్కించిన ఈసినిమా విడుదలై అన్ని చోట్లా మంచి స్పందన తెచ్చుకుని ఘన విజయం సాధించింది.. ఈసందర్భంగా యూనిట్ హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించింది. దర్శకుడు రామ్‌గణపతి మాట్లాడారు.. మా సినిమాకు థియేటర్ల నుంచి సూపర్బ్ స్పందన వచ్చిందన్నారు. ఒక్క క్షణం కూడ స్క్రీన్ నుంచి



చూపు తిప్పుకోకుండా చూస్తున్నామని ప్రేక్షకులు చెబుతున్నారన్నారు. ఇది తనకు తొలి సినిమా అయినా , అనుభవజ్ఞుడైన దర్శకుడిగా తెరకెక్కించానని అనే ప్రశంసలు వస్తున్నాయన్నారు.. హీరో సాయి రోనక్ మాట్లాడుతూ, సినిమాకు వస్తున్న స్పందన చూస్తుంటే మేం పడిన కష్టానికి మంచి ఫలితం దక్కిందని అన్పిస్తోందన్నారు. రాజయోగం లాంటి మంచి చిత్రాలను ఎంకరేజ్ చేయాలని కోరుతున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ అంకిత సాహా, నటుడు తాగుబోతు రమేష్, నటుడు శకలక శంకర్ తదితరులు మాట్లాడారు.

# మెగా, మాస్‌ల విశ్వరూపం 'వాల్తేరు వీరయ్య'

పూనకాలు లోడింగ్ ఏంటి ..దీని గురించి క్లారిటీ కావాలంటే.. మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ , దర్శకుడు బాబీ కొల్లి మూత్రీ మూవీ మేకర్స్ చిత్రం వాల్తేరు వీరయ్య..లోని నాల్గవ పాటలను చూడాల్సిందే.. ప్రేక్షకులు ఎంతగానోఎదురుచూస్తున్న మెగాస్టార్ చిరంజీవి , మాస్ మహారాజా రవితేజ పూనకాలు లోడింగ్ సాంగ్ సంధ్య 70ఎంఎంలో గ్రాండ్‌గా విడుదల చేశారు.. టైటిల్‌కు తగ్గట్టు పాట క్లాస్, మాస్ ప్రేక్షకులకు పూనకాలు తెప్పించింది.. మాస్ నంబర్‌లను స్కోర్ చేయటంలో మాస్టరైన రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ , అందరికీ పూనకాలు



తెప్పించేలా ఈ పాటను అవుట్ స్టాండింగ్‌గా కంపోజ్ చేశారు..ఈసందర్భంగా దర్శకుడు బాబీ మాట్లాడారు.. మెగా ఫ్యాన్స, పవర్ స్టార్ ఫ్యాన్స్‌కు, రవితేజ ఫ్యాన్స్‌కు అందరికీ వందనం అన్నారు. కళ్యాణ్‌బాబుగారికి ఇష్టమైన జాతరలాంటి సినిమా వస్తుందని తెలిపారు.. మనలానే కల్యాణ్‌గారు కూడ వాల్తేరు వీరయ్య కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. సినిమా మొత్తం పూనకాలు వస్తూనే ఉంటాయన్నారు. మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ విశ్వరూపం వాల్తేరు వీరయ్య అన్నారు. సినిమా అంతా జాతరలా ఉంటుందన్నారు. 13న తేదీన పూనకాలు లోడింగ్ ఎనర్జీ ఏస్థాయిలో ఉంటుందో అందరూ చూడబోతున్నారని అన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ, ఈసినిమా చేసే అవకాశం ఇచ్చిన మెగాస్టార్ చిరంజీవి గారికి చాలా కృతజ్ఞతలు అన్నారు. అలాగే అడిగిన వెంటనే ఒప్పుకున్న రవితేజకు థాంక్స్ అన్నారు. వాల్తేరు వీరయ్యను గొప్పగా తీసిన దర్శకుడు బాబీకి థాంక్స్ అన్నారు. సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు. జనవరి 13న ఇంటకంటే ఎక్కువ ఆనందపడతారని అన్నారు. కార్యక్రమంలో కోన వెంకట్, రోల్ రిడా తదితరులు మాట్లాడారు.

# యాక్షన్స్ సీక్వెన్స్‌లు పవర్‌ఫుల్‌గా ఉంటాయి:



ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మెగాస్టార్ చిరంజీవి బాబీ కొల్లి కాంబినేషన్‌లో వాల్తేరు వీరయ్య, నటసింహ నందమూరి బాలకృష్ణ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వీరసింహారెడ్డి చిత్రాలు 2023 సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్నాయి.. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూ స్తున్న వాల్తేరు వీరయ్య జనవరి 13న విడుదల కానుంది.. ఈ రెండు చిత్రాలకు రామ్‌లక్ష్మణ్ మాస్టర్స్ యాక్షన్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు.

**మీ యాక్షన్ ప్లాన్ ఎలా ఉంటుంది? యాక్షన్‌ను ఎలా డివైడ్ చేసుకుంటారు?**

యాక్షన్ సినిమాలు ఇద్దరిలో ఎవరికైనా రావచ్చు... మా అదృష్టం ఏంటంటే. .ఇద్దరం ఉన్నాం కాబట్టి రెండు ఆప్షన్స్‌ను డైరెక్టర్‌గారి దగ్గరకి తీసుకెళ్తాం.. అందులో ఒక అప్షన్ డైరెక్టర్‌గారికి నచ్చుతుంది.. మేం ఇలాగే ప్లాన్ చేసుకుంటాం.

**ఇపుడు ప్రతి ఫైట్‌కి కాన్సెప్ట్ ఉంటుంది కదా?**

ఫైట్‌కి కాన్సెప్ట్ ఉండల్సాందే.. లేకపోతే ఫైట్‌కి పరిపూర్ణత రాఉద.. ఫైట్ అనేది ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ ప్రేక్షకుడికి బోర్‌కొట్టదు..ఒక ఎంటర్‌టైన్‌మెంట్ ఎమోషన్, క్యారెక్టరైజేషన్, కొత్తదనం,నుయాడ్ చేసి ఒక కాన్సెప్ట్‌గా ఫైట్‌ని కంపోజ్ చేయటం వల్ల థియేటర్‌లోప్రేక్షకులు విజల్స్, చప్పట్లు కొట్టి మరీ ఎంజాయ్ చేస్తారు.. క్యారెక్టరైజేషన్, బాడీ లాంగ్వేజ్ ప్రకారం కూడ యాక్షన్ డిజైన్ చేయాలి. వీరసింహారెడ్డిలో బాలయ్యబాబుగారు చైర్‌లో కూర్చుని ఉంటారు. ఎదురుగా రౌడీలు వస్తుంటారు. బాలయ్యగారి క్యారెక్టరైజేషన్ ప్రకారం.. ఈ రౌడీలలని కూడ నిల్చునకొట్టాటా? అనే ఆలోచన వచ్చింది.. దీంతో బాలయ్యగారు చైర్‌లో కూర్చునే ఒక పవర్‌ఫుల్ ఫైట్‌ని కంపోజ్‌చేశాం. చైర్‌లో కూర్చునే ఫైట్ చేయెచ్చు. అనే మూడ్ చాలా అద్భుతంగా క్రియేట్ అయ్యింది. అది బాలయ్య గారి క్యారెక్టరైజేషన్‌లో ఉన్న మ్యాజిక్.

**వాల్తేరు వీరయ్య ఇంటర్వెల్ ఎపిసోడ్ చేయటానికి ఎన్ని రోజులు పట్టింది?**

15 రోజులు పట్టింది.. కంటెంట్ డిమాండ్ చేసినపుడు ఎన్నిరోజులైనా అనుకున్నది సాధించే వరకూ పనిచేయాల్సిందే.. ఈ విషయంలో మైత్రీ మూవీ మేకర్స్ఐ నిర్మాతలకు కృతజ్ఞతలు చెప్పాలి.. సినిమాను ఎంతగానో ప్రేమిస్తారు. ఖర్చు గురించి ఆలోచించరు.. ఎక్కడా రాజీ పడకుండా సినిమాలను నిర్మిస్తారు.


**ఇద్దరు పెద్దస్టార్ల మూవీస్ సంక్రాంతికి వస్తున్నాయి. ఇద్దరు అభిమానులు మెచ్చేలా యాక్షన్ సీన్స ఎలా బ్యాలెన్స్ చేశారు?**

చిరంజీవిగారి వాల్తేరు వీరయ్య, బాలకృష్ణగారి వీరసింహారెడ్డి రెండు భిన్నమైన కథలు, దర్శకులు బాబీ, గోపీచంద్ మలినేని రెండు భిన్నమైన క్యారెక్టరైజేషన్స్ , బాడీ లాంగ్వేజ్ రాసుకున్నారు.. రెండు డిఫరెంట్‌గా ఉండటం వల్ల క్యారెక్టరైజేషన్ బాడీ లాంగ్వేజ్ తగ్గట్టు యాక్షన్ కంపోజ్ చేయటం జరిగింది.

**ఈ మధ్య పాటలో కూడ యాక్షన్ కంపోజ్ చేస్తున్నారు కదా.? ఈ ట్రెండ్‌ను ఎలా చూస్తారు?**

ఇది మాకు సహాయపడే ట్రెండ్. పాటకు ఫైట్ కంపోజ్ చేయటం మాకూ ఒక సవాల్‌గా కొత్తగా ఉంటుంది.

# ఉల్లాస ఉత్సాహాల కలబోత నూతన సంవత్సరం



'హ్యాపీ న్యూఇయర్ వచ్చేసింది. జోరుగా హ్యాపీగా వెల్కమ్ చెప్పేద్దామా. కొత్తకొత్త ఊహల్లో తేలిపోదామా, మనసులోని ఆశలన్నీ పంచుకుందామా!' కొత్తకొత్త ఊహల్లో తెలిపోతూ ఆశల్ని తోటి వారితో పంచుకోవడానికి కొత్త సంవత్సరం వచ్చే సిద్ధం అవుతాము. డిసెంబరు 31 రాత్రి 11 గంటలు దాటిన దగ్గర నుంచి రాత్రి 12.00 ఎప్పుడు అవుతుందని అపురూపమైన మధుర క్షణాల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు అందరు. 2023 సంవత్సరానికి స్వాగతం పలకడానికి. గత జ్ఞాపకాలను నెమరి వేసుకుంటూ కొత్త ఆశలకు, ఆశయాలకు ఊపిరి పోస్తూ నిన్నటి వరకు గడిపాము. ఇప్పుడు నూతన సంవత్సరాన్ని జరుపుకోవడానికి అందరూ ఎంతో ఉత్సాహంగా వస్తుంది. రాబోయే ఏడాది అందరికీ అద్భుతంగా ఉండాలని ఆశిద్దాం. సరికొత్తనూతన ఉషోదయ కాంతులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదాం.

మన పెద్దలు మొదటిసారిగా 4000 సంవత్సరాల క్రితం ఈ నూతన సంవత్సరాన్ని జరుపుకున్నారు. ఆ రోజున రాత్రి యొక్క చీకటిని ప్రకాశవంతమైన కాంతి తుడిచి వేస్తుంది. అర్ధరాత్రి నిశ్శబ్ద సంగీతంతో పులకరిస్తుంది. 4వేల సంవత్సరాలలో చాలా మార్పులు వచ్చాయి.



నూతన సంవత్సరం జరుపుకునే విధానాలు మారాయి. కానీ సంబరాలు మాత్రం ఆగలేదు. అప్పట్లో దీనికి జనవరి ఒకటో తేదీతో ఎటువంటి సంబంధం లేదు. కొత్త సంవత్సరాన్ని బేబీ ల్యాండ్ అనే ప్రదేశంలో బేబిలాండ్ క్యాలెండర్ అమల్లోకి వచ్చినప్పటి నుండి జరుపుకుంటున్నారు. ఈ క్యాలెండర్‌ను మొట్టమొదట మెసపటోమియాలో అంటే ఇరాక్‌లో అమలులో ఉండేది. నిజానికి ఈ క్యాలెండర్ సూర్యచంద్రుల కదలికలపై తయారు చేశారు. దీనిలో మార్చి నెల మొదటి నెలగా ఉండేది. ఈ మార్చి నెలలో వచ్చే వసంత రాత్రిని అంటే 21వ తేదీని నూతన సంవత్సరంగా పరిగణించి 'అకీటు' అని పేరుతో వేడుకలు జరుపుకునేవారు. మెసపటోమియాలో గొప్ప రాజుగా గుర్తింపబడిన రొములే 700 బిసిఇ.లలో పరిచయం చేసి రోమేనియన్ క్యాలెండర్ను అనుసరించేవారు. ఈ రొమేనియన్ క్యాలెండర్‌లో పది నెలలు మాత్రమే ఉండేవి. అంటే 304 రోజులే ఉండేది. మార్చి నుంచి డిసెంబరు వరకు ఉండేది. మిగిలిన శీతాకాలం మొత్తాన్ని పట్టించుకోకుండా అలా వదిలేసారు. 44 బిసిఇ క్యాలెండర్ వేరుగా ఉండేది. ఆ క్యాలెండర్ ప్రకారం చేసుకునేవారు అందరూ. ఈ 365 రోజులని 10 నెలలకి కుదించారు. ఆ తర్వాత 753 బిసిఇ. కాలంలో పాపులెస్ అనే రాజుకి ఈ క్యాలెండర్ నచ్చక ప్రతి నెలకి 30 రోజులు ఉండాలని చెప్పి విభజించారు. మార్చి 21న అంటే వసంత పంచమి రోజున ఉన్న కొత్త సంవత్సరాన్ని జనవరి ఒకటో తేదీకి మార్చారు. ఈ జనవరి అనే పేరు కూడా జోనస్ అనే పేరు . జనవరి 1న అన్ని దేశాలతో పాటు మన దేశం కూడా నూతన సంవత్సరాన్ని జరుపుకుంటుంది. బ్రిటిష్‌వారు భారతదేశాన్ని చాలాకాలం పాలించారు. వీరు కూడా జనవరి 1న కొత్త సంవత్సరాన్ని ప్రారంభించారు. అన్ని దేశాలలోలాగే ఇది భారతదేశంలో కూడా అనుసరించడం ప్రారంభించారు. భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లో నూతన సంవత్సరాన్ని కచ్చితంగా జరుపుకుంటారు. ఏ మతం వారైనా, ఏ ప్రాంతంలో జీవిస్తున్న కూడా అందరూ ఏకమై జరుపుకుంటారు. ప్రాంతాలు, సంస్కృతి, సంప్రదాయాలను బట్టి వేడుకలు చేసుకుంటారు భూ భ్రమణాన్ని బట్టి వివిధ టైమ్ జున్‌ల కారణంగా ఒక్కో ప్రాంతంలో ఒక్కోసారి కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. పసిఫిక్ మహాసముద్రంలోని లైన్ దీవులు మరియు టోంగాలో నూతన సంవత్సరాన్ని స్వాగతించే మొదటి ప్రదేశం కాగా, అమెరికన్ నమోవా, బేకర్ ఐలాండ్ మరియు హౌ ల్యాండ్ ఐలాండ్ చివరి ప్రదేశాలు.

ఇలా అనేక అంశాలను ఆధారం చేసుకుని మొదలైన ఈ నూతన సంవత్సరం ప్రతి ఏటా డిసెంబర్ 31న తేదీ రాత్రి నుంచి సంబరాలు మొదలవుతాయి. పిల్లలైతే ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉరకలు వేస్తూ ' హ్యాపీ న్యూ ఇయర్' అంటూ సంబరాలు చేసుకుంటారు. భక్తి ప్రపత్తులతో ఉన్న పెద్దవారు అర్ధరాత్రి అయినా సరే గుడికి వెళ్లి దైవ దర్శనం చేసుకుంటారు. ఆ రోజున స్నేహితులు, బంధువులు అందరూ కలుసుకొని విందులు, వినోదాలు, ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉరకలు వేస్తూ 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ సంబరాలు చేసుకుంటారు. ఆ రోజున స్నేహితులు, బంధువులు అందరూ కలుసుకొని వింధులు, వినోదాలు, ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతారు. రాత్రి 12 గంటలకు ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటారు. ఇవన్నీ కూడా మన పెద్దలు మన జీవన విధానానికి అనుగుణంగా ఏర్పాటు చేసినవి. 'కమ్మని కలలకు ఆహ్వానం, చక్కని చెలిమికి శ్రీకారం పలికిన నా పాటకి ప్రాణం అంకితం అన్నది నా హృదయం, హ్యాపీ న్యూ ఇయర్! హ్యాపీ న్యూ ఇయర్! .. 'అన్న ఓ సినీ మహాకవి పాట చందాన.. ఇలా మధురమైన ప్రతిక్షణం నిలుస్తుంది. జీవితాంతం. ఈ కొత్త ఏడాదిలో అలాంటి క్షణాలు ఎన్నో అందరూ ఆస్వాదించాలి. అలాగే కొత్త పంట చేతికి వస్తుంది. గంగిరెద్దులు రంగవల్లులతో స్వాగతం పలుకుతుంది ఈ నూతన సంవత్సరం. ఉప్పొంగే ఉత్సామాలను, చిగురించే సంతోషాలను, విరబూసే ఆనందాలను పంచుతుంది కష్టాలు ఎన్నైనా రానీయండి. సవాళ్లు ఎన్నైనా ఎదురవనీయండి. అందరం కలిసి మెలసి తీసుకురావాలని ఇంకా ఆనందోత్సాహాలు, విజయాలను, సంపదలు, సంతృప్తి సమృద్ధిగా లభించాలని కోరుకుందాం. ఇంకా అందమైన మనసుతో ప్రకృతిలోని అందాలన్నీ సరికొత్త ఉత్తేజాన్ని రాబోయే సరికొత్త ఆనందాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో, అష్టైశ్వర్యాలతో నవ్వుతూ తుళుతూ కేరింతలు కొడుతూ అందరి జీవితాలు నిండిపోవాలి. గత జ్ఞాపకాలను నెమరువేస్తూ కొత్త ఆశలకు ఉపిరి పోస్తూ అభ్యుదయం ఆకాంక్షిస్తూ ముందుకు సాగుదాం. ఇలా ముందుకు సాగుతూ కేవలం సంతోషం గురించి మాత్రమే ఆలోచిద్దాం గతాన్ని పక్కకు పెట్టి, మన జీవితంలో ప్రతిక్షణం సుగంధ భరితం. స్వచ్ఛమైన గాలి, మంచి ఆలోచనలతో, కొత్త టాలెంట్‌తో, సరికొత్త ఉత్సాహంతో అత్యంత మధురమైన ఆదివారం, అద్భుతమైన సోమవారం, రుచికరమైన మంగళవారం, అద్భుతమైన బుధవారం, కృతజ్ఞతతో కూడిన గురువారం స్నేహపూర్వక శుక్రవారం, విజయవంతమైన శనివారంతో వారం, నెల, సంవత్సరం మొత్తం ఇలానే సాగిపోవాలి. అలాగే చేదు తీపి జ్ఞాపకాల సంవత్సరాన్ని మంచి జనవరిని సరికొత్త జీవితానికి ప్రారంభంగా ఆహ్వానిద్దాం. ఫిబ్రవరిలో ప్రేమ, మార్చికి శాంతి ఏప్రిల్ ఆనందం, మేకి వినోదం, జూన్ సంతోషం, జులైలో ఆహ్లాదం, ఆగస్టులో నవ్వులు పువ్వులు విరబూయిద్దాం. సెప్టెంబర్లో ఉల్లాసం, అక్టోబర్లో ఉత్సాహం, నవంబర్లో కేరింతలు, డిసెంబర్లో అన్నిటిని మించిన ఆనందాన్ని మనకు మనమే ఆస్వాదించుకుంటూ అందరికీ పంచుతూ ఆకాశమంత ఎత్తు ఎదుగుదాం ఈ కొత్త సంవత్సరంలో. ఇలా నూతన సంవత్సరం క్రొంగొత్త ఉషస్సులతో అందమైన రేపటి సరికొత్త మార్గానికి నడిపిస్తుంది. మనం మన హృదయాన్ని ప్రేమతో, మన ఇంటిని ఆనందంతో నింపితే అదే మనకు ఈ భూదేవంత ఆనందాన్ని తెస్తుంది. అందుకే 'ఈరోజు మంచి రోజు, మరుపురానిది మధురమైనది, మంచితనం ఉదయించిన రోజు. అనురాగాలు అభినందనలు అందించే శుభసమయం నేడు..' అన్న ఓ సినీ కవి గారి అక్షర సత్యాలను మనం కూడా నిజం చేస్తూ ఏ విధమైన చెడు ఆలోచనలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరిలో ప్రేమను పెంచుతూ మనం కూడా తోటి వారి నుంచి ఆకాశమంత అభిమానాన్ని సంపాదించుకొని ఈ భూదేవంత చిరునవ్వులు చిందిస్తూ ఈ ప్రపంచమంతా ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉత్సాహంగా ఈ సంవత్సరమంతా గడుపుతూ.. ఆనందమయ జీవితంలో ఓలలాడదాం. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు అభినందనలు.




**- పింగళి భాగ్యలక్ష్మి**

# 17వ పాశురం



అమ్బరమే! తణ్ణీరే! శోరే! అఱమ్‌శెయ్యుమ్
ఎమ్బెరుమాన్! నన్దగోపాలా! ఎళున్దిరాయ్,
కొమ్బనార్కెల్లామ్ కొళున్తే! కులవిళక్కే!
ఎమ్బెరుమాట్టి! యశోదాయ్! అఱివుఱాయ్,
అమ్బరమ్ ఊడఱుత్తు ఓంగి యులకళన్ద
ఉమ్బర్‌కోమానే! ఉఱంగాతెళున్దిరాయ్
శెమ్‌పొఱ్కళలడిచ్చెల్వా! బలదేవా!
ఉమ్బియుమ్ నీయుమ్ ఉఱంగేలో రెమ్బావాయ్!

**పదిహేడవ పాట**


అన్నవస్త్రము లిచ్చి ఆదుకొను స్వామి
కష్టకాలమందు కరుణించు స్వామి
మానందనాయకా! మేలుకొనమయ్య
ఆడపడుచుల మమ్ము ఆదుకొనుమయ్య
కల్పవృక్షము వంటి కన్నతల్లివమ్మ
కాంతలకు వెలుగిచ్చు కాంతివమ్మ

## తిరుప్పావై

మాయమ్మ యశోద మన్నించి లేవమ్మ
చిన్న కృష్ణుని చూడవేగ వచ్చితిమి
మా ప్రాణనాథుని వేడ వచ్చితిమి.
కొలిచి లోకాలన్ని అలసి ఉన్నావో
నీలిమేఘశ్యామ నిదురలేవయ్యా
శేషసాయి నీకు సేద తీర్చెదము
బంగారు కడియాల బలభద్రలెమ్ము.

**భావం:** అన్నం కావలసిన వారికి అన్నము, దప్పిక అయిన ఎరికి నీరు, వస్త్రములు లేనివారికి వస్త్రములు ఏ ఆశ లేకుండా దానము చేయువాడు నందగోపాలుడు. అటువంటి నందగోపాలుడిని స్వామిని మేల్కొలుపుమని కోరుతున్నారు. సుకుమార శరీరముగల, లేత చిగురులాంటి గోపాలవంశపు మణిదీపము అయిన యశోదను "నా స్వామిని లేవపమ్మా" అని కోరుతున్నారు. స్వచ్ఛమైన ఎర్రని బంగారముతో చేయబడిన కియమును కాలికి తొడుక్కున్న బలరామా, నీవన్నా నీ తమ్ముడిని మేల్కొలుపుము. ఆకాశ మధ్యభాగమును చీల్చుకొని లోకము లన్నింటిని కొలిచిన త్రివిక్రమా అని పొగుడుతూ "నిత్య శూరులకు నాయకుడా నిదురింపరాదా మేలుకో" అని కృష్ణుడిని కోరుతున్నారు. **ఫలం:** విశ్వాసం కలుగుతుంది. ❑

# బాదం పాయసం



**కావలసినవి :** బాదం పప్పులు, ఒక కప్పు, పాలు-6 కప్పులు, పంచదార - ఒక కప్పు, కుంకుమ పువ్వు-కొద్దిగా, నీల్లు - ఒక గ్లాసుడు.

**తయారీ :** ముందుగా బాదం పప్పులు వేడి నీటిలో వేసి గంట సేపు ఆనిన తరువాత,నీల్లు ఒంపేసి, బాదం పప్పులనై వుండే పొట్టును తీసే యాలి. ◗ తరువాత నీటిని వంచి బాదం గింజలపై వుండే పొట్టును తీసేసి, బాదం పప్పులను మిక్సీలో వేసి, మెత్తటి పేస్టులాగా చేసుకోవాలి (అవసరం అయితే పాలు వేసుకోవాలి). ◗ బాదం పేస్టును పాన్‌లో వేసి 5-10 నిమిషాలు వేడి చేయాలి. ◗ చక్కెర జత చేసి మరి కాసేపు ఉంచి, బాగా చిక్కగా అయిన తరువాత పాలు మొత్తం పోసి ఉడికించాలి. - కుంకుమపువ్వుతో అలంకరించితే, రుచకరమైన బాదం పాయసం రెడీ. ❑

# కొత్త యేడాదిలో సంతోషంగా..



కొత్త ఏడాదికి స్వాగతం చెప్పేందుకు అంతా సిద్ధం. పార్టీ మీరిచ్చినా, ఇతరుల ఇంటికి అతిథులుగా వెళ్లినా.. కొన్ని సూత్రాలు పాటించడం తప్పనిసరి. ఎందుకంటే నలుగురితో కలిసి ఉల్లాసంగా గడిపేందుకు ఇదో చక్కని అవకాశం. ఈ వేడుకను సంతోషంగా జరుపుకొవాలంటే..

◗ వేడుక మీరు నిర్వహిస్తున్నప్పుడు మీరే అక్కడ ప్రత్యేక ఆకర్షణ కూడా. ఇలాంటప్పుడు మీ వస్త్ర ధారణపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. మరీ ఆడంబరంగానో, మరీ సింపుల్‌గానో ఉండాలనుకో వద్దు. కంటికింపైన రంగుల్లో ఆహ్లాదంగా కనిపించే డిజైన్లతో హుందాగా ఉండేలా చూసుకోండి. కాస్త సౌకర్యంగానూ ఉండాలి. కొత్త ఏడాది స్వాగత వేడుకల్లో ధగధగ లాడాలంటే సీక్వెన్ టాప్‌లూ, గౌనులు బాగుంటాయి. మరీ పాశ్చాత్య దుస్తుల్ని ఎంచుకోలేం అనుకునే వారు. ఫ్యూజన్ రకాల్ని ఎంచుకోవచ్చు. మీరే అతిథులుగా వెళ్లాల్సి వచ్చినా ఇదే సూత్రాన్ని పాటించొచ్చు.

◗ పార్టీ ఎవరు ఏర్పాటు చేసినా, ఎలా చేసినా.. వాటి గురించి పదే పదే ప్రస్తావించొద్దు. అక్కడ ఏ విషయాలు మిమ్మల్ని నొప్పించినా సహనంగా ఉండండి. ఉన్న సమయంలోనే అందరితో కలుపుగోలుగా, సంతోషంగా గడపడానికే ప్రాధాన్యం ఇవ్వండి.

◗ పార్టీ ఎవరు ఏర్పాటు చేసినా, ఎలా చేసినా.. వాటి గురించి పదే పదే ప్రస్తావించొద్దు. అక్కడ ఏ విషయాలు మిమ్మల్ని నొప్పించినా సహనంగా ఉండండి. ఉన్న సమయంలోనే అందరితో కలుపుగోలుగా, సంతోషంగా గడపడానికే ప్రాధాన్యం ఇవ్వండి.

◗ కొత్త ఏడాది పార్టీలో పిల్లలూ ఉండే వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయండి. వారు మెచ్చే ఆటలూ, పాటలూ, బహుమతులూ ఉంటే.. వారూ మిమ్మల్ని ఇబ్బంది పెట్టరు. అలానే ఆ వేడుకలో మీదైన ముద్ర ఉండాలంటే.. మీరంతా కొత్త ఏడాది కోసం కొన్ని రిజల్యూ షన్స్ కూడా తీసు కోవాలి. ఆరోగ్యం, ఆహారం, వినోదం వంటి అంశాలకు సంబంధించినవై ఉంటే మేలు. ❑

**చెలి చిట్కా** వేపుడు పులుసు.. కూర ఏదైనా ఉప్పు ఎక్కువైతే దానిలో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేయండి. పావు గంట తర్వాత వాటిని తీసేస్తే సరి పోతుంది. ❑

# వెలుగులు విరజిమ్మే దివ్వెలమౌదాం




పాత సంవత్సరానికి వీడ్కోలు
కొత్త సంవత్సరానికి స్వాగతం
కొంగొత్త ఆశలతో ఆకాంక్షలతో
సుఖసంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో
ఆత్మీయత అనురాగంతో
ఆప్యాయత అభిమానంతో
ఆదరణ ఆనదంతో
ఆర్థత సౌహార్ధతతో
బంధాలు అనుబంధాలతో
ప్రేమ క్షమ ధయార్ధతతో
సహకారం సమన్వయంతో
సహనం సంఘీభావంతో
స్నేహ సౌభ్రాతృత్వంతో
సమత మమత సమైక్యతతో
సామరస్యత మానవీయత
పరిమళాల భరిత భవితకు
భద్రతకు నూతన ఉత్సాహం కావాలి
కుళ్ళు కుట్రల కుతంత్రాల
కుయుక్తుల ఆట కట్టాలి
పగలు పంతాలు కల్మషం కాలుష్యం
కాఠిన్యంకలహాల కట్టడితో
ఉగ్రవాదం ఉన్మాధం అంతరించి
స్వచ్ఛ భారత్ స్వయం సమృద్ధ
స్వాభిమాన భారత్ అవతరించాలి.
కరోనాను ఎదుర్కొనే మనోధైర్యం
మానవాళికి కావాలి ఆయుధం
సంపూర్ణ ఆరోగ్యం ఆనందంతో
మనోల్లాసంతో మానవ మనుగడ
సాధిద్దాం సమాజములో ఆశావహ
వెలుగులు విరజిమ్మే దివ్వెలమౌదాం

**-నేదునూరి కనకయ్య**
**హైదరాబాద్**

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్-500080.మెయిల్ : cheli@vaartha.com

# ముత్యాల ముగ్గు






**ఎన్. శాంతి కుమారి**
**సరూర్‌నగర్**
**హైదరాబాద్**

16 చుక్కలు
4 వరుసలు
ఇటు అటు వదిలి 4 వరకు




16 చుక్కలు
4 వరుసలు
4 వరకు
సరి చుక్కలు

# న్యూఇయర్ కేకులు



ఎన్ని ఇష్టమైన వంటకాలు ముందున్నా.. మనం తినకుండా ఆగలేని ట్రీట్ ఏదైనా ఉందంటే అది కేక్. క్రిస్మస్ మొదలుకుని కొత్త ఏడాది ఆరంభం వరకూ ఎక్కడ చూసినా వీటి హడావుడే ఎంతసేపూ బేకరీలకు వెళ్లడమేనా? ఇంట్లో తయారుచేసి ఇంటిల్లిపాదీ ప్రశంసలు పొందాలనుకుం టున్నారా? అయితే ఇప్పుడు న్యూఇయర్ కేకలు చూద్దామా..

## చాక్లెట్ కేక్...

**కావాల్సినవి..** మైదా-ఒకటి ముప్పావు కప్పు, కోకో పౌడర్- పావు కప్పు, ఉప్పు-చిటికెడు, తాజా గడ్డ పెరుగు-కప్పు, పంచదార పొడి-కప్పు, బేకింగ్ పౌడర్- అరచెంచా, వంటసోడా-పావుచెంచా, వెన్న-అరకప్పు, వెనిలా ఎస్సెన్స్-చెంచా, జీడిపప్పు, అక్రోట్లు, బాదం-అర కప్పు, పాలు-అరకప్పు.

**తయారీ...** ముందుగా మైదా, కోకో పౌడర్, ఉప్పు, వీటిని ఉడల్లేకుండా జల్లించి కలపాలి. పెరుగులో పంచదార పొడి కలిపి బాగా గిలక్కొట్టాలి. ఇందులో వంట సోడా, బేకింగ్ పౌడర్ వేసికలపాలి. తర్వాత కరిగించిన వెన్న, వెనిలా ఎస్సెన్స్ వేసి కలిపి మరి కొద్ది సేపు గిలక్కొట్టాలి. జల్లించిన మైదా, కోకోపౌడర్ మిశ్రమం, సన్నగా కట్ చేసుకున్న డ్రైఫ్రూట్స్ కూడా వేసికలపాలి. పిండి జారుగా ఉండడానికి అవసరమైతే కొద్దిగా పాలు కలపాలి. ఒక కేకు టిన్నులో లోపల భాగమంతా వెన్న రాసి, ఆపై కొద్దిగా మైదా వేసి మొత్తం గిన్నెకంతా అంటుకు నేట్టు చేయాలి. ఇందులో కేకు మిశ్రమాన్ని వేసి ముందే వేడి చేసుకున్న ఓవెన్‌లో 180 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద 45-50 నిమిషాలు బేక్ చేయాలి..

## టూటీ ఫ్రూటీ కప్ కేక్ ....

**కావాల్సినవి ...** గుడ్లు-నాలుగు, మైదా-ముప్పావు కప్పు, వెన్న- 150గ్రా, చక్కెర-150గ్రా, టూటీఫ్రూటీలు-50గ్రా, వెనిలా ఎసెన్స్- చెంచా, బేకింగ్ పౌడర్-అరచెంచా, యాలకుల పొడి -చెంచా.

**తయారీ ...** ముందుగా అవెన్‌ని ప్రీహీట్ చేసి 180 డి గ్రీలో దగ్గర వేడి చేసుకొని సిద్ధంగా ఉంచాలి. ఒక బౌల్‌లో వెన్న, చక్కెర పొడి వేసుకొని బాగా కలపాలి. అందులోనే గుడ్లు పగలగొట్టి సొన వేసుకోవలి. ఆ తర్వాత ఈ మిశ్రమంలో మైదా వేసి ఉండల్లేకుండా నిదానంగా కలపాలి. యాలకుల పొడి, బేకింగ్ పౌడర్, వెనిలా ఎసెన్స్, ఇవరిగా టూటీ ఫ్రూటీ ముక్కల్ని కూడా వేసుకోవాలి. ఇప్పుడు కేక్ కప్పులకు లోపల వెన్న రాసి ఈ మిశ్రమాన్ని వాటిల్లో నింపాలి. వేడయ్యాక పిండి పైకి పొంగుతుంది కాబట్టి, నిండా వేయకుండా కొద్దిగా వెలితిగా వేయాలి. కప్పులను ఓవెన్‌లో పెట్టి 180 డిగ్రీల దగ్గర 25 నుంచి 30 నిమిషాలపాటు బేక్ చేసుకోవాలి.



## చెర్రీ కేక్

**కావాల్సినవి...** పాలు-150 ఎం.ఎల్, మైదా పిండి-250గ్రా, గుడ్లు-6, చక్కెర పొడి-200గ్రా, బాదంపప్పు-50గ్రా, ఎండు చెర్రీలు- 50గ్రా (ముక్కలుగా చేసుకోవాలి), బేకింగ్ పౌడర్, చెంచా, వంటసోడా- అర చెంచా, వెన్న-250 గ్రా, బాదం ఎసెన్స్- చెంచా. **తయారీ ....** బాదం పప్పులను కాసేపు వేడినీటిలో వేసి పైన పొట్టు తీసేసి ముక్కలు చేసుకోవాలి. మైదా, బేకింగ్ పౌడర్, వంటసోడా ఒక గిన్నెలో వేసుకొని జల్లెడ పట్టుకొని పక్కన పెట్టుకోవాలి. వెన్నలో చక్కెర పొడి, బాదం ఎసెన్స్, గుడ్లు వేసుకొని మృదువుగా అయ్యే వరకూ గిలక్కొట్టు వాలి. ఇప్పుడు ముందే ముక్కలు చేసి పెట్టుకున్న బాదం పప్పులను, చెర్రీముక్కలని కలపాలి. ఈ మిశ్రమంలో ముందుగా జల్లించి పెట్టుకున్న మైదాపిండిని వేసి, పాలని కొద్దికొద్దిగా పోసుకోవాలి. ఇలా కలిపిన మిశ్రమాన్ని బేకింగ్ డిష్‌లోకి మార్చి అవెన్‌లో 180 డిగ్రీ ప్రీహీట్ వద్ద నలభై నిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. చల్లారిన తరువాత రుచికరమైన బాదం చెర్రీ కేక్ సర్వ్ చేసుకోవచ్చు.

## మార్బుల్ కేక్ ...

**కావాల్సినవి....** బటర్-150గ్రా. మెత్తని పంచదారపొడి- 150గ్రా, పాలు- ముప్పావు కప్పు, వెనిగర్-3 చెంచాలు, మైదా పిండి-150 గ్రా, వెనిలా ఎసెన్స్- చెంచా, కోకోపొడి-చెంచా, బేకింగ్ పౌడర్- ఒకటిన్నర చెంచా. **తయారీ ...** ఒక పాత్రలో పంచదార, బటర్ వేసి బాగా గిలకొట్టాట్టాలి. పాలు, వెనిగర్ వేసి మరోసారి కలపాలి. ఈ మిశ్రమంలో మైదా వేసి మరోసారి కల పాలి. ఇప్పుడీ మిశ్రమాన్ని రెండు భాగాలు చేయాలి. ఒక సగంలో కోకో పౌడర్ వేసుకొని కలపాలి. వెన్నరాసిన కేక్ ప్లేట్ మిశ్రమాలను ఒక దాని మీద ఒకటి పోసుకోవాలి. 180 డిగ్రీల దగ్గర ప్రీహీట్ చేసిన ఓవెన్‌లో ట్రే ఉంచి, సుమారు 25 నిమిషాలు బేక్ చేసి బయటకు తీసి చల్లారాక ముక్కలు చేసుకొని సర్వ్ చేసుకోవాలి.



## స్పెషల్ కేక్

**కావాల్సినవి ...** మైదా-కప్పు, వాల్‌నట్స్-2 చెంచాలు (సన్నగా తరిగినవి), బేకింగ్ పౌడర్-అరచెంచా, ఎండుద్రాక్షలు-మూడు చెంచాలు, టూటీ ఫ్రూటీ-4 చెంచాలు, బ్రౌన్ పంచదార-కప్పు, వెనిలా ఎసెన్స్-4 చుక్కలు, గుడ్లు-3, వెన్న-అరకప్పు, లెమన్ జెస్ట్ (నిమ్మకాయపైన ఉండే తొక్క)- చెంచా, చెర్రీస్-2 చెంచాలు గార్నిషింగ్ కోసం.

**తయారీ....** అవెన్‌ను 160 డిగ్రీ సెల్సియస్‌లో వేడిచేసుకుని సిద్ధం చేసుకోవాలి. తర్వాత మైదా, బేకింగ్ పొడిని కలిపి జల్లెడ పట్టుకోవాలి. అందులో వాల్‌నట్స్ తురుము, ఎండుద్రాక్షలు, టూటీఫ్రైటీలు వేసికలపాలి. మరో పాత్రలో వెన్న, బ్రౌన్ షుగర్ వేసి బాగా కలపాలి. ఇది బాగా క్రీమ్‌లా తయారయ్యే వరకూ మిక్స్ చేసు కొని.. అందులో వెనీలా ఎసెన్స్, గుడ్డు, లెమన్ జెస్ట్ వేసి బాగా గిలకొట్టాలి. ఈ మిశ్రమంలో ఇప్పుడు మైదా, బేకింగ్ సోడా మిశ్రమాన్ని వేసి, బాగా కలపాలి. కేక్‌టిన్‌కు వెన్నరాసుకోవాలి. అందులో సిద్ధం చేసి పెట్టుకున్న కేక్ మిశ్రమాన్ని పోసుకొని 30-40 నిమిషాలు బేక్ చేసిన తర్వాత, చల్లార నివ్వాలి. క్రిస్మస్ స్పెషల్ కేక్ తినడానికి రెడీ. దీన్ని స్లైస్‌గా కట్ చేసి ముక్క లు చేసు కున్న తర్వాత చెర్రీలను గార్నిష్ చేసుకొని సర్వ్ చేసుకోవాలి. ❑





**చుండూరి తన్మయి**
**ఎ.ఎస్.రావు నగర్**
**హైదరాబాద్**




## రిషబ్‌పంత్‌కు ప్లాస్టిక్ సర్జరీ

**డెహ్రాడూన్:** కారుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కీపర్ రిషబ్‌పంత్‌కు డెహ్రాడూన్‌లోని మాక్స్ ఆసుపత్రిలో చికిత్స జరుగుతోంది. తీవ్రంగా కాలిన గాయాలుండటంతో పంత్‌కు ప్లాస్టిక్ సర్జరీచేస్తున్నట్లు తెలిందీ. ప్రస్తుతం పంత్ ఆరోగ్యపరిస్థిత ఇనిలకడగా ఉంది. యువక్రికెటర్‌కు ఒళ్లంతా గాయాలయ్కాయయి. ఎమ్మారై స్కాన్ చేయగా మెదడు, వెన్నెముకకు ఎలాంటి గాయాలు లేవని తేలింది. మోకాలు, కాలి మడమ భాగాల్లో వాపు నొప్పి ఉండటంతో ఆభాగాల్లో ఎమ్మారై స్కాన్‌ను నేటికి వాయిదావేసారు. శరీరంలోని కాలినభాగాలకు ప్లాస్టిక్ సర్జరీ నిర్వహించారు. కుడిమోకాలి లిగ్‌మెంట్‌కు గాయం అనుమానంతో డాక్టర్లు పంత్ మోకాలి భాగంనుంచి కిందివరకూ కదలకుండా కట్టువేసారు. పంత్ ఆరోగ్యం నిలకడగా ఉందని, స్పృహలోనే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కుడిచేతికి, కాలికి గాయాలు కాగా నుదటి భాగంలోను, కనుబొమ్మలదగ్గర చర్మంపై పగిలిన గాయాలయ్యాయి. వీపుభాగం రాపిడికి గురయిందని మెడికల్‌బులిటెన్‌లో వెల్లడించారు. గాయం తీవ్రమైనది అయితే ఫిబ్రబవరి, మార్చినెలల్లో ఆస్ట్రేలియాతోజరిగే టెస్టుసిరీస్‌కు ఆతడు దూరం అవుతాడు. టెస్టుల్లో కీలక ఆటగాడు పంత్ దూరమైతే అదిభారత్‌కు విఘాతమేనని చెప్పాలి.

## అందుకే చైనాతో సంబంధాలు సాధారణంగా లేవు!: జైశంకర్

**నికోసియా, డిసెంబరు 31:** భారత్‌ను బలవంతంగా చర్చలకు కూర్చోబెట్టేందుకు ఉగ్రవాదాన్ని సాధనంగా ఉపయోగించలేరంటూ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. సైప్రస్ పర్యటనలో ఉన్న ఆయన అక్కడి ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ, పాకిస్థాన్ తీరును ఎండగట్టారు. అలాగే చైనాతో సరిహద్దు వివాదంపైనా మాట్లాడారు. భారత్‌ను చర్చలకు బలవంతం చేసేందుకు ఉగ్రవాదాన్ని సాధనంగా ఉపయోగించడాన్ని మేం అనుమతించం. మేం పొరుగువారితో సత్సంబంధాలను కోరుకుంటాం. అంటే అర్థం ఉగ్రవాదాన్ని క్షమిస్తామని కాదు. ఇక సరిహద్దుల విషయానికి వస్తే, అక్కడ మనకు సవాళ్లున్నాయి. కొవిడ్ సమయంలో ఇవి మరింత పెరిగాయి. ప్రస్తుతం చైనాతతో మన సంబంధాలు సాధారణంగా లేవని మీ అందరికీ తెలుసు. వాస్తవాధీన రేఖను ఏకపక్షంగా మార్పులు చేసే ప్రయత్నాతలను మనం అంగీకరించకపోవడమే అందుకు కారణం అని జాతి భద్రత, విదేశాంగ విధానంలో భారత్ చూపుతున్న దృఢవైఖరిని ఆయన ప్రస్తావించారు.

## సౌదీ ఫుట్‌బాల్ క్లబ్‌తో రొనాల్డో డీల్

### రెండేళ్ల ఆటకు రూ.1770 కోట్ల ఒప్పందం




**లిస్బన్:** పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్‌క్రిస్టియానో రొనాల్డోకు బంపరాఫర్ తగిలింది. ఫిఫా వరల్డ్‌కప్‌కు ముందే మాంచెస్టర్ యునైటెడ్ తెగతెంపులు చేస్తున్న రొనాల్డో అప్పటినుంచి ఏ క్లబ్‌కు సంతకంచేయలేదు. తాజాగా రొనాల్డో సౌదీ అరేబియాకు చెందిన అల్‌నజర్‌క్లబ్ తరపున ఆడుతున్నాడు. ఈమేరకు ఫుట్‌బాల్‌క్లబ్ తన అధికారిక ట్వీట్‌లో ఈ సమాచారం పంచుకుంది. 2023సీజన్‌నుంచి 2025వరకూ రెండేళ్లు రొనాల్డో అల్‌నజర్ తరపున ఆడేందుకు ఒప్పందంచేసుకున్నాడు. ఈ డీల్ విలువ 200 మిలియన్ యూరోలకు పైమాటే. అంటే భారత కరెన్సీలో రూ.1770 కోట్లు. ఫిఫా ప్రపంచకప్ సందర్భంలో ఇదే డీల్‌పై పలురకాలకథనాలు వచ్చాయి. ఫిఫా ప్రపంచకప్‌లో రొనాల్డో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. కెప్టెన్‌గా పోర్చుగల్‌ను ఫైనల్ చేరుస్తాడనుకుంటే క్వార్టర్స్‌కే పరిమితం అయ్యాడు. ఫిఫా ప్రపంచకప్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడిన రొనాల్డో కేవలం ఒకే ఒక్కగోల్‌చేసి తీవ్రనిరాశపరిచాడు. ఫిఫాప్రారంభానికి ముందే పియర్స్ మోర్గాన్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ మాంచెస్టర్‌యునైటెడ్‌తో బ్రేకప్ చెప్పాడు. మాంచెస్టర్ హెడ్‌కోచ్‌తో గొడవ ఈ వివాదాన్ని మరింత ముదిరేలాచేసింది.

## కేపిటల్స్ కెప్టెన్సీ రేసులో డేవిడ్‌వార్నర్



**న్యూఢిల్లీ:** రోడ్డుప్రమాదానికి గురై ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రిషబ్‌పంత్ తాను కెప్టెన్సీ వహిస్తున్న ఢిల్లీ జట్టు ఇపుడు మీమాంసలో పడింది. పంత్ స్థానంలో కెప్టెన్సీకి మరొకరిని ఎంపికచేయాల్సిన అవసరం ఉంది. ఆస్ట్రేలియా సిరీస్‌తోపాటు ఐపిఎల్ 2023 సీజన్‌కుసైతం చికిత్సతో పంత్ దూరం కావాల్సిందే. పంత్‌లోటు తీర్చేందుకు సరైన ఆటగాడిని ఇపుడు ఢిల్లీకేపిటల్స్ వెతుకుతోంది. ఢిల్లీ కెప్టెన్సీ రేసులో ఇపుడు నలుగురున్నారు. వారిలో ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ముందున్నాడు. సన్‌రైజర్స్‌కు కెప్టెన్‌గా వార్నర్‌కు మంచి అనుభవం ఉంది. 2016 సీజన్ టైటిల్‌ను కెప్టెన్‌గా వార్నర్ గెలిచాడు. భారత్ ఆటగాడే కెప్టెన్ కావాలనుకుంటే పృథ్వీషాకు సారథ్య బాధ్యతలు అందుతాయి. ఐపిఎల్ కెప్టెన్సీ అనుభవం లేకున్నా దేశవాళీ క్రికెట్‌లోపృథ్వీషాకు మంచి అనుభవం ఉంది. ముంబయి జట్టు 2020:21 విజయ్ హాజారే ట్రోఫీ గెలిచింది. అండర్19 జట్టును నడిపించిన అనుభవం కూడా లేకపోలేదు. పృథ్వీషాకు కెప్టెన్సీకాకుంటే మనీశ్‌పాండేకు సైతం దక్కే అవకాశం ఉంది. కర్ణాటక కెప్టెన్‌గా మనీశ్‌పాండేకు మంచి అనుభవం ఉంది. కర్ణాటక జట్టు ముస్తాక్ ఆలీ ట్రోఫీలో విజేతగా నిలిచింది. డేవిడ్ వార్నర్‌కాకుంటూ మరో ఆసీస్ స్టార్ మిచేల్ మార్ష్ కూడా రేసులో ఉన్నాడు. ఐపిఎల్‌లో సారథ్యం వహించిన అనుభవంలేదు. కానీ 2010లో ఆస్ట్రేలియా అండర్19 జట్టుకు అతడే సారథి. వార్నర్‌కాకుంటే మార్ష్‌రూపంలో ఢిల్లీకి మంచి ఆప్షన్ ఉంది. కానీ మార్ష్ ఫిట్‌నెస్ సమస్యలు ఆతనికి ప్రతికూలం అవుతాయనే చెప్పాలి.

## నచ్చని ప్రశ్నలువేస్తే బాబర్‌లో అసహనం!



**కరాచి:** తనకు నచ్చనిప్రశ్నలువేస్తే మీడియాపై పాక్ కెప్టెన్ బాబర్ అజమ్ ఫైర్ అవడం క్రీడా విభాగం మీడియాకు అలవాటే. న్యూజిలాండ్‌తో తొలిటెస్టు పేలవమైన డ్రాగా ముసిన తర్వాత బాబర్ మీడియా మీట్‌కు వచ్చాడు. కరాచి టెస్టు తర్వాత మాట్లాడుతూ టెస్టు వివరాలను వెల్లడించాడు. మీట్‌నుంచి వెళ్లడానికి లేస్తుండగా బాబర్‌ను ఓ జర్నలిస్టు ఇది సరైన పద్ధతికాదు. ఇక్కడున్నవాళ్లు మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడగాలనుకుంటున్నారని అడిగాడు. దానికి బాబర్ ఓరకంటచూస్తూ అక్కడినుంచి వెళ్లిపోయాడు. అదేసమయంలో మీడియా మేనేజర్ జోక్యంచేసుకుని మైక్‌కట్‌చేయడంతో బాబర్ అక్కడినుంచి వెళ్లిపోయాడు. మ్యాచ్‌మొదటినుంచి మంచి ఫలితంకోసమే యత్నిస్తామని చెప్పినట్లు బాబర్ అన్నాడు. క్రికెట్‌లో ఏదైనా జరగవచ్చని అందుకే ఛాన్సులు తీసుకోవాలనుకున్నట్లు చెప్పాడు. తమ జట్టు బలం బ్యాటింగే అన్న బాబర్ తొలి ఇన్నింగ్స్‌లో అద్భుతంగా ఆడినట్లు తెలిపాడు. టాస్ సమయంలో నేను చెప్పానని, ఈమ్యాచ్ ఎలాగైనా ఫలితం వస్తుందని అందుకే ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసినట్లు చెప్పాడు. లైటింగ్ లేకపోవడంవల్లనే మ్యాచ్‌డ్రా అయిందని మా ఐదో బౌలర్ సల్మాన్ ఆఘాకు బాగోలేదని,ఆతడిని చాలా మిస్ అయ్యాన్నాడు. ఐదుగురు బౌలర్ల బౌలింగ్ దాడి బావుందని, వసీమ్, సవూద్ అద్భుతంగా ఆడారన్నాడు. ఇంగ్లండ్‌చేతిలో మూడు టెస్టులు ఓడి తీవ్ర విమర్శల పాలు కావడంతో పాక్‌జట్టు కెప్టెన్ బాబర్ మీడియాపట్ల తీవ్ర అసహనంతో ఊగిపోతున్నాడు. తనకు నచ్చని ప్రశ్నలువేస్తే ఆగ్రహిస్తాడు. సీనియర్లను బాబర్ పట్టించుకోడని, ఆహం ఎక్కువని పాకిస్థాన్‌క్రికెట్‌లో ఇప్పటికే చర్చనడుస్తోంది.

## 50యేళ్ల క్రితమే వన్డేకప్ కొట్టిన బెక్‌వెల్



**లండన్:** ఇంగ్లీష్ మహిళా క్రికెట్‌లో తనకంటూ ప్రత్యేకతను నింపుకున్న మహిళా ఆల్‌రౌండర్ ఎనిడ్ బెక్‌వెల్ ఖాతాలో ఒక వన్డే ప్రపంచకప్ ఉంది.అది ఎప్పుడో 50 ఏళ్లక్రితమే ఎనిడ్ బెక్‌వెల్ కప్పును సాధించింది. 1968నుంచి 1979 వరకూ ఇంగ్లండ్ జట్టులో ఉన్న ఎనిడ్ బెక్‌వెల్ 12 టెస్టులతోపాటు 23 వన్డేమ్యాచ్‌లు ఆడింది. మంచి ఆల్‌రౌండర్‌గా పేరున్న ఎనిడ్‌బెక్‌వెల్ 12 టెస్టుల్లో 1078 పరుగులతోపాటు 50 వికెట్లు తీసిందిజ. 23 వన్డేల్లో 500 పరుగులతో 25 వికెట్లు పడగొట్టింది. అయితే ఇపుడు ఎనిడ్ బెక్‌వెల్‌కు ప్రనత్యేకత ఉంది. 1973నుంచి చూస్తే గత 50 ఏళ్లుగా ఆమెకు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డులు వస్తున్నాయి. ఆటకు రిటైర్మెంట్‌ప్రకటించినప్పటికీ 82 ఏళ్ల వయసులో మోకాళ్లు సహకరించకపోయినా రెగ్యులర్‌గా మైదానంలో క్రికెట్ ఆడుతూనే కనిపిస్తున్నది. తాజాగా ఎడిన్ బెక్‌వెల్‌క్రికెట్ ఆడుతున్న ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. అభిమానానికి ఒక హద్దు ఉంటుంది. కానీ ఎనిడ్‌బెక్‌వెల్ పరంగా ఇది తప్పు అని నిరూపితం అయింది.

### వార్త జర్నలిజం కళాశాల

**ట్రైనీ జర్నలిస్టులకు ఆహ్వానం**

జాతీయ తెలుగు దినపత్రిక 'వార్త' నిర్వహిస్తున్న జర్నలిజం కళాశాలలో ప్రవేశానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం.

**అర్హతలు** : తెలుగు, ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం కలిగి ఉండాలి. వర్తమాన సామాజిక అంశాలపై అవగాహన, విశ్లేషణ సామర్థ్యం అవసరం. కనీస విద్యార్హత ఏదైనా డిగ్రీ.

**దరఖాస్తు విధానం** : వయసు, విద్యార్హతలు, తదితర విషయాలను వివరంగా తెలియజేయాలి. అభ్యర్థుల ఫోటో జతచేస్తూ, సర్టిఫికేట్లు జిరాక్స్ ప్రతులు అందజేయాలి.

అభ్యర్థుల ఆసక్తికి తగినట్లుగా ఎడిటింగ్, రిపోర్టింగ్‌లో శిక్షణ ఉంటుంది. శిక్షణ కాలంలో నెలకు రూ.10 వేలు స్కాలర్‌షిప్ లభిస్తుంది. 6 నెలల శిక్షణ అనంతరం అర్హులైన వారికి తగిన వేతనంతో 'వార్త' ఎడిషన్లలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుంది. అభ్యర్థులు కనీసం రెండేళ్లు వార్తలో పనిచేయవలసి ఉంటుంది.

అభ్యర్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూలు ఉంటాయి. సమకాలీన రాజకీయ, సామాజిక అంశాలపై సొంతంగా రాసిన వ్యాసం జతచేసి దరఖాస్తులు పంపాలి.

అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ ప్రకటన నుంచి పదిరోజులలోగా అందేట్లు పంపాలి రాత పరీక్ష, ఇంటర్వ్యూ తేదీలు వారికి తెలియజేయడం జరుగుతుంది.

వార్త

దరఖాస్తులు పంపవలసిన చిరునామా
ఎడిటర్,
'వార్త' జాతీయ తెలుగు దినపత్రిక
# 396, లోయర్ టాంక్ బండ్, హైదరాబాద్.

## నేటి నుంచి పన్ను పెంపు, ధరల భారం!

**ముంబై, డిసెంబరు 31:** శనివారంతో 2022 సంవ త్సరం ముగియనుంది. ఆదివారం నుంచి నూతన సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్స రంలో సామాన్యుల జీవ నంపై ప్రత్యక్ష, పరోక్ష ప్రభావం చూపే అంశాలు, పెరగబోయే ధరల గురించి తెలుసుకుందా. జనవరి 2023 నుంచి పలు కంపె నీల వాహనాలధరలు పెరగ నున్నాయి. మారుతీ,కియా, టాటా మోటార్స్, మెర్సి డెస్, హ్యుండాయ్, ఆడి, రెనాల్ట్, ఎంజి మోటార్స్ వంటి దాదాపు దేశంలోని ప్రతి ప్రధాన కార్ల తయారీ సంస్థలు తమ కార్ల ధరలను పెంచు తున్నట్లు ప్రకటించాయి. వచ్చే సంవత్సరం బంగారం ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తు న్నారు. 2023లో 10 గ్రాముల బంగారం ధర రూ.60వేలకు చేరే అవకాశం ఉందని చెబుతున్నారు. చిన్నమొత్తాల పొదుపు పథకాల వడ్డీరేట్లను కేంద్రం పెంచిం ది. ఎన్ఎస్‌సి, నెలవారీ ఆదాయ పథకం, సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీమ్‌ల వడ్డీరేట్లు పెరిగాయి. 20 నుంచి 110 బేసిస్ పాయింట్లు పెరగనున్నాయి. దీనితో పాటు కిసాన్ వికాస్ పత్ర వడ్డీరేట్లు కూడా పెరిగాయి. పెరిగిన వడ్డీరెట్లు జనవరి 1, 2023 నుంచి అమల్లోకి రానున్నాయి. అదేవిధంగా లాకర్ రూల్స్‌లో కూడా మార్పులు రానున్నాయి. కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చిన తర్వాత లాకర్‌లో ఉంచిన వస్తువులు పోగొట్టుకుంటే బ్యాంకు లదే బాధ్యత. లాకర్‌కు సంబంధించి ఏదైనా నిర్ణయం తీసు కునే ముందు, బ్యాంకు ఖాతాదారులకు తెలియచేయాలి. మీరు ఎన్‌పిఎస్ ఖాతాదారు అయితే వచ్చే యేడాది మీ ఖాతా నుంచి ఆన్‌లైన్‌లో విత్‌డ్రా చేయలేరు. ఇప్పుడు జనవరి1, 2023 నుంచి రాష్ట్ర ఉద్యోగులు లేదా కేంద్ర ఉద్యోగులు ఎన్‌పిఎస్ ఖాతా నుంచి విత్‌డ్రా చేసుకో లేరు. కరోనా మహమ్మారి దృష్ట్యా పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్‌డెవలప్‌మెంట్ అథారిటీ ఆన్‌లైన్ లో ఉపసంహారణ సదుపాయాన్ని కల్పించింది. అదే విధంగా జిఎస్‌టి నియమాలలో మార్పు రాబోతోంది. ఇప్పుడు 5 కోట్ల కంటే ఎక్కువ వ్యాపారం చేసే వ్యాపారులకు ఇ-ఇన్‌వాయిస్ అంటే ఎలక్ట్రానిక్‌బిల్లు తప్పనిసరి చేయనున్నారు. ఇంతకుముందు ఈ పరి మితి రూ.20 కోట్లు కాగా, ఇప్పుడు రూ.5 కోట్లకు తగ్గించారు.




## చైనా ఉత్పత్తి రంగం భారీ పతనం

**బీజింగ్, డిసెంబరు 31:** చైనాలో తయారీ రంగం భారీగా క్షీణించింది. వరుసగా మూడో నెలా క్షీణత నమోదు చేసింది. కొవిడ్ వెలుగు చూసిన 2020 నాటి పరిస్థితులు తాజాగా అక్కడ నెలకొన్నాయి. ఇటీవల జీరో కొవిడ్ విధానానికి స్వస్తి పలకడంతో ఆ దేశంలో ఒక్కసారిగా కేసులు పెరిగాయి. ఈ నేపథ్యంలో డిసెంబరు నెలలో కొనుగోళ్ల సూచి 48 నుంచి 47కు తగ్గినట్లు నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటస్టిక్స్ తెలిపింది. సూచి 50 కంటే తక్కువ ఉంటే కార్యకలాపాల్లో క్షీణత ఉన్నట్లుగా పరిగణిస్తారు. కొవిడ్ వెలుగు చూసిన 2020 ఫిబ్రవరి తర్వాత ఇదే కనిష్టస్థాయి కావడం విశేషం. ఉపసూచీలైన పారిశ్రామిక ఉత్పత్తి, తయారీ రంగంలో డిమాండ్ కూడా నవంబర్‌తో పోలిస్తే క్షీణించడం విశేషం. కొనుగోళ్ల సూచి 46.7 నుంచి 41.6 శాతానికి తగ్గింది. కొవిడ్ కారణంగా సర కుల సరఫరాకు మానవ వనరులు లభించడం లేదని, వస్తువుల డెలివరీ వాయిదా పడు తోందని గణాంక కార్యాలయానికి చెందిన సీనియర్ ఆర్థికవేత్త తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఈ యేడాది 5.5శాతం వృద్ధి అందుకోవాలన్న చైనా లక్ష్యం సాధించడం కష్టమనే తెలుస్తోంది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.